# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, నవంబరు 15, 2002

11వ శా. స. IX స. వాల్యూం -- VIII నంబరు -- 5

శక సంవత్సరము - 1924, కార్తీకం - 24

## FRIDAY, THE 15th NOVEMBER , 2002

**11 L.A. IX S. VOL-- VIII No. - 5**

24- KARTIK , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( తొమ్మిదవ సమావేశము : ఐదవరోజు )
## శుక్రవారము, నవంబరు 15, 2002
## సభ ఉ. గం. 8.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. సభా సమక్షంలో ఉంచిన పత్రము

6. సంతాప ప్రతిపాదనలు

కొంత మంది మాజీ శాసన సభ్యుల మృతిపట్ల

7. అనధికార తీర్మానములు

1. ఎ.పి.ట్రాన్స్‌కో వినియోగదారుల నుండి బలవంతపు జరిమానాల వసూళ్లను నిలుపుదల చేయుట గురించి

2. అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డుల జారీ గురించి

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాళాశాలలో ప్రవేశానికి ఇంటర్మీడియట్ మార్కులకు వెయిటేజ్ నిచ్చుట గురించి

--------

## సభా కార్యక్రమము

SRI K.R.SURESH REDDY(Balkonda): Madam Speker, we have given an adjournment motion.

MADAM SPEAKER: Yes, I have seen it. Let me read them.

First Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding demolition of Masjid-e-Hashmi situated in the Andhra Pradesh Secretariat premises - has been disallowed.

Second Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and others regarding demolition of hussaini mosque at Secretariat more than a year ago. The Government promise to reconstruct it along with new secretariat building which has so far not been fulfilled, thereby leading to resentment among the muslim minority - has been disallowed and

Third Adjournment Motion given notice of Sri Nomula Narasimhaiah and others regarding diversion of water from Akkampalli Rservior through Madhava Reddy Canal to Hyderabad City instead of bringing drinking water from proposed Sunkeshula project, resulting injustice to the people of

Nalgonda district - has been disallowed. I request all of you to please come in another form, so that I can allow you to discuss.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- హైదరాబాద్‌కు నీరు రావాలి. దానికి మేము కాదనడం లేదు. కాని అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి తీసుకురావాలనేది అన్యాయం. ఈ విధంగా చేయడం వలన నల్గొండ జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతుంది.

SRI ASADUDDIN OWAISI(Charminar): More than an year has already passed, but no action has been initiated by the Government to reconstruct the mosque.

SRI K.R.SURESH REDDY: They have got an hidden agenda.

SRI T.DEVENDER GOUD: Do not forget that you are representing a very responsible political party in the country, therefore, don't try to bring in such type of emotional issues on the Floor of the House. సెక్రటేరియట్ లోపల బిల్డింగ్ కట్టేటప్పుడు లోకల్‌గా మన వాళ్లతో చర్చ చేశాము. అదే స్థలంలో వుండాలని వారు కోరుకున్నట్లుగా నాకు సమాచారం. పూర్తి సమాచారం నాకు తెలియదు. అందులో నాలుగైదు గుళ్లు వున్నాయి. ఏ మాత్రం కూడా ఎవ్వరికి డిస్టర్బెన్స్ లేకుండా అన్నిటిని ఒక ప్లేస్ ప్రకారంగా చక్కగా దిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఎవ్వరినో ఇబ్బంది పెట్టాలనేది కాదు. There may be delay in construction of secretariat buildings. But, the government has no other intention to hurt the feelings of any particular community people in the state. ఎట్టి పరిస్థితులలోను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తాము. రెండవది నర్సింహయ్యగారు డ్రింకింగ్ వాటర్ గురించి మాట్లాడారు. సంబంధిత మంత్రిగారు ఇప్పుడు లేరు. ఒక్కటే నేను ప్రామిస్ చేయదలచుకున్నాను. ఎట్టి పరిస్థితులలోను ఎం.ఆర్. కెనాల్ నుంచి ఇచ్చినా ఒక్క ఎకరం ఆయకట్టు తగ్గకుండా హైదరాబాద్‌కు తీసుకువచ్చే వాటర్ అందులో ఏ మాత్రం డిస్‌టర్బ్ గాకుండా అవసరం వుంటే సుంకేశల నుంచి తీసుకురావడమో జరుగుతుంది తప్ప అక్కడున్న ఆయకట్టులో ఒక ఎకరానికి కూడా తగ్గకుండా కేర్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఇప్పుడు హోం మంత్రిగారు చెప్పిన విషయానికి సంబంధించి డిమాలిషన్ జరిగి దాదాపు సంవత్సరం దాటి పోయింది. ఈ రోజు వరకు the Masjid is being used as dust bin. ఇంకా ఎంత కాలం పడుతుంది. దీనికి సంబంధించి ఇంతకు ముందు చేసిన వాగ్దానం మేరకు పూర్తి చేస్తారా? దీనికి సంబంధించి ఏమైనా ప్రాబ్లమ్స్ వుంటే you call all the Floor Leaders and convene a meeting with them so as to find a solution. I do agree with the view of the Hon'ble Minister for Home that this issue is an emotional one. In order to find a satisfactory solution, I request the Government to convene an all party meeting. ఎట్టి పరిస్థితులలోను ఎమోషనల్ గాకుండా వుండేటట్లు చూసుకోవలసిన అవసరం అందరికి వున్నది. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. కాబట్టి ఇంతకు ముందు చెప్పిన వాగ్దానం మేరకు కార్యక్రమాన్ని వెంటనే చెయ్యండి. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి ఈ సమస్యకు ఒక పరిష్కారం తీసుకురండి.

(అంతరాయం)

SRI NOMULA NARASIMHAIAH: I want to go on record.

MADAM SPEAKER: What is this? If you want to discuss any issue . వివరంగా చర్చ చెయ్యాలనుకుంటే సోమవారం నాడు మీ పార్టీకి అవకాశం వస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- నాకు అవకాశం ఇవ్వండి. ఇప్పుడు హోం మంత్రిగారు చెప్పినది రికార్డులలోకి వెళ్లింది.

MADAM SPEAKER: I don't want to tell anything more than what is required. రికార్డులలోకి వెళ్లిందంటే వాళ్లకు అవకాశం ఇవ్వడం పొరపాటని అంటారా? ఇదేమి పద్ధతి? మంత్రిగారు చెప్పకపోతే ఎందుకు చెప్పలేదని అంటారు. You must listen as to what I am saying. త్వరోగా చర్చ చేయాలని అనుకుంటే ఈ రోజు 304లన్నీ పూర్తి చేసుకుంటే సోమవారం ఖచ్చితంగా మీ పార్టీకి అవకాశం వస్తుంది. ఈ ఇష్యూ పైన అవకాశం తీసుకోండి. దేనికి ప్రెయారిటీ ఇవ్వాలనుకుంటే దానికి ఇవ్వండి. మిమ్ములను అడిగే 304, 74 వేస్తున్నాము గదా. మీకు అవకాశం వస్తుంది. స్పీకర్ చెప్పేది వినాలి గదా?

SRI NOMULA NARASIMHAIAH: Madam Speaker, please give me an opportunity to express our opinion on this very important issue. The people of Nalgonda are facing severe shortge of water.

MADAM SPEAKER: What is this? No, I cannot allow anybody. Every day, half an hour time is being wasted during question hour. నిన్న టి.డి.పి.ది, కాంగ్రెస్‌ది, బి.జె.పి.ది అవకాశం అయిపోయింది. ఈ రోజు 304లు పూర్తి చేసుకుంటే మీకు సోమవారం అవకాశం దొరుకుతుంది. ఏ 304 ఇవ్వాలనేది మీరు ప్రెయారిటీని ఫిక్స్ చేసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- సోమవారం నాడు అవకాశం ఇస్తామని అంటే మాకు అభ్యంతరం లేదు.

మేడమ్ స్పీకర్:- ఏది ఇవ్వాలనేది మీరే ఫిక్స్ చేసుకోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. మీరు సహకరిస్తే ఇవాళ కూడా 304లు పూర్తి అవుతాయి. తరువాత మీకు స్తోమవారం అవకాశం దొరుకుతుంది. ఏ 304 మీరు ఇస్తే నేను దానినే అడ్మిట్ చేస్తున్నాను. నా ఇష్టం వచ్చింది నేను అడ్మిట్ చేయడం లేదు గదా? ఆ అవకాశం కూడా నేను మీకే ఇస్తున్నాను. మీరే ప్రయారిటీ ఫిక్స్ చేసుకుని ఏ 304 ఇస్తే నేను దాని మీద చర్చకు ఎలా చేస్తున్నాను. అర్థం చేసుకోండి.

(INTERRUPTIONS)

Please resume your seats. Please co-operate with the Chair. Yes, Question No. (41) 5433, Minister for Women Welfare.

ఉ. 8-40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## కుటుంబ సలహా కేంద్రాల ఏర్పాటు

ప్రశ్న నెం.41 (5433)

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందెగామ), డి. శివరాం(కందుకూరు), గద్దె బాబూరావు(చీపురుపల్లి) - గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రం లోని అన్ని రెవిన్యూ డివిజన్లలోనూ ప్రభుత్వం త్వరలోనే కుటుంబ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయమన్న విషయం వాస్తవమేనా?

(ఆ) రాష్ట్రంలో 23 కుటుంబ సలహా కేంద్రాలు పని చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) వివాహ సంబంధ సమస్యలు, కుటుంబ వివాదాలు వున్న వారికి ఈ కేంద్రాలు సలహా సేవలను అందిస్తాయనే విషయం వాస్తవమేనా?

(ఈ) అయితే, రెవిన్యూ డివిజన్లలోని ప్రధాన కార్యస్థానాలన్నింటికీ ఈ సలహా కేంద్రాలను విస్తరింప చేయడం జరుగుతుందా?

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి)**

(అ) ఈ విషయమై ఒక ప్రతిపాదన చేయడమవుతున్నది.

(ఆ) అవునండీ. రాష్ట్రంలో ప్రస్తుతం 25 కుటుంబ సలహా కేంద్రాలు పని చేస్తున్నాయి.

(ఇ) అవునండీ.

(ఈ) ఈ విషయమై, కొత్త ఢిల్లీలోని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలితో సంప్రదించి, పరిశీలించడమవుతున్నది.

డా. డి. శివరాం:- అధ్యక్షా, గతంలో ఫ్యామిలీ డిస్ప్యూట్ వస్తే ఆ గ్రామంలోని పెద్దలు, కరణంగారు కానీ, మున్సబ్‌గారు కానీ అందరు కూర్చుని సమయస్ఫూర్తితోటి పరిష్కరించే వారు. ఈనాడు చిన్న, చిన్న సమస్యలు కూడా కోర్టు వరకు వెడుతూ ఆలస్యమవడమే గాకుండా డబ్బులు ఖర్చు పెట్టుకోవడం, తద్వారా కుటుంబాలు చితికిపోయే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కుటుంబ సలహా కేంద్రాలను తయారు చేస్తున్నది. వివాహ సంబంధమైన ప్రాబ్లమ్స్ కానీ, కుటుంబ తగాదాలు కానీ పరిష్కరించడానికి మేము పూర్తి సహాయం చేస్తామని, సేవలందిస్తామని చెబుతున్నారు. నేను రెండు విషయాలు మంత్రిగారిని అడుగుతున్నాను. 1) వీటి మీద ప్రజలందరికి పూర్తి స్థాయి అవగాహన రాలేదు. ఏదో పేపర్లో చదవడం వరకు, ఎలైట్ సర్కిల్స్‌లో మాత్రమే చెల్లుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రాబ్లమ్స్ ఎక్కువగా వుంటాయి. అలాంటి చోట్లకు ఎవ్వరైనా పోవడం అనేది మాత్రం జరగలేదు. అలాంటి పరిస్థితులలో ఇంకా కొంత డబ్బు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. 23 సెంటర్స్ పెట్టామని చెబుతున్నారు. ఆ డబ్బు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారనేది అర్థం కాని విషయం. ఎందుకంటే ఒక ప్రక్క బాధ పడిన బాధితులైన స్త్రీలకు కానీ, కుటుంబాలకు కానీ కొంత డబ్బు సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. అవగాహన లేనప్పుడు ఎవరికి డబ్బు ఇస్తున్నారు. ఎవ్వరి కోసం ఉద్దేశించబడిందని అడుగుతున్నాను. 2) కుటుంబ సలహా కేంద్రాలను డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లోనో, లేదా స్టేట్ హెడ్ క్వార్టర్స్‌లోనో పెట్టడం వలన ఏ పరిస్థితి కోసం పెట్టారో అది నెరవేరడం లేదు. వెనుకబడిన వర్గాల కోసం, బాధితులైన స్త్రీల కోసం ఇది పెట్టడం జరిగింది కానీ ఆ ఉద్దేశ్యం మాత్రం నెరవేరడం లేదు. నాకు తెలుసు. కనీస వసతుల ప్రాబ్లం వలన ప్రతి గ్రామంలో ఈ కేంద్రాలు పెట్టలేరు. అందుచేత డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ నుంచి రెవిన్యూ డివిజన్ వరకు, అలాగే మండల్ హెడ్ క్వార్టర్స్ వరకు కనీసం తీసుకుపోగలిగితే బాగుంటుంది. ఏ ఉద్దేశ్యంతోటి వీటిని పెట్టారో అది నెరవేరాలంటే కనీసం మండల్ హెడ్ క్వార్టర్స్ వరకు వీటిని విస్తరించాలి. ప్రతి గ్రామానికి, ప్రతి హాబిటేషన్‌కు సవివరమైన వార్త వెళ్లవలసిన అవకాశం వుండాలి. మరల జన్మభూమి కార్యక్రమం కూడా రాబోతున్నది. ప్రతి గ్రామంలో కూడా దీనికి విస్తారమైన ప్రచారం చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీమతి ఎస్. సరస్వతి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. శివరాంగారు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్‌కు పూర్తి స్థాయిలో అవగాహన లేకుండా పోవడం జరుగుతున్నదని చెప్పడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో దీని విస్తరణ కోసం ఈ డబ్బును ఏ విధంగా ఖర్చు చేస్తున్నారని అడిగారు. ఇవి కేవలం డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లోనే వుంటున్నాయి, గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేస్తారా అని అడిగారు. ఇప్పటి వరకురాష్ట్రంలో మొత్తం మీద 25 ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టడం జరుగుతూ వున్నది. ఈ సెంటర్స్‌కు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సోషల్ వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డ్ ద్వారా ఆర్థిక సహాయం అందడం జరుగుతుంది. ఈ సెంటర్స్ అన్నిటికి కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో 100కి 80 శాతం ఆర్థిక సహాయం అందుతుంది. మిగిలిన 20 శాతం ఆయా సెంటర్స్ మ్యాచింగ్ గ్రాంట్‌గా భరించవలసి వుంటుందని తెలియజేస్తున్నాను. ఒక్కొక్క సెంటర్ నడపడానికి దాదాపుగా లక్ష

రూపాయలు ఖర్చవుతుంది. ఇందులో ఇద్దరు కౌన్సిలర్స్, ఒక లేడీ అడ్వకేట్ వుంటారు. ప్రధానంగా అత్యాచారాలకు గురైన వారికి, ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురైన వారికి, అదే విధంగా కుటుంబ తగాదాలతో బాధపడుతున్న వారికి, వివాహిత సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అయితే కొన్ని ప్రచార సాధనాల ద్వారా, ఇంకా న్యాయపరమైన అవేర్‌నెస్ క్యాంపులను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని అనుకుంటున్నాము. ముఖ్యంగా జన్మభూమి కార్యక్రమాలలో కూడా లీగల్ అవేర్‌నెస్ క్యాంపులను కండక్ట్ చేస్తాము. అదే విధంగా ఉమెన్ కమీషన్ ద్వారా లీగల్ అవేర్‌నెస్ క్యాంప్స్ ప్రతి జిల్లాలో, ప్రతి మండల హెడ్ క్వార్టర్స్‌లో కూడా నిర్వహించడం జరుగుతుంది. 79 రెవిన్యూ డివిజన్ స్థాయిలో రూ. 76,15,000 ఖర్చుతో ఈ కౌన్సిలింగ్ సెంటర్స్‌ను ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ చేయడం జరిగింది.

డా. జి. ఉమ(తెనాలి):- అధ్యక్షా, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్ అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసినప్పటికి కూడా అవగాహన సదస్సుల ద్వారా ముందుకు వెళ్లాలనే ఆలోచనను గౌరవ మంత్రి వర్యులు చెప్పారు. అయితే ఆ సెంటర్స్‌ను ఏర్పాపపటు చేసే లోపు ప్రతి మండలంలోని విద్యా వేత్తలను ఒక కౌన్సిలింగ్ మెంబర్స్‌గా ఏర్పాటు చేసుకుని వారి సహాయంతో ముందుకు వెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. చాలా ప్రాంతాలలో పోలీసు శాఖ వారు కూడా ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశారు. మరి ఈ రెండింటిని అనుసంధానం చేసి మందుకు వెళ్లాలనే ఆలోచన ఏమైనా వున్నదా అని గౌరవ మంత్రి వర్యులను అడుగుతున్నాను.
ఉ.8.50

శ్రీమతి ఎస్. సరస్వతి :అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు ఉమగారు అడిగినట్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఈ సెంటర్లల్లో కౌన్సలింగ్ చేయడానికి ఎవరైన విద్యావేత్తలు వాలంటీర్‌గా ముందుకు వచ్చినట్లయితే తప్పకుండా వారి యొక్క సహాయాన్ని డిపార్టుమెంట్ తీసుకొని, గ్రామీణ ప్రాంతాల్లో అవేర్‌నెస్ క్యాంప్స్ కండక్టు చేయడాకి ముందుకు వస్తుందని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : మేడమ్ కుటుంబ సలహా కేంద్రాలకు సంబంధించి స్పెసిఫిక్ సజేషన్ ఒకటి తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. హర్రాస్‌మెంట్ ఆఫ్ హౌజ్‌హోల్డ్ వైవ్స్‌కు సంబంధించినంతవరకు సెక్షన్ 495 సంబంధించి కాంపౌండబుల్ ఆఫెన్సెస్‌గా లేవు. కాబట్టి వాళ్లు రాజీ అయినా, కోర్టుకు వెళ్లి ఇబ్బందులు పడవలసి వస్తుంది. దాని వల్ల కుటుంబాలు చెల్లాచెదురయ్యే ప్రమాదం ఉంది. దీని విషయంలో ప్రభుత్వం వైపు నుండి ఒక క్యాటగారికల్ మార్పు తీసుకొని రావలసి ఉంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మహిళలకు సంబంధించి కుటుంబ తగాదాలు పరిష్కారం చేయడం కోసం లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ లోక్ అదాలత్‌లో రకరకాల ఇష్యూలు తీసుకోవడం వల్ల ముఖ్యంగా మేయినెటెనెన్స్ కేసులు, కుటుంబ సంబంధ తగాదాలకు సంబంధించి సమస్యలు డైల్యూట్ అయిపోతున్నాయి. కాబట్టి హర్రాస్‌మెంట్ ఆఫ్ హౌజ్‌హోల్డ్ వైఫ్స్‌కు సంబంధించి ప్రభుత్వం చొరవ చూపించి స్పెషల్ లోక్ అదాలత్‌లు నిర్వహించే ఆలోచన చేస్తారా?

శ్రీమతి ఎస్. సరస్వతి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, హౌజ్‌హోల్డ్ వైఫ్స్ హర్రాస్‌మెంట్‌కు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్‌ల ఏర్పాటు గురించి అడిగారు. మహిళా కమీషన్ కార్యాలయ ప్రాంగణంలో అటువంటి లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరిగింది.

## నెల్లూరు జిల్లాలో పనికి ఆహార పథకానికై ఉద్దేశించిన బియ్యం అక్రమ రవాణా

ప్రశ్న నెం .42 (5474)

SRI ANAM RAMANARAYANA REDDY(Rapur), SRI ANAM VIVEKANANDA REDDY(Nelloor), SRI S.UDAYA BHANU(Jaggaiahpeta), SRI K.VENKATA REDDY(Nalgonda), DR.G.CHINNA REDDY(Wanaparthi) AND SRI K.PRABHAKAR REDDY(Thamballapalli) - Will the Minister for Revenue be pleased to state

(a) Whether it is a fact that the rice under the Food for work scheme is illegally transported to Chennai from various points of Nellore District; and
(b) if so, the action taken against the persons responsible?

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

(a) No
(b) Does not arise.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా , రెవెన్యూ మంత్రిగారు పనికి ఆహార పథకం క్రింద నెల్లూరు జిల్లాలో జరిగినటువంటి బియ్యం అవకతవకల గురించి అడిగితే మొదటి ప్రశ్నకు "no " అన్నారు. రెండవ ప్రశ్నకు "does not arise " అన్నారు. మంత్రిగారి దగ్గర నుండి చాల నిజాయితీతో కూడిన ఆన్సర్ వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేశాను. కాని ఇటువంటి సమాధానాలు చెప్పడం చాల బాధాకరంగా ఉంది. మీ అందరికి తెలుసు ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న జిల్లా నెల్లూరు జిల్లా . నెల్లూరు జిల్లా నుండి బియ్యం దొంగ రవాణా అవడం, స్మగ్లింగ్ అవడం మామూలుగా జరిగే వ్యవహారం . అయితే పనికి ఆహార పథకం వచ్చిన తరువాత, ఇది ఇంకా ఎక్కువయింది. ప్రతి రోజు 100 లారీ లోడ్ల బియ్యం తమిళనాడుకు తరలిపోతున్నది అనేది అక్షర సత్యం . ఇది ఓపెన్ సీక్రెట్. రోజూ పత్రికల్లో వస్తూనే ఉంది ఎన్ని లోడ్లు పోతున్నది. దురదృష్టవశాత్తు మంత్రిగారు అటువంటిది జరగడం లేదని చెప్పారు. పోయిన నెల 15వ తేదిన "ఈనాడు "దినపత్రికలో ఒక వార్తా ప్రకటన వచ్చింది " రహదార్లు చూడకుండానేదారి మళ్లుతున్న బియ్యం " పనికి ఆహార బియ్యం గోడౌన్ల నుండి మాయం " ఈ విధంగాఆర్టికల్స్ పెద్ద పెద్ద అక్షరాలతో పత్రికల్లో వస్తున్నాయి. ఒక్క నెల్లూరు జిల్లా నుండే చెన్నై నగరానికి పనికి ఆహార పథకం ట్రాన్స్‌పోర్టు కావడం లేదని మంత్రిగారు చెప్పడం అంటే చాల హాస్యాస్పదంగా ఉంది. ఇది కేవలం నెల్లూరు జిల్లాలోనే జరగడం లేదు, రాష్ట్ర వ్యాప్తం గా జరుగుతున్నది. వార్తా పత్రికలో అక్టోబరు 22వ తేదీన కూడ ఒక వార్త వచ్చింది. ఎఫ్.సి..ఐ. అధికారి, సివిల్ సప్లయిస్ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశారు. మా గోడౌన్స్‌ల్లోని బియ్యం గోడౌన్‌ల్లోనే ఉన్నాయి, కాని రిలీజ్ అయినట్లు, తిరిగి కూలీలకు చేరినట్లు లెక్కలున్నాయి అని రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులు వ్రాశారు. ఇంత ప్రత్యక్షంగా పత్రికల్లో వార్తలు వస్తుంటే, అసలు నెల్లూరు జిల్లాలో జరగలేదని మంత్రిగారు చెపుతున్నారు. నేను చెప్పిన ఈ రెండు ఆర్టికల్స్ నెల్లూరు జిల్లా మంత్రిగారికి సంబంధించిన నియోజకవర్గానికి చెందినవి. ఈ విధంగా రాష్ట్ర మంతటా జరుగుతున్నదని మనం చర్చించుకుంటున్న సందర్భంగా ఖచ్చితంగా ప్రత్యేకమైనటువంటి నిఘా విభాగం చేత దర్యాప్తు జరిపించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? నెల్లూరు జిల్లాలో ఎక్కడా లేనటువంటి పద్ధతి ఒకటి ఉంది. అదేమిటంటే, కానిస్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ ఉన్నారు. ఏ జిల్లాలోనూ ఈ పద్ధతి లేదు. పనికి ఆహార పథకం పనులు ఎక్కువుగా అమలు చేయడానికి గాను జిల్లా స్థాయి అధికారులను ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున ఇన్‌ఛార్జ్‌గా పెడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రిగారు ఆదేశాలిచ్చారు. మంత్రిగారి నియోజకవర్గంలో ఈ పథకం క్రింద అక్రమాలు జరిగాయని చెప్పి విజిలెన్స్ అధికారులు రిపోర్టు ఇస్తే, ఆ రిపోర్టును డెవలప్‌మెంట్ అధికారికి ఇచ్చి ఎంక్వయిరీ చేయించమని కలెక్టరు చెప్పితే ఆ డెవలప్‌మెంట్ అధికారినే జిల్లా నుండే ట్రాన్స్‌ఫర్ చేసేశారు. ఎంక్వయిరీ లేదు. మంత్రిగారి సమాధానం సరైన సమాధానంగా లేదు. కాబట్టి నెల్లూరు జిల్లాలో దొంగ రవాణా అవుతున్న పనికి ఆహార పథకం బియ్యం విషయమై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ ద్వారా మీరు ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నారా?

అధ్యక్షా, పనికి ఆహార పథకంకు సంబంధించి నా దగ్గర రెండు రకాల కూపన్స్ ఉన్నాయి. ఒకటి ఒరిజినల్ అయితే, రెండవది, డూప్లికేట్. పనులు ఎవరైతే చేస్తున్నారో వారే ఈ డూప్లికేట్ కూపన్లను ప్రింట్ చేయించారు. ఒరిజనల్ కూపన్లు ఎం.ఆర్.ఓ., జె.సి.లు వేయించారు. ఒక ప్రాంతంలో40 మె.ట . బియ్యం డ్రా చేశారు. ఎంక్వయిరీ కొరకు ఈ డూప్లికేట్ కూపన్స్ మంత్రిగారికి ఇవ్వకండి, అవసరమయితే కోర్టుకు అయినా వెళ్లి బియ్యం తెచ్చుకొంటాం అని బెనిఫిషరీస్ చెపుతున్నారు. కావాలంటే ఈ కూపన్లను మీ సమక్షంలో పెట్టడానికి నాకేమి అభ్యంతరం లేదు. మీకు ఒరిజినల్, డూప్లికెట్ కూపన్లు రెండూ పంపిస్తాను. పరిస్థితులు ఇలా ఉంటే, అక్రమాలేవి జరగలేదని మంత్రిగారు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. కాబట్టి నెల్లూరు జిల్లాలో జరిగిన అవకతవకలపై పై స్థాయి అధికారుల చేత వెంటనే ఎంక్వయిరీ చేయించడానికి మంత్రిగారు చర్య తీసుకొంటారా అని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిదంతా విన్నాను. క్లారిటీ కోసం వారు వేసిన ప్రశ్నలను నేను చదువుతాను.

"(a) Whether it is a fact that the rice under the Food for work scheme is illegally transported to Chennai from various points of Nellore District; and

(b) if so, the action taken against the persons responsible?"

అధ్యక్షా, గౌ.సభ్యులు చాల విషయాలు చెప్పారు. నేను ఆశించాను ఈ పాయింట్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో ఆయన చెపుతారని. అయితే వాటి గురించి వారు ఏమి చెప్పలేదు. అధ్యక్షా, నెల్లూరు జిల్లా ఒక్కటే కాదు రాష్ట్రంలో కాని, దేశంలో గాని ప్రజలందరూ సత్యహరిశ్చంద్రులు అని అంటే నేను నమ్మను. నమ్మడానికి కూడ నేను సిద్ధంగా లేను. అయితే అధ్యక్షా, ఇంతవరకు నెల్లూరు జిల్లాలో 23 లారీలు సీజ్ అయ్యాయి. ఇవన్నీ ఫుడ్ ఫర్ వర్క్ స్కీమ్ బియ్యం తరలింపుకు సంబంధించిన లారీలు . అయితే ఈ లారీలు చెన్నై దారిలో వెళ్లిన లారీలుగా కనిపించడం లేదు. మిగతా చాల చోట్ల కనిపిస్తున్నవి. లారీల నంబర్లతో సహా నా దగ్గర ఉన్నాయి. దేశంలో, రాష్ట్రంలో ఇలాంటి దుర్మార్గులు ఉన్నారని తెలిసే, ఈ దుర్మార్గాన్ని అరికట్టడానికి గాను విజిలెన్స్ కమీషన్, అలాగే ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారి చేత ఇండిపెండెంట్ ఎంక్వయిరీలు చేయించడం జరిగింది అధ్యక్షా .

ఉ. 9.00

In Nellore District, 1,794 works have been inspected by the Engineering Staff College of India (ESCI). The Vigilance Department itself has done inspections pertaining to 129 cases. Here the irregularities pointed out by ESCI in Nellore District are 591 and the Vigilance Department has pointed out 50 cases. A total of 641 cases have been pointed out in Nellore District. All the cases have been communicated to the District Collector and the District Collector has also given reply. In Nellore District, action has been taken against 2 Deputy Executive Engineers, 10 A.E(I) and CADs, two Executive Engineers, two Assistant Engineers of R&B Department, one V.S. and one attender.and two(I) at MLS points. Besides that, action has been taken against Sarpanch and one Upa Sarpanch, 5 rice millers, 28 fair price shop dealers and three others. The total comes to 57. I do not think that any other State in the country can claim to have taken action like the Government of Andhra Pradesh. We are trying to arrest this problem and we are trying to see that every grain of rice is utilised properly and we are at it. This is the position with regard to Nellore District. No body will encourage dishonesty at any level any where. I have listened to the Hon'ble Member's speech. Therefore, if you want it to be expanded, I have no objection. They can give notice and come in another form. And we can have a general discussion also.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :– మేడమ్, మంత్రి గారు 23 లారీల పనికి ఆహార పథకం బియ్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. ఆ 23 లారీలను అధికారులు అధికారికంగా సీజ్ చేశామని అంటున్నారు. రోజూ వందలాది లారీలు చెన్నై నగరానికి తరలిపోతున్నాయని కంప్లయింట్ చేశాం. ఈరోజు ఇక్కడ కాదు. డీడీఆర్సీ మీటింగ్‌లో చెప్పాం. గత శాసనసభలో చెప్పాం. ఎటువంటి స్పందనా లేదు. చెన్నైయి నగరానికి పోతూ వుంటే సీజ్ చేశారా లేదా ఇంకో నగరానికి పోతూవుంటే చేశారా అని నేను ప్రశ్నించినట్టు చెబుతున్నారుమంత్రి గారు. నేషనల్ హైవే 5 లో చెన్నైయి నగరానికి చాలా మార్గాలున్నాయి. ఈ అన్ని మార్గాలలో సీజ్ చేసినవేనా ఈ 23 లారీలు? ఎన్‌హెచ్ 5లో నాయుడుపేట చెక్‌పోస్టు వద్ద, గూడూరు వద్ద, తడ చెక్‌పోస్టు వద్ద నుంచి పోతేనే ఆధికారికంగా పోయినట్లు గానీ, మిగతా దొంగ మార్గాల ద్వారా పోతే మాకు సంబంధం లేదని మంత్రి గారంటే మేమేం చెప్పలేము. కాబట్టి మంత్రి గారు తమ జవాబులో 23 లోడ్ల బియ్యం పట్టుకున్నామని ఒప్పుకున్న తర్వాత ఇంకా జరుగుతోందని, ఇప్పటికీ జరుగుతోందని, మంత్రి గారి నియోజకవర్గంలో జరిగాయని ఈ మాసంలోనే వార్త పత్రికలో, దినపత్రికలలో ఆర్టికల్సు వచ్చాయి. కాబట్టి పై స్థాయి అధికారి చేత, విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు డిపార్టుమెంటు ద్వారా ఎంక్వయిరీ చేయించమని అంటే మంత్రి గారు సరైన సమాధానం చెప్పడం లేదు.

అంతేకాక ఇంకా మరి దొంగ కూపన్సు పరిస్థితి ఏమిటి? జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో, అన్ని ప్రాంతాలలో డూప్లికేట్ కూపన్సు తయారుచేసి ఈ పనికి ఆహార పథకం కూపన్సు బెనిఫిషరీస్ దగ్గర ఉండగానే బియ్యం డ్రా చేసే పరిస్థితి ఉంది. క్షుణ్ణంగా ఎన్ని ప్రాంతాలలో ఇది జరిగిందో విచారణ చేసి, ఈ పథకానికి న్యాయం చేయాలి. ఈ ప్రభుత్వానికి మచ్చ లేదని నిరూపించుకోడానికి పై స్థాయి అధికారులచే ఎంక్వయిరీ చేయించాలి. అప్పుడు గాని నిజం బయటకు రాదు. నేను జిల్లాలో డీడీఆర్సీలో జడ్‌పిలో స్వయంగా అడిగాను. అయ్యా, పనికి ఆహార పథకం బియ్యం మీరు అమలు చేసే దానిలో క్యాష్ కాంపొనెంట్ కింద ప్రభుత్వం కొంత డబ్బు రిలీజు చేసింది. ఏఏ మండలాల్లో, ఏఏ వర్క్సుకి క్యాష్ కాంపొనెంటు కింద 40 శాతం, 60 శాతం బియ్యం రిలీజు చేశారో ఆ లిస్టు ఇవ్వమని కోరితే 6 మాసాల నుంచి జిల్లా కలెక్టరు నుంచి రాబట్టలేకపోయాం. ప్రతి పంచాయతీ నుంచి ఏ పని మంజూరు అయిందో, ఎన్ని లక్షల రూపాయల బియ్యం మంజూరు అయిందో, ప్రతి పంచాయతీలో లిస్టు పెట్టమని అంటే పెట్టలేదు. మీకు అనుమానం ఉంటే మా నోటీసుకు తెస్తే, చెక్ చేయిస్తామని మంత్రి గారు, జిల్లా కలెక్టరు గారు చెబుతూ తప్పించుకుంటున్నారు తప్ప సమగ్రమైన విచారణకు నెల్లూరు జిల్లాలో అధికారులు గానీ, అధికార పార్టీ మంత్రి గారు గానీ సిద్ధపడటం లేదు. రెవెన్యూ మినిస్టరు గారు ఇప్పటికైనా దీని మీద రాష్ట్ర స్థాయి విచారణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారి చేత చేయించాలి. డూప్లికేట్ కూపన్సు మీద, పనికి ఆహార పథకం బియ్యం చెన్నయి నగరానికి తరలిపోతున్న బియ్యం గురించి గాని, గ్రామ పంచాయితీలలో లిస్టు పెట్టడానికి, క్యాష్ కాంపొనెంటు ఏఏ మండలాల్లో రిలీజు చేశారో లిస్టు పెట్టడానికి, ఏఏ పనికి రిలీజు చేశారో లిస్టు పెట్టడానికి వీటన్నింటినీ బట్టబయలు చేయడానికి పూర్తి స్థాయి విచారణ చేయించాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ :– 20 నిమిషాలయింది ముగించండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :–నమస్కారమమ్మా. నెల్లూరు జిల్లాలో ఇది చిన్న మొత్తం కాదమ్మా. రూ.100 కోట్ల పనికి ఆహార పథకం బియ్యం అక్రమం జరిగిందని డీడీఆర్సీ సమావేశంలో ప్రత్యక్షంగా ఇద్దరు మంత్రుల సాక్షిగా మొత్తం సాక్ష్యాధారాలతో పోతే మా మాట పట్టించుకోలేదు. మాది అరణ్యరోదనే అయింది.

మేడమ్ స్పీకర్ :– క్వశ్చన్ అడగండి. 20 నిమిషాలైంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అమ్మా, ఇది వంద కోట్ల రూపాయల కుంభకోణం. 20 నిమిషాలతో దీన్ని పోలిస్తే ఎలాగమ్మా?

MADAM SPEAKER: Come in another form. I will allow you to discuss.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- మంత్రి గారు ఆ మాట చెప్పారు. మీరు నన్ను సపోర్టు చెయ్యండమ్మా. డీడీఆర్‌సీ మీటింగులో రెండు గంటల సేపు మైకు లేకుండా అరిచాను. నా మాట పట్టించుకోలేదు. కావాలంటే పుష్పరాజ్ గారిని అడగండి. మాది అరణ్య రోదన అయింది. రెండు గంటల సేపు మైకు లేకుండా గొంతు పోయేలా మాట్లాడితే పట్టించుకోలేదు. మీరైనా న్యాయం చేస్తారని వచ్చాం. దాదాపు రూ.100 కోట్లు. 250 లారీలను పట్టుకున్నారు. మంత్రి గారు 23 లారీలంటున్నారు. కావాలంటే నా వద్ద న్యూస్ పేపర్ కటింగ్సున్నాయి. నా ఫైలు నిండా, రూము నిండా పేపర్ కటింగ్సేనమ్మా. 250 లారీలను పట్టుకున్నారు. హై వే మీద పట్టుకున్నా వాటిని జిల్లా నాయకులు, తెలుగుదేశం నాయకులు వదలిపెట్టించారు. వన్నుపోలు పోలీసు స్టేషనులో హైవే మీద పట్టుకుంటే వదలివేశారు.

అమ్మా, ఒక విషయం చెప్పాలి. ఖచ్చితంగా చెప్పాలి. రాజుల సొమ్ము రాళ్ల పాలు అంటే నేను నమ్మలేదు మొదట్లో. ఈరోజు వాజ్‌పాయి గారి బియ్యం కొంతమంది ప్రజా నాయకుల పాలవుతున్న మాట వాస్తవం. పనికి ఆహార పథకం పరమ పద సోపాన పఠం అయిపోయింది. దీనికి సాక్ష్యాధారాలు కూడా చూపిస్తాను. ఈ పాచికలాటలో పాములు, పందికొక్కులు తప్ప నిచ్చెనలు లేనే లేవు. ఈరోజు వచ్చిన న్యూస్‌పేపరులోనిది చెబుతాను. ముత్యూరు మండలం ఎమ్మార్వో సుశీలమ్మ కూపన్ను ఉ.9.10

ఇవ్వలేదు, రెక్విజిషను ఇవ్వలేదని చెప్పడం జరిగింది. దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయలతో పని పూర్తి చేశారు. ఆ పనికి మళ్లీ కండ్ ఫేజ్‌లో ఇచ్చిన అగ్రికల్చర్ కమిటీ టైఅప్‌తో 3 లక్షల రూపాయల పని మంజూరైంది. దీనిని చేశామంటున్నారు. దానికి బియ్యం తీసేసుకున్నారు. కృష్ణపట్నం సాల్ట్‌లేక్ ఎస్‌సి సొసైటీకి సంబంధించిన 6వ నెంబరు 120801 రిలీజ్ ఆర్డరు ఇష్యూ చేశారు. దాదాపు 21 టన్నుల 230 కేజీల బియ్యం తీసుకుపోయి డీలర్‌కి ఇవ్వలేదు. ఎమ్మార్వో ఆఫీసులో ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీ నాయకుని ఇంట్లో ఇచ్చారు. ఇవన్నీ మంత్రి గారి వద్ద జరిగాయి.

రెవెన్యూ మినిస్టరు గారు ఇప్పుడే చెప్పారు. విజిలెన్సు ఎంక్వయిరీ జరిగిందని. విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారు చేసిన రేండమ్ చెక్‌లో 13 చెక్ చేస్తే, నెల్లూరులో 13కి 13 ఫాల్సు అని తేలేయి. 250 చేస్తే 55 డబుల్ వర్క్సు ఉన్నాయి. డబుల్ ఎంట్రీస్ ఉన్నాయి. ఈ బియ్యం ఎక్కడకు పోయాయి? ఎఫ్‌సిఐ గోడౌన్సు కి ఇచ్చారు. రేణిగుంట గోడౌనుకు ఇచ్చారు. అక్కడ పెట్టకుండా చీకటి బజారులో అమ్మివేశారు.

మీకు తెలుసు, 250 కేసుల్లో సాక్ష్యాధారాలతో ఉన్నాయి. మా డిమాండు చెప్పనివ్వండి. రూ.100 కోట్లు తినేశారు. దాని కోసం ఒక హౌస్ కమిటీని వేయండి. ఎంక్వయిరీ పెట్టండి. అలా పెట్టిస్తేనే ఒప్పుకుంటామని మంత్రి గారికి తెలియజేస్తున్నాం.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి :- మేడమ్ స్పీకర్. ..

( శ్రీ ఆనం వివేకానందండ్డి, శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, శ్రీ డి. నాగేందర్‌లచే అంతరాయం)

( అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః- ఏమిటి నువు చెప్పేది? ఆయన 5 రూపాయల బియ్యం తీసుకుని సాటి ఎమ్మెల్యేలకు 7 రూపాయల బియ్యం ఇచ్చాడు. ఎక్కడ క్లారిటీ? అమ్మా , ఆయన మాట్లాడటానికి వీలు లేదు. రెవెన్యూ మినిస్టరు గారే మాట్లాడాలి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ః- ఆయన సమాధానం చెప్పడం ఏమిటి? ఆయన ఎంక్వయిరీ లేకుండా చేయించుకున్నాడు. ఎంక్వయిరీ ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. రెవెన్యూ మినిస్టరు గారి చేతనే సమాధానం ఇప్పించండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః- ఆయన సోమిరెడ్డి కాదు, సొమ్మురెడ్డి.

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః- మంత్రి గారంటే ఏ మంత్రి? మంత్రి అంటే సరిపోతుందా? అది కరెక్టు కాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః- హౌస్ కమిటీ వేయమనండి.

మేడమ్ స్పీకర్ ః- ఒకటే ప్రశ్న పట్టుకుంటే ఎట్లా? Instead of ten questions every day, I will post one question.

శ్రీ పి. అశోకగజపతిరాజు ః- అధ్యక్షా, నెల్లూరు జిల్లా మొత్తం గ్రౌండ్ అయినవి వివరాలివి. ఇవి ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసినది. అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలుసు, రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అన్ని పనులూ అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఇంటర్‌నెట్‌లో పెట్టాం so that there is a total transparency. మిత్రులు వివేకానందరెడ్డి గారు రెండు గంటలు నెల్లూరు ప్లానింగ్ బోర్డులో అరిచారట. గొంతు పోయిందట. ఆ పరిస్థితి ఇక్కడ తీసుకురాకూడదని నా ఉద్దేశం. Works grounded in Nellore 23,246, works completed 21,124, rice allotted in metric tonnes is 1,30,650, rice distributed is 1,71,175 M.T. They have used 82.03% and the district still has a stock of 23,475 metric tonnes of rice, the cost of which any body can calculate. I am not to go into that. This Government has put certain things in place. అధ్యక్షా, ఇది చిన్న విషయం కాదు. One is that all the details pertaining to the works are on the inter net. Details of five lakh and odd works of every district are on the inter net.. Second thing is that all districts had political party meetings including Nellore where all political parties have attended.
ఉ. 9 . 20

In Nellore District, the Indian National Congress, the Telugu Desam Party, the Bharatiya Janata Party, the CPI(M), the CPI and even BSP have attended those meetings so that the issues can be raised at the local level and they could as well be solved at the local level. Today, the Hon'ble Member has brought with him what he calls duplicate coupons. It is nothing but forgery. It is a criminal complaint. I am sure he knows where he has got it from, how those coupons have come to him. If he

is willing to assist in it, if he is willing to participate in the process, we can request the District Collector and the Superintendent of Police in the district to take action as per law. But they cannot compel the Hon'ble Member for what he has said in this House, otherwise, it becomes a privilege. We know about it. I request the Hon'ble Member to raise above petty publicity and to help in the investigation and see that people who have committed forgery be brought to book. The Hon'ble Member can give a police complaint as well. We will go according to that. This Government does not want to shield any body. I clearly mentioned that 23 rice lorries of Food for Work have been seized. It is not as if I have not mentioned that. But the question was transporting of food for work rice to Chennai. If any work is of sub standard nature, action has to be taken. The problem here is that on one side, we have works which have to be executed properly as per specifications on ground and rice going to the labour. That is why this coupon system was put. On the other side, we have rules that govern our functioning. I would like to bring your attention to Rule 281 of the Rules.

No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned.

I do not know whether notice has been given to the Hon'ble Speaker. But the Minister of the district has been named and when the Minister wants to get up and give personal explanation, obstruction is being done. The Rules provide for personal explanation also. So, the Minister whose name has been dragged into the debate should be allowed to give personal explanation. This is just a request to the Chair.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః ఇది అన్యాయం మేడమ్, పెటీ పబ్లిసిటీ అనడం అన్యాయం మేడమ్, మేము అడిగింది సభాకమిటీ . సభాకమిటీ వేయమనండి . రుజువు చేస్తాము .

SRI P.ASHOK GAJAPATHI RAJU: If any single work, specific quality of work, is not done as per the specifications in the district, and any specific case is brought to our notice, we will definitely look into the matter. We will take action on the erring people. No State Government has taken action on so many people, but we have taken. We would like them to be specific. These general allegations and turning the House into a pandemonium is not correct. Our Rules provide that no person can be dishonest in this House. In this connection, I would like to draw your attention to page 318 of Kaul and Shakdher. Conduct of Members involving corruption in the execution of their office as Members is treated by the House as a Breach of Privilege. If we go alittle further down where the conduct of any Member against whom any one who has a reasonable belief that a Member has acted in a manner, which in his opinion is inconsistent with the dignity of the House or the standards expected of a Member of Parliament may, inform the Speaker or the Leader of the House about it. The person making such an allegation is required first to make sure of his facts and base them on such authentic evidence, documentary or circumstantial as he may have. He has to be careful in sifting and arranging facts because if the allegations are proved to be frivolous, worthless or based on personal jealousy or animosity directly or indirectly, he will himself be liable to the charge of the privilege or privilege of the House. Therefore, it is of utmost importance that allegations are based on solid, tested and checked facts. This is the Parliamentary practice. Unfortunately, we are trying to make mockery of Parliamentary procedures here. Therefore, I humbly request those Members who want to make allegations not to generalise but to be specific is as to enable us to take action on the erring people which will be a lesson to the dishonest people.

(Interruptions)

పేరు చెప్పారు . నెల్లూరు జిల్లా మంత్రిగారు, మంత్రిగారి నియోజకవర్గం .......

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః మంత్రిగారి కానిస్టిట్యుయెన్సీ అన్నాము . అది కూడా తప్పా ?

శ్రీ ఎస్ చంద్రమోహన్ రెడ్డి ః నేను మాట్లాడుతాను అంటే భయం ఎందుకు ? I am on a Point of Order.

MADAM SPEAKER: Yes, what is your Point of Order?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః నిన్ను చూచి భయపడే వాళ్లు ఎవరూ లేరు . అక్కడ 5 మంది ఎంఎల్ఏలు వెనక్కు కూర్చున్నారు . నిన్ను చూచి మేము ఎప్పుడు భయపడము .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః నిన్ను చూచి మేము భయపడే ప్రశ్న లేదు . నిన్ను చూచి భయపడేది ఏమిటి ?

SRI P.ASHOK GAJAPATHI RAJU: He wants to give personal explanation.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః మేడమ్ స్పీకర్ ....

మేడమ్ స్పీకర్ ః ఇప్పటికి 1 గంట సమయం అయింది . ఒక్క క్వశ్చన్ కూడా పూర్తి కాలేదు .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః మంత్రిగారు చెప్పిన దానికి మమ్ములను కూడా చెప్పనివ్వండి . మంత్రిగారు చెప్పారు . ఆ రూల్స్ ప్రకారం మేము కూడా చెప్పాలి . ఇది ఎక్కడి అన్యాయమండీ ?

శ్రీ ఎస్ చంద్రమోహన్ రెడ్డి ః గౌరవ శాసనసభ్యులు ఆనం వివేకానంద రెడ్డిగారు పనికి ఆహారం పథకంలో ....

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః ఏ రూల్ప్రకారం మాట్లా డుతున్నారు ?

శ్రీ ఎస్ చంద్రమోహన్ రెడ్డి ః రూల్ 281 ప్రకారం మట్లాడుతున్నాను . మంత్రి స్పెషల్ ఆఫీసర్ను ట్రాన్స్ఫర్ చేయించారు అని నామీద ఎలిగేషన్ చేశారు . చేసిన పని రెండవసారి చేసినట్లు చూపించారు అన్నారు . 100 కోట్ల రూపాయలు పనికి ఆహారం పథకానికి సంబంధించి నెల్లూరు జిల్లాలో దుర్వినియోగం అయింది తిన్నారు అని గౌరవసభ్యులు ఆనం వివేకానంద రెడ్డి రెడ్డిగారు మాట్లాడారు . నెలూరు జిల్లాలో 1 లక్ష 7 వేల 75 మెట్రిక్టన్నుల బియ్యం డిస్ట్రిబ్యూట్ అయింది . దాని విలువ యావరేజ్గా తీసుకుంటే రు 65 కోట్ల విలువ కల 21 వేల 124 టన్నుల బియ్యం నెల్లూరు జిల్లాలో డిస్ట్రిబ్యూట్ చేశారు . ఇందులో రాపూరు, వెంకటగిరి, ఆత్మకూరు కాంగ్రెస్ శాసనసభ్యులు శాంక్షన్ చేయించుకున్న పనులకు కూడా కలిపి నెల్లూరు జిల్లాలో జరిగిన పనుల విలువ రు 65 కోట్లు . మరి రు 100 కోట్ల ధనం దుర్వినియోగం అయిందని అంటే ఈ రాష్ట్రప్రజలు వారి మాటలు ఏవిధంగా నమ్మాలో ఆలోచించాలని కోరుతున్నాను .

ఉ.9.30

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, 'పనికి ఆహారం' పథకంలో మేము మొట్టమొదట నుంచీ చూస్తున్నాము. వారు పనులు చేయలేదు. అనేక జిల్లాలలో మాగ్జిమమ్ కాంగ్రెస్ శాసన సభ్యులు పనిచేసి ఇక్కడకు వచ్చి వేల కోట్ల రూపాయలు తినేసారని మాట్లాడితే ఏ విధంగా వుంటుందో ఆలోచించమని కోరుతున్నాను. రాపూరు నియోజక వర్గంలో పనులు జరగలేదా అని అడుగుతున్నాను. రాపూరు

శాసన సభ్యులు అడిగిన పనులకు శాంక్షన్ ఇచ్చాము. ఇప్పుడు వివేకానంద రెడ్డి గారు మొత్తం తినేసారని అంటే రామనారాయణ రెడ్డిగారు అడిగిన పనులకు ఇచ్చిన శాంక్షన్స్ కూడా తినేసారా అని అడుగుతున్నాను.

సర్వేపల్లి నియోజక వర్గంలో ఎక్కడైనా మిస్‌యూజ్ జరిగి వుంటే, యాక్షన్ తీసుకోమని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలోనే కాదు, ఈ రాష్ట్రం మొత్తం మీద మీరు అడిగారని చేయలేదు, ముఖ్యమంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ పెట్టారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారి చేత ఎంక్వైరీ వేసింది ముఖ్యమంత్రి గారు. విజిలెన్స్ వేసింది ముఖ్యమంత్రిగారు.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : మేడమ్, ఈజ్ ఇట్ రిలవెంట్ ?

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : ఈ రోజు కోట్లాది రూపాయల పనులు చేయించింది ముఖ్యమంత్రి గారు, మీరు కాదు. ప్రభుత్వానికి బాధ్యత వుంది కాబట్టే ఇమ్మీడియట్‌గా ఎంక్వైరీ చేయిస్తున్నాము. ఎక్కడెక్కడో బయట జిల్లాల నుంచి నెల్లూరు మీదుగా వెళ్లే బియ్యానికి సంబంధించి 23 లారీలను నెల్లూరులో సీజ్ చేసాము. అనేక మందిని నెల్లూరులో సస్పెండ్ చేయించాము. ఈ రోజు వరకు నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున రైస్ దుర్వినియోగం జరిగినట్లుగా ఎక్కడా రాలేదు, మీరు క్రియేట్ చేస్తున్నారు. ఒక సంవత్సరంలో 5.00 లక్షల పనులు ఈ రాష్ట్ర చరిత్రలోనే మునుపు ఎన్నడూ జరగని విధంగా జరిగాయి.

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

హౌజ్ సైట్స్ లెవెలింగ్ చేసారు, వీధి వీధినా పనులు చేసారు, అసెట్స్ క్రియేట్ చేసుకున్నారు, పొలాలలోకి రోడ్లు వేసారు, ఇంటర్నల్ రోడ్లు వేసారు. అటువంటి మహత్తర అవకాశం 'పనికి ఆహారం పథకం'లో ప్రజానీకానికి వచ్చింది. అటువంటి దానిని ఈ రోజున జనరలైజ్ చేసి కుంభకోణాలు జరిగాయని అంటున్నారు. ఒకే ఒక ఉదాహరణ, మొత్తం రు.65 కోట్ల పనులు జరిగితే, రు.100 కోట్లు తినేసారని అంటున్నారు. ఈ కాంగ్రెస్ వారి ఆరోపణలు అన్నీ అదే విధంగా వుంటాయి, ప్రతి పని మీదా అదే విధంగా చెబుతున్నారు. ఇంక ఫర్దర్‌గా బియ్యం ఈ రాష్ట్రానికి రాకూడదని వీరి ఉద్దేశ్యం.

( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

నిన్ననే కడప జిల్లాలో చూసాము. కడప జిల్లాలో 12 నియోజక వర్గాలుంటే, ఒక్క పులివెందులలోనే 15,000 చిల్లర వున్నాయి. వారు రాష్ట్రమంతటా తిరిగి రోజూ మాట్లాడారు. ఇంత కంటే అన్యాయం ఏముంటుంది ? నేను ఒకటే చెబుతున్నాను. ఇప్పుడు కూడా నెల్లూరు జిల్లాలో ఏదైనా పనిమీద కంప్లయింట్ ఇవ్వమనండి, మళ్లీ ఎంక్వైరీ చేయిస్తాము కాని ఈ విధమైన ఆరోపణలు చేసి, ఈ రాష్ట్రానికి ఫర్దర్‌గా బియ్యం రాకుండా చేయవద్దని చెబుతున్నాను. డూప్లికేట్ బిల్స్ వారికి ఎక్కడ నుంచి వచ్చాయో ఏదైనా ఇన్‌ఫర్మేషన్ వుంటే చెప్పమనండి, ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకుంటాము, ఒదిలిపెట్టే ప్రసక్తే లేదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మీరు మంత్రులా లేకపోతే ఇంకెవరైనానా అని అడుగుతున్నానో. మేము మొదటి నుంచీ చెబుతున్నాము. మేము వేసిన ప్రశ్న రెవిన్యూ మంత్రి గారిది. ఆయనకు బదులుగా ఇంకొక మంత్రి ఎక్కడ నుంచి వచ్చారు. మేము అశోక్ గజపతి రాజు గారికి మొదటి నుంచీ చెబుతూనే వున్నాము, మీ వెనుక ఆయన్ని కూర్చోబెట్టుకోకండి,

మిమ్మల్ని దాటి ముందుకు వచ్చేస్తాడని. ఆయనకు రెవిన్యూ పోర్ట్‌ఫోలియో ఎప్పుడిచ్చారో మాకు తెలియదు. ఏమిటండీ ఈ అన్యాయం ? ఆయన నియోజక వర్గంలో ఈవాళ్టికి 30,000 మెట్రిక్ టన్నుల బియ్యానికి లెక్కలు తేలలేదు..........

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, నెల్లూరు వాసి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వుంటే, జంగిల్ క్లియరెన్స్ పేరుతో 15 మంది ఇంజనీర్లు సస్పెండ్ అయ్యారు. ఎంక్వైరీకి వెళితే సముద్రంలో పనిచేసినట్లుగా వుంది. అటువంటి చరిత్ర మీకు వుంది. డి.సి.ఎం.ఎస్. ప్రెసిడెంట్‌గా ఇక్కడ వుండే ఒక ఎం.ఎల్.ఎ. వుండేవారు. తడిసిన ధాన్యం పేరుతో మొత్తం ధాన్యం లేకుండా చేసారు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఇంకొకాయన మునిసిపల్ చైర్మన్‌గా వుంటే, ఆ మునిసిపాలిటీ అంతా నాశనం అయిపోయింది.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ఇంతకంటే అన్యాయం వుండదు. క్వశ్చన్ వేసింది మేము. సమాధానంగా రెండు ముక్కలు చెప్పింది రెవిన్యూ మంత్రిగారు. మేము 10 నిమిషాలు మాట్లాడితే 20 నిమిషాల సేపు ఇంకొక మంత్రిగారు సమాధానం చెప్పడమేమిటి ? ఇదే సర్వేపల్లి నియోజక వర్గంలో ఖర్చు పెట్టిన దాంట్లో 30,000 మెట్రిక్ టన్నుల బియ్యానికి ఈ రోజు వరకూ లెక్కలు లేవు. దానికి సంబంధించిన వివరాలు ఇంటర్నెట్‌లో లేవు. రెవిన్యూ మంత్రిగారు నేను ఇంటర్నెట్‌లో చూసి వచ్చానని చెప్పారు. ఆయనని అదే చేతితో ఇంకొక దెబ్బ కొట్టమనండి. ఈరోజు 'ఈనాడు' పేపర్ చూడమనండి. ఏ నాయకుడి ఇంట్లో అయితే బియ్యం అన్‌లోడ్ అయి వున్నాయో, అవి ఫొటోలతోసహా వివరాలను ఇచ్చారు. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. సర్పంచ్ ఇంట్లో దింపారు. ఇదిగో, ఈ ఫొటోలను చూడండి.

( దిన పత్రికలోని ఫొటో ప్రతిని చూపిస్తూ)

ఇది చూడమనండి. స్పెసిఫిక్‌గా చెబితే ఏమైనా చేస్తామని అన్నారు కదా, చెయ్యమనండి. దీనిమీద ఖచ్చితంగా ఒక హౌజ్ కమిటీని వేయమనండి. ఇంకొక మాట మేడమ్, ఆయన సర్వేపల్లి నియోజక వర్గానికి మాత్రం రు.5.50 రేటు చొప్పున బియ్యం వెళ్లాయి, మిగతా ఎం.ఎల్.ఎ.లకు అందరికీ రు.7.50 రేటు చొప్పున ఇచ్చారు. ఇప్పుడు నేను చెబుతున్నది నా స్టేట్‌మెంట్ కాదు, సహచర తెలుగుదేశం ఎం.ఎల్.ఎ.లది. ఎందుకు ఆ వ్యత్యాసాన్ని పాటించారో చెప్పమనండి. మేడమ్, మీరు మా రెస్క్యూకు రండి, దీని మీద హౌజ్ కమిటీ వేయాలని రిక్వస్ట్ చేస్తున్నాము.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఈ ఇస్యూ మీద ....

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సర్, మిమ్మల్ని మోసం చేస్తున్నారు. మేము మీ బాగు కోసమే చెబుతున్నాము.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : మేడమ్, నేను చెప్పింది కూడా విన్న తరువాత, రెండింటికీ కలిపి ముఖ్యమంత్రి గారిని సమాధానం చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ : నేను సిగ్నేటరీస్ కానివారికి ఇవ్వ లేదు. మీరు మంత్రి గారి గురించి చెప్పారు కనుక వారు ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అవకాశం ఇచ్చాను.

డా.జి.చిన్నారెడ్డి : మేడమ్, పనికి ఆహారం పథకంలో జరిగిన అవకతవకల గురించి గత సమావేశాలలో కూడా చ ర్చించుకోవడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో .....

మేడమ్ స్పీకర్ : మీరు నెల్లూరు జిల్లాకు సంబంధించి చెప్పండి. క్వశ్చన్ స్పెసిఫిక్‌గా నెల్లూరు జిల్లాకు సంబంధించి వేసారు. మీరు నెల్లూరు జిల్లా గురించే మాట్లాడండి. మహబూబ్ నగర్ జిల్లా గురించి ఎందుకు మాట్లాడతారు ?

డా. జి.చిన్నారెడ్డి : నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, చాలా పెద్దవ ఎత్తున పనికి ఆహారం పథకంలోఅవకతవకలు జరిగాయి. అందుకని మీరు దీనిమీద ఒక సభా సంఘాన్ని ఏర్పాటు చేయండి, మేము ప్రూవ్ చేస్తాము. నేను నా రెజిగ్‌నేషన్ లెటర్‌ను కూడా మీకు పంపిస్తున్నాను. మీరు సభా సంఘాన్ని వేసాక నేను ప్రూవ్ చేయలేకపోతే నేను నా శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తాను, మీరు యాక్సెప్ట్ చేయండి. నేను అడ్వాన్స్‌గా పంపిస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మీరు సభాసంఘాన్ని వేయాలని కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, మా జిల్లా మంత్రి గారు చెపుతూ, కాంగ్రెస్ శాసనసభస్యల నియోజకవర్గాల్లో కూడా పనులు మంజూరు చేశామని, అక్కడ కూడా జరిగాయని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారిని కోరేదేమంటే మంత్రి గారి నియోజకవర్గమైన సర్వేపల్లి లోనూ, నా నియోజకవర్గమైన రాపూరులోను యింక్వయిరీ జరిపి పుర్తిస్థాయిలో నివేదిక తెప్పించుకోండి. ఏ పార్టీ వారు పనుల్లో తప్పు చేసినా, వారిపైన ఎంతటి శిక్షనైనా తీసుకోండి. మా రెండు నియోజకవర్గాలను శ్యాంపిల్‌గా తీసుకొని ఏ స్థాయి అధికారితోనైనా యింక్వరీ చేయించండి. మా పార్టీ పరంగా మేము తప్పు చేస్తే ఏ శిక్షనైనా భరించడానికి సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి గార్కి తెలియజేస్తున్నాను.

మా జిల్లాలో రూ.5.65 పైసలు కేజీ బియ్యం రేటు పెట్టి, ఒకే నియోజకవర్గంలో అన్ని పనులకు ఇచ్చారు. మిగతా నియోజకవర్గాల్లో మొదటి నెల రూ.5.65 పైసలుగా పెట్టి, తరువాత రూ.7.35 పైసలు పెట్టారు. ఇది మా కాంగ్రెస్ శాసనసభ్యులం అంటున్న విషయం కాదు. మీ తెలుగుదేశం శాసనసభ్యులు కూడా చెపుతున్నదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు నెల్లూరు జిల్లా వచ్చినప్పుడు తెలుగుదేశం శాసనసభ్యులు,మేము కలిసి చెప్పాము. ఈ విషయమ్మై ముఖ్యమంత్రి గారు హౌజ్ కమిటిని నియమించడానికి అంగీకరించాలని కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారు ఏ యింక్వయిరీ చేయించినా, తప్పులు జరిగినట్లు రుజువైతే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నాము.

శ్రీ వి.వేణుగోపాలరెడ్డి :- అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గ్రామాల్లో నిజమైన స్వాతంత్ర్యం ఈ పనికి ఆహారం పథకం ద్వారానే వచ్చింది. గత 50 సంవత్సరాల్లో ఏ గ్రామంలో జరగనటువంటి పనులు ఈ కార్యక్రమం ద్వారా జరిగాయి.

నెల్లూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని గ్రామాల్లోనూ బ్రహ్మాండమైన పనులు చేశారు. దీన్ని రాజకీయం చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. రామనారాయణరెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకి ఏమీ ఒరగబెట్టలేదు. ఈ రోజు పనికి ఆహార పథకంలో అన్యాయం జరిగిందని చెప్పడం చాలా అన్యాయం. రాజకీయ కుట్రగా చేస్తున్నారే తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- మీ ఐదుగురు ఎమ్.ఎల్.ఏ.లు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మర్చిపోయారా? ఇక్కడ ఉంది. ముఖ్యమంత్రి గారు వింటున్నారని మాట మారుస్తున్నారా?

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో 24,551 పనులకు టోటల్ అప్లికేషన్స్ వచ్చాయి. ఇందులో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ 24,551కి ఇచ్చారు. టెక్నికల్ శాంక్షన్స్ 23,626 ఇచ్చారు. అందు వర్క్స్ గ్రౌండ్ అయినవి 23,246, వర్క్స్ కంప్లీటైనవి 21,124, ఫుడ్‌గ్రేన్స్ స్ట్రక్చర్స్ 1,90,600 క్యుమిలేటివ్ ఎక్స్‌పెండీచర్ రూ. 101.49కోట్లు. అందులో డబ్బులు ప్లస్ బియ్యం కలిపిచ్చారు. బియ్యం డిస్ట్రిబ్యూట్ చేసింది 1,76,175.3 మెట్రిక్ టన్నులు. వివేకనందరెడ్డి గారు మీరు ఆలోచించాలి. అబద్ధాలు ఆడినా అతికేట్లు ఉండాలి. వంద కోట్ల రూపాయలు బియ్యంలో అవకతవకలు జరిగాయని అన్నారు.

( 'రాష్ట్రం మొత్తం మీద' అంటూ కాంగ్రెస్ సభ్యులు గట్టిగా అన్నారు )

అదిగో మళ్లీ మాట మారుస్తున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- వెయ్యి కోట్లు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు ఏదైనా మాట్లాడతారు. అందుకని నేను నిన్ననే చెప్పాను. ఎవరైతే అన్ని తప్పులు చేస్తారో, వారే దబాయించి మాట్లాడే పరిస్థితికి వస్తే దానికి సమాధానం ఉండదు. మొన్న 'డ్రౌట్'పై చర్చ వచ్చినప్పుడు చాలా స్పష్టముగా చెప్పాను. పనికి ఆహార పథకంపై మీరు ప్రతి రోజూ మాట్లాడాలని ఒక దురుద్దేశ్యం పెట్టుకొని మాట్లాడుతున్నారు. ప్రజలు నమ్ముతారని అనుకొంటున్నారా? ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో రేపు మీరే చూడబోతున్నారు. దీని వల్ల ఎంత నష్టపోతారో మీరే చూడబోతున్నారు. ప్రతి రోజు శాసనసభలో, బయట, కోర్టుల్లో మాట్లాడడం వంటివి చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బియ్యాన్ని ఇవ్వకుండా చేయాలనే ఏకైక ధ్యేయంతో మీరు ఉన్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రానికి బియ్యం రాకపోతే ఆ బాధ్యత మీరే వహించాల్సి ఉంటుందని నేను స్పష్టంగా చెపుతున్నాను. ఎవర్ని స్పేర్ చేసే పరిస్థితి లేదని చెపుతున్నాను. మీ జిల్లాకి 1,75,125 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇస్తే, వంద కోట్ల రూపాయల విలువైన బియ్యం వెళ్లిపోయిందని అంటే వారికి నేను ఏమి చెప్పాలో అర్థం కాదు. రాపూరు, సర్వేపల్లి నియోజకవర్గాల వారి బ్రేకప్ నా దగ్గర లేదు. మండలాల బ్రేకప్ ఉంది. అక్కడ 15 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇచ్చారు. ఆ విధంగా జిల్లాలో ఇస్తే, దానిని దురుద్దేశ్యంతో రాజకీయం చేయడం మంచిది కాదు. ప్రజల జీవితాలతో, ప్రజల కష్టాలతో మళ్లీ మళ్లీ, అడుకోవడం మంచిది కాదు. తెలుగుదేశం, కాంగ్రెస్, ఎమ్.ఐ.ఎమ్., కమ్యూనిస్ట్, బి.జె.పి., టి.ఆర్.ఎస్. పార్టీల వారు ఎవరైనా స్పెసిఫిక్‌గా వర్క్స్ ఇవ్వండి. నేను నాలుగైదు రోజుల్లో వెరిఫై చేసి రిప్లయి ఇస్తాను. కావాలని రాజకీయం చేస్తే మంచిది కాదు. మరోసారి విజ్ఞప్తి చేసేదేమంటే ఏ

ఎం.ఎల్.ఏ. అయినా స్పెసిఫిక్‌గా చెపితే తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను. ఎక్కడెక్కడ ఇన్‌వెస్టిగేషన్ చేశామో ఆ డీటేల్స్ అన్ని శాసనసభలో పెడతాము. వాటిని బేస్ చేసుకొని చర్చిస్తే నేను సంతోషిస్తాను.

చిన్నారెడ్డి గారు రాజీనామా చేశారని అంటున్నారు. ఎందుకు రాజీనామా చేశారో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ తప్పులు జరగలేదని ఎవరూ చెప్పలేదు. మేము యార్డ్ స్టిక్ పెట్టుకొన్నాము. మేమిచ్చిన రిపోర్టులను ఆధారంగా చేసుకొని మీరు 24గంటలు మాట్లాడుతున్నారు. ఒక్కో గ్రామంలో ఒక్కో ఫిగర్‌ని వెరిఫై చేసి, ఇంత తప్పు జరిగింది, అంత తప్పు జరిగిందని అంటున్నారు. మేమిచ్చిన రిపోర్ట్స్‌ని అటు, ఇటు చేసి మాట్లాడడం సరిగా లేదు. ఆ విధంగా చేయడం కరెక్టు కాదు. ఒక విషయం గుర్తుంచుకోవాలి. నెల్లూరు జిల్లా విషయం చెప్పారు. అక్కడ చూస్తే, 'ఆస్కి' వారు 1794 పనులను వెరిఫై చేయగా అందు 1204 పనుల్లో ఎటువంటి ఇది లేదని చెప్పారు. 591పనుల్లో వేరియస్ ప్రొసీజర్స్‌లోనూ, అడ్మినిస్ట్రేటీవ్ సాంక్షన్స్‌లోనూ ఇర్రెగ్యులారిటీలు జరిగాయని అన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు 129 పనులు వెరిఫై చేయగా అందు 79 పనులు కరెక్ట్ ఉన్నాయని, 50 పనుల్లో కొన్ని మిస్టేక్స్ ఉన్నాయని అన్నారు. 20 మంది ఉద్యోగులను సస్పెండ్ చేశాము. మొత్తం అయిడెంటిఫై చేయగా నలుగుర్ని సస్పెండ్ చేశాము, 16 మందిని కమీషనర్ ఆఫ్ యింక్వయిరీస్‌కి పంపించాము. ఇంత వరకు రెండు కేసుల్ని డిస్‌పోజ్ చేశారు.

ఉ.9.50

సర్పంచులపైన యాక్షను తీసుకోవడం జరిగింది. ఫెయిర్ ప్రైస్ షాప్స్ 28 ఉంటే 28 బుక్ చేశాము. 25 మంది ఆథరైజేషన్స్ క్యాన్సిల్ చేశాము. రైస్ మిల్లర్స్ 5 మంది ఉంటే ఆ 5 మంది మీదా యాక్షన్ తీసుకున్నాము. ఇద్దరిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాము. నేను ఎన్నో సందర్భాలలో చెప్పాను. రాష్ట్రంలో ఈ రోజు చూసినట్లైతే మొత్తం వర్క్స్ 5 లక్షలు. సుమారు 40,427 వర్క్స్‌లో తప్పు పట్టారు . అందులో ప్రొసీజరల్ ఇర్రె గ్యులారిటీస్ ఉన్నాయి. అదేవిధంగా అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్స్ ఉన్నాయి. మిషన్స్ పెట్టుకున్నారు. వేరియస్ ఇర్రెగ్యులారిటీస్‌ను పట్టారు. వాటన్నింటి పైనా యాక్షన్ తీసుకుంటున్నాము. ఆ విధంగా యాక్షన్ తీసుకునే ప్రతి ఒక్కటీ కూడా ఇంటర్నెట్‌లో పెడుతున్నాము. భారత దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున ఇంతవరకూ ఇంటర్నెట్‌లో వర్క్స్ పెట్టినది ఎక్కడా జరగలేదు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే వివిధ వర్క్సను ఇంటర్నెట్‌లో పెట్టడం జరిగింది. ఇంతకంటే ట్రాన్స్‌పరెన్సీ ఏమి కావాలో నాకు అర్థం కావడం లేదు. ఫొటోలతో సహా అందులో పెడుతున్నాము. కావాలంటే చూడండి. అదే విధంగా ఎక్కడెక్కడ ఏమి జరిగాయో, వాటికి సంబంధించినవి ఫొటోలతో సహా బుక్ చేశాము. అవసరం ఐతే నా వద్ద జిల్లాలవారీగా మొత్తం ఇన్ఫర్మేషను ఉంది. మీరు చూసినట్లైతే నెల్లూరులో నంబర్ ఆఫ్ వర్క్స్ అడిషనల్ క్లాస్ రూమ్సులో 379, కాంపౌండ్ వాల్స్ 171, సి.సి. రోడ్స్ 525 , సి.సి. డ్రైన్స్ 259, ఫార్మేషన్ ఆఫ్ రోడ్స్ 48, బస్ షెల్టర్స్ 61 జరిగాయి. ఈ విధంగా మొత్తం మెయిన్టెనెన్స్ ఆఫ్ వర్క్స్ 1300. ప్రతి జిల్లా మాకు ఈ విధమైన ఇన్ఫర్మేషను ఇస్తున్నది. ప్రతి ఒక్క జిల్లా ఫొటోలు కలెక్ట్ చేయమని చెప్పాము. ఆ విధంగా కలెక్ట్ చేసి మొత్తం పెట్టే పరిస్థితికి వస్తున్నాము. ఇంత పెద్ద ఎత్తున ఇన్ఫర్మేషను కలెక్ట్ చేస్తే మీకు రాజకీయం దురుద్దేశ్యం కాకపోతే మరేమిటి? నేను ఎన్ని సార్లు విజ్ఞప్తి చేశాను? రాజశేఖర రెడ్డి గారు మారతారని నాకు ఎంత మాత్రం నమ్మకం లేదు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎప్పుడూ మారరు. ఆయన ఒక్కటే ఆలోచిస్తున్నారు. ఈ రాష్ట్రానికి ఏమైనా బియ్యం వస్తే వాటిని రానీయకుండా చేస్తే , మాకు పనులు కాకపోతే , ఈ రాష్ట్ర ప్రజలు బాధలు పడితే అప్పుడు ఆయనకు రాజకీయ లబ్ధి వస్తుందని అనుకుంటున్నారు. కానీ నేను ఒకటే చెబుతున్నాను. ప్రతిపక్ష నాయకులు మీరు. ప్రతిపక్ష నాయకులుగా కావాలంటే పనులు ఇవ్వండి. ఎక్కడెక్కడ ఇప్పుడు ఇచ్చారో , ఎక్కడ తప్పులు జరిగాయో స్పెసిఫిక్‌గా చెప్పండి. నేను ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని 4,5 రోజులు వెరిఫై చేసి మళ్లీ దీనిని హౌస్‌లో పెడతాను. అప్పుడు దానిపైన చర్చ చేద్దాము. అదే విధంగా అందరినీ ఇవ్వమని అడుగుతున్నాను. అందరు ఇచ్చిన వాటిని వెరిఫై చేస్తాను. ఆ విధంగా స్పెసిఫిక్‌గా వర్క్ చేయండని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ , దయచేసి దీనిని రాజకీయం చేయకండి ,

ఇంకా రాజకీయం చేస్తే రాష్ట్రం నష్ట పోతుంది. ప్రజలు నష్టపోతారు. దయచేసి అర్థం చేసుకోండి, అర్థం చేసుకుని ప్రభుత్వంతో కోపరేట్ చేయవలసిందిగా ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతూ చిన్నారెడ్డి రాజీనామా చేయడానికి సిద్ధపడ్డారు, రాజీనామా పత్రాన్ని స్పీకరు గారికి ఇచ్చారు అనే మాట చెప్పారు. అది వాస్తవం . పనికి ఆహార పథకంలో తప్పులు జరిగాయని పదే పదే చెప్పినా కూడా, పదే పదే చెబుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం )

నేను మనవి చేసేదేమంటే గౌరవ ముఖ్యమంత్రి గారు తప్పులు ఎక్కడ జరిగాయో రాసివ్వండి, ఎంక్వైరీ చేయిస్తామని అంటున్నారు. నేను మిమ్మల్ని కోరేది , నేను తీసుకు వచ్చిన ఇన్ని పేపర్లూ ప్రతి నిత్యం రాష్ట్రవ్యాప్తంగా తప్పు రాస్తున్నాయా?

( అంతరాయం )

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా.

డా. జి. చిన్నా రెడ్డి :- విద్యాధర రావు గారూ నన్ను మాట్లాడనీయండి . తర్వాత మీరు మాట్లాడండి. Let me complete first. You can reply later. గౌరవ ముఖ్య మంత్రి గారు మనవి చేసినట్లుగా మేము రాసివ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అందుకు ఎలాంటి ఇబ్బందీ లేదు. పనికి ఆహార పథకంలో జరిగినటువంటి అనేక విషయాలు పత్రికలలో చాలా పెద్ద ఎత్తున ప్రతి నిత్యం వార్తా పత్రికలలో వస్తున్నాయి. అలా పత్రికలలో వస్తున్న వార్తలు తప్పా? కావాలంటే మీరు ఈ పత్రికా వార్తలపై ఎంక్వైరీ చేయించండి. అనేక విషయాలు గతంలో కూడా రాసి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు నేను ఒక విషయం చెబుతాను. అది తప్పించుకునేందుకు చెప్పడం లేదు. మీరు ఒక సభా సంఘాన్ని వేయండి. మేము ప్రవూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా పత్రం మీకు ఎలాగూ ఇవ్వడం జరిగింది . ఆ ఇచ్చిన రాజీనామా పత్రాన్ని మీరు ఆమోదించవలసిందిగా నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈనాడు మహబూబ్ నగర్, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో పనికి ఆహార పథకం కింద పెద్ద ఎత్తున బియ్యం వచ్చాయి. ఆ బియ్యం దుర్వినియోగం జరిగాయి. వాటిపైన ఎంక్వైరీ చేయవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం )

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, చిన్నా రెడ్డి గారూ ఒక్క నిమిషం ... to save the time of the House.. పదేపదే ముఖ్యమంత్రి గారు ఆన్ రికార్డ్స్ చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో చెప్పినట్లు ఏదైతే పేపర్స్ కోట్ చేస్తున్నాయో ఆ పేపర్స్‌లో కూడా వచ్చింది. ఎక్కడైనా అవకతవకలు జరిగితే స్పెసిఫిక్‌గా మీరు ఇంటర్నెట్‌లో చూసి గానీ, డైరెక్ట్ గా గానీ , మీరు రాసిచ్చిగానీ, లేకపోతే కంప్లైంట్ సెల్స్‌కు గానీ పంపి, ఎంక్వైరీ చేయించండి. మీరు కంప్లైంట్ ఇస్తే ఎంక్వైరీ చేసి we will take action అని చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పటికీ చిన్నారెడ్డి గారు డాక్టర్, హైలీ ఎడ్యుకేటెడ్ పర్సన్. . He is generalising. He again goes on record to say.. పేపర్లో వచ్చాయి. ఆ వచ్చింది చూపి ఇది తప్పా అంటే this itself is an indication that they themselves have no proof and no authentic information. వాళ్ల క్యాడర్ విలేజ్‌లో

ఉన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఉన్నారు. ఏ స్థాయిలో ఐనా సరే ఫలానా జిల్లా, ఫలానా మండలం, ఫలానా గ్రామంలో ఈ తప్పు జరిగిందని , ఇది జరగకుండా బియ్యం తినేశారని చెప్పి చెప్పుకోవడానికి కేడర్ లేదా అని అడుగుతున్నాను. అంతేగానీ .....

( అంతరాయం )

We as Ministers have also gone on record. ప్రభుత్వ పరంగా మేము పట్టుకున్న విషయాలు పేపర్లో వస్తే వాటిని పట్టుకుని మీరు ఇలా చేయడం తప్ప , మీరు వ్యక్తిగతంగా ఫలానా గ్రామంలో, ఫలానా వర్క్ మీద అనీ ఎక్కడైనా అవకతవకలు జరిగాయని చెప్పి మీ అంతట మీరు స్పెసిఫిక్‌గా కంప్లైంట్ ఈ రోజుకు ఇచ్చారా అని అడుగుతున్నాను. మీరు కంప్లైంట్ ఇవ్వకుండా జనరల్ నాలెడ్జ్‌తో డిస్కస్ చేయడం పార్లమెంటరీ ప్రొసీజర్స్‌ను కాలరాయడం, సమయం వృధా చేయడం , చీప్‌గా పబ్లిసిటీ కోసం ఈ ఆరోపణలు చేస్తున్నారు. జిల్లాలో రూ. 65 కోట్ల మొత్తం శాంక్షన్ ఐతే రూ. 100 కోట్లు అవుతుందని ఆనం వివేకానంద రెడ్డి చెబుతున్నారు. మరి ఇది బాధ్యతా రహితమైన స్టేట్‌మెంట్ కాదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రానికి బియ్యం రాకుండా , కేంద్ర సహాయం రాకుండా కేవలం ఒకే ఒక వన్‌పాయింట్ ప్రోగ్రాం కింద ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అలాగే ప్రజల కడుపులు కొట్టడమే వీళ్ల ధ్యేయం తప్ప ఈ కాంగ్రెసు పార్టీకి మరొక ఉద్దేశ్యం ఉందా అని అడుగుతున్నాను. ఇందాక ముఖ్యమంత్రి గారిని సవాలు చేసినా స్పష్టంగా చెప్పారు. Let us all join together. అది ఒక పేద వాడికోసం, ఇక్కడ ఉన్న కరువు కోసం ఈనాడు ప్రధాన మంత్రిపై ఒత్తిడి తెచ్చి 31.50 వేల టన్నుల బియ్యం తెచ్చాము. పేదలకు ఉపయోగపడటం కోసం అందరూ కలసికట్టుగా మనం చేస్తే తప్ప దీనిని విజయవంతం చేయలేము. అందవలసిన వారికి అందాలి. దయచేసి ఎక్కడైనా అవకతవకలు జరిగితే మీరు సహకరించండని చెబితే జిల్లాస్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టుకుని సెల్స్ ఓపెన్ చేసి ఒకటికి పదిసార్లు ఇంటెరిం రిలీఫ్ పెట్టకపోతే కలెక్టర్స్‌ను మందలించి వివరంగా వీడియో కాన్ఫరెన్స్‌లో మీకు అవకాశం ఇస్తే ఏనాడు మీరు పాల్గొన్నారు? ఏనాడు ఇంట్రస్ట్ తీసుకున్నారు? అలా ఇంట్రస్ట్ తీసుకోకుండా కేవలం రాజకీయ లబ్ధికోసం , రాజకీయ పబ్లిసిటి కోసం రాష్ట్రానికి తీరని ద్రోహం జరగడం కోసం మీరు పదేపదే ఆరోపణలు చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా మీరు ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇప్పటికైనా కాంగ్రెసు పార్టీ వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. For heaven's sake, let us not waste the valuable time of the House. Le us not harm the interests of the State. Please come up with specific allegations. We are prepared to take necessary action.

ఉ.10.00

I am quoting page 918 of Kaul and Shakdher. "A member has to be careful while making an allegation. He has to satisfy himself that the source is reliable and the allegation is based on facts." గౌరవసభ్యులు రామనారాయణరెడ్డిగారు డూప్లికేటు కూపున్సు ప్రింటు అయ్యాయని అన్నారు. If he has proof, why has he not given a police complaint to bring the culprits to book? He could have given a complaint. He has not revealed the source of information. He, as a responsible legislator, has not gone to the police station and filed a complaint to bring the culprits to book. That shows that he is an accessory to the incident. "He (a member) has to satisfy himself that the source is reliable and allegation is based on facts. In efect he is required to make a prima facie investigation into the matter before he writes to the Speaker or the Minister and more so before he speaks in the House. A notice relating to an allegation based on newspaper reports is not allowed unless the member tabling it gives the Speaker substantial proof that the allegation has some factual basis." ఇంత క్లియర్‌గా కౌల్ అండ్ షక్దర్‌లో పార్లమెంటరీ ప్రాక్టిసెస్ వుంటే పదే పదే సార్లుచెప్పినా the interests of the State and the interests of the people-- ఇది అంతా డ్యామేజ్ చేయడానికి పేద ప్రజల పొట్టకొట్టడానికి కంకణం కట్టుకొని వ్యవహరిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని నేను అడుగుతున్నాను. ఇప్పటికైనాసరే మీ ఉనికి మార్చుకోండి, మీ పద్ధతి మార్చుకొండని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ కౌల్ అండ్ పెడ్డర్ కోట్ చేశారు. ఇన్ఫర్మేషన్ ఉన్నప్పుడు పోలీసు రిపోర్టు ఎందుకు ఇవ్వలేదని అడిగారు. ఈ సందర్భంగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ఇద్దరికి సవినయంగా వివరించేది ఏమంటే ఇవి అన్ని కూడా జిరాక్సులు తీసి దీనితోటి రిప్రజంటేషన్ పెట్టి జిల్లా కలెక్టరుకు ఇవ్వడం జరిగింది. ఇచ్చి మూడు మాసాలు అయినా ఇంతవరకు ఎలాంటి చర్యలు జిల్లాలో తీసుకోలేదు.

(ప్రతిపక్ష సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

ఈ పరిస్థితులలో ఇవి అన్నీ తీసుకొచ్చి ఇక్కడ సభలో పెట్టడం జరిగింది. ఈ నాడు కావాలంటే వీటి అన్నిటిని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నాను, ఎంక్వైరీ చేయించండి. దీనిలో ఎవరు తప్పు చేసినా వాళ్ల మీద చర్య తీసుకోవలసింది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తరువాత మంత్రిగారు చెబుతూ మా అందరి మీద ఎలిగేషన్సు చేశామని అన్నారు. నా స్పీచ్ మొత్తం రికార్డు తీసి చూడండి. మంత్రిగారి నియోజకవర్గంలో జరిగినటువంటి లోటుపాట్లు మీద పత్రిల్లో ప్రకటనలు వచ్చాయి. ఈ మాసంలో 15వ తారీఖున కూడా వచ్చాయి చెప్పి నేను మీద గ్గర చెప్పాను కాని మంత్రిగారు చేశారనో, మంత్రిగారు తినేశారని నేను చెప్పలేదు. నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారి నియోజకవర్గం గురించి చెప్పడం జరిగింది. అయితే దానికి మంత్రిగారు పర్శనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోడానికి అడిగారో, మీరు సమయం ఇస్తే వారు చెప్పారు. నేను చెప్పినటువంటి దాంట్లో నా స్పీచ్ చూడండి, నేను ఎక్కడ కూడ వ్యక్తిగతంగా ఎలిగేషన్ పెట్టినటువంటి పరిస్థితి లేదు. రాపూర్ నియోజక వర్గం, కాంగ్రెస్ ఎం.ఎల్.ఎల నియోజకవర్గాల గురించి చెప్పారు, ముఖ్యమంత్రిగారు ఆ సమయంలో లేరు. తరువాత ముఖ్యమంత్రిగారు వచ్చారు. నేను తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరాను, సర్వేపల్లి, రాపూర్ నియోజకవర్గాలలో జరిగిన పనుల మీద ఎంక్వైరీ చేయించండి, లేదా హౌస్ కమిటి వేయించండి. రాష్ట్ర ం మొత్తం ఎంక్వైరీ చేయించండి. స్పెసిఫిక్‌గా నెల్లూరు జిల్లాకు సంబంధించి ఎంక్వైరీ చేయించండి, ఎవరు తప్పు చేసినా, అది మా పార్టీ కావచ్చు లేకుంటే నేను కావచ్చు, మీ మంత్రిగారు కావచ్చు, ఎవరు తప్పు చేసివుంటే వాళ్లను మీరు శిక్షిస్తే దానికి మీకు క్లీన్‌చీట్ ఇస్తున్నాము. మీరు ఏ శిక్ష విధించినా మేము కూడా సంసిద్ధంగా ఉన్నాము. ఈ విధంగా మా నియోజకవర్గం పూర్తిగా ఎంక్వైరీ చేయించండి నేను స్పెసిఫిక్‌గా అంటే ఇంటర్‌నెట్‌లో పెట్టామని అంటున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను ఇంటర్‌నెట్ గ్రామాల్లో ఎంతమంది ఈ నాడు చూసే పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ ఉన్నటువంటి 294 ఎం.ఎల్.ఎలలో ఇంటర్‌నెట్ ఎంతమంది చూస్తున్నారు, ఒకసారి మీరు అర్థం చేసుకోండి.ప్రతి గ్రామంలో మన దగ్గర లిస్టులు ఉన్నాయి.

మేడమ్ స్పీకర్: మినిష్టర్ ఫర్ రెవెన్యూ,

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: కూర్చొండి, రాజశేఖరరెడ్డిగారు,

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పనికి ఆహారం పథకానికి సంబంధించిన పనులు అన్ని ఇంటర్‌నెట్‌లో పెట్టామన్నారు. I am quoting Andhra Jyothi dated 13th. ఇది పరిస్థితి అని ఐ.టి.ఆశలు అడియాశలు అని హెడింగ్. క్రింద వచ్చింది పనికి ఆహారం పథకం వివరాలు జిల్లాల వారిగా వెబ్‌సైట్‌లో ఉంచుతామని ముఖ్యమంత్రిగారు సెట్ హామీ. మామూలు హామీ కాదు సెట్ హామీ, వాస్తవ పరిస్థితి ఏమంటే వెబ్‌సైట్‌లో ఎక్కడ వివరాలు కనిపించవు అనేది వాస్తవం పరిస్థితి. అది వారు చూడరా? ఇంటర్‌నెట్‌లో ఎంతమంది ఈ శాసన సభలో శాసన

సభ్యులు చూస్తున్నారు. ఇంటర్‌నెట్ అవసరం లేదండి. ఈ లిస్టులు అన్ని ఏ ఏ గ్రామాల్లో పనులు జరిగాయో ఆ గ్రామల్లో పంచాయితీ బోర్డు ఆఫీసులో ఉన్నాయి. ప్రతి పంచాయితీ బోర్డు ఆఫీస్ దగ్గర ఏ, ఏ పనులు జరిగాయోఒక బోర్డు వేయించగల్గుతారా ? కనీసం ఆ గ్రామస్థులకు ఆ పనులు భూమి పైన ఉన్నాయా లేక ఆకాశంలో ఉన్నాయా అనేది తెలుస్తుంది.

(అంతరాయం)

స్పెసిఫిక్‌గా చెప్పమంట్టున్నారు, గవర్నమెంటు మీది, చేతనైతే ఎంక్వైరీ చేయించుకోండి, చేతకాకపోతే మూసుకోండి. మాటి, మాటికి మాట్లాడడానికి మీకు సిగ్గులేదు, తప్పు ఏమైనా జరిగితే ఎంక్వైరీ చేసుకోండి అయ్యా అని ఎన్నిసార్లు చెప్పాలి. పత్రికల్లో వచ్చిన వార్తలు కనిపించకపోయినా ఇక్కడ సపోర్టు చేసే బిజెపి పార్టీ వాళ్లు నిజనిర్దారణ కమిటి డిమాండ్ '' పనికి బియ్యం స్వాహా సంఘటనకు నైతిక బాధ్యతగా మంత్రి నాగం రాజినామా చేయాలి'' పెద్దకొత్తపల్లి మండలంలో మరికల్లులో పనికి ఆహారం పథకం క్రింద మంజూరు అయిన సిమెంటు రోడ్డు వేయకుండా 16 లక్షలరూపాయల విలువగల్గిన పని. ఈ గ్రామానికి స్పెసిఫిక్‌గా నేను, మహాబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మా శాసన సభ్యులం అందరం కూడా వెళ్లాము. సిమెంటు రోడ్డు పని అయినట్లు రికార్సులో వుంది, మామూలు పని కాదు, ఒక్క బస్తా సిమెంటు వాడబడలేదు. సిమెంటు రోడ్డు అయితే భూమి మీద కనబడడం లేదు, ఆకాశంలో కనబడుతుందేమో? పని ఏమో అయిపోయింది, రికార్డులో చూపించారు. 16 లక్షల రూపాయల విలువగల్గిగ బియ్యం మాత్రం అయిపోయాయి. మేము అడగడం లేదు జిల్లా బిజెపి అనుమతితో పోయిన నిజనిర్దారణ కమిటి .
ఉ.10.10

భారతీయ జనతాపార్టీ నిజనిర్థారణ కమిటి వెళ్లింది. వీళ్లు అడిగినా మీకు కనపడటంలేదు. పేపర్లలో పుంఖానుపుంఖాలుగా కంప్లైంట్స్ వచ్చినా మీకు కనపడటంలేదు. ఆయా జిల్లాల్లో మేము ఇచ్చిన కంప్లైంట్స్ మీకు కనపడటంలేదు. సోనియాగాంధీగారు మాట్లాడుతూ పనికి ఆహారపథకంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ బియ్యం ఇవ్వటం తప్పు అన్ని ఎక్కడా అనలేదు, దేశంలో పేదరికం ఎక్కడ ఉన్నా ఒక్కటేనని, కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలపట్ల డిస్క్రిమినేషన్ చూపకూడదని, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినట్లుగానే మిగిలిన రాష్ట్రాలకు కూడా ఇవ్వాలని అంటే ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ బియ్యం రాకుండా విపరీతంగా అడ్డంపడుతున్నారని చెప్పటం పేపర్లలో వచ్చింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో, బయట, మీపార్టీ మీటింగ్స్‌లో మాట్లాడారు. ఎన్ని రకాలుగా డిస్టార్ట్ చేయాలో అన్ని రకాలుగా డిస్టార్ట్ చేశారు. తమ పరపతి కేంద్రంలో కూడా దిగజారిపోయింది. తమ లెవెల్ 2 నుండి 10కి పడిపోయింది. ఈసారి తమరు కేంద్రాన్ని అడిగినన్ని బియ్యం రావనే అనుమానం మాకంటే మీకే ఎక్కువగా ఉన్నది. బియ్యం రాకపోతే మమ్మల్ని టార్గెట్‌గా చూపించాలని అనుకుంటున్నారు. మీవరకు మీరు మీ పార్టీ మీటింగ్స్‌లో, కేబినెట్ మీటింగ్స్‌లో 15% నుండి 20% వరకు ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని ఖచ్చితంగా ఒప్పుకున్నారా, లేదా? రూ.3,600 కోట్లు విలువైన పని ఇది. 20% ఇర్రెగ్యులారిటీస్ అంటే రూ.720 కోట్లు. ఇంతమేరకు ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని మీరే ఒప్పుకుంటున్నారు. ఒక హౌస్ కమిటి వేయండి. రాష్ట్రంలో జరిగిన ప్రతి వర్క్‌ను పరిశీలించి 30% ఇర్రెగ్యులారిటీస్ జరిగినట్లు చూపిస్తాము. కనీసం రూ.1000 కోట్లు ఇర్రెగ్యులారిటీస్ జరిగినట్లు చూపిస్తాము. రూ.1000 కోట్లలో ఒక కోటి రూపాయలు తక్కువ చూపించినా ఏ ఛాలెంజ్‌కు అయినా మేము సిద్ధమే. ఒక హౌస్ కమిటి వేయండి. ఇంత పెద్దయెత్తున ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి కాబట్టి చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాము. ఈ కార్యక్రమం చేయటానికి మీరు ఎందుకు మాటమాటకీ వెనక్కుపోతున్నారు. ఆరు మాసాలక్రిందట ఇదే అసెంబ్లీలో చెప్పాము. ఎంక్వయిరీ చేయటానికి ఒక్క రోజు చాలు. ప్రతి జిల్లాలో ఎఫ్.సి.ఐ.కు విపరీతంగా రీసైకిల్ జరుగుతున్నాయి, ఇతర రాష్ట్రాలకు విపరీతంగా తోలుతున్నారు, లారీలకు లారీలు పోతున్నాయి. ఒక పర్టిక్యులర్ రైస్ మిల్లు అఫిషిల్‌గా చేసిన వ్యాపారంగురించి మాట్లాడుతున్నాను, అన్‌అఫిషియల్‌గా కాదు. నంబర్.2గా చేసిన వ్యాపారంగురించి మాట్లాడటంలేదు. వారి మిల్లుల్లో కనీసం కరెంట్ ఖర్చు అయినదా, లేదా అనేది ఆయా జిల్లాలకు సంబంధించిన జాయింట్ కలెక్టర్లతో వెరిఫై చేయిస్తే 24 గంటలలో ఏమేరకు అవకతవకలు జరిగాయనేది చాలావరకు తెలుస్తుందంటే అది వారు

పట్టించుకోరు, కావాలనే పట్టించుకోరు. దొంగకు తేలు కుడితే అరుస్తాడా? అరవలేడు, మాట్లాడలేడు, అబ్బ అని కూడా అనలేడు.

ఇది హైటెక్ ప్రభుత్వం. మేము చిన్నప్పటినుండి చాలా రైస్ మిల్స్ చూస్తున్నాము. ఎక్కడైనా రైస్ మిల్స్‌లో వరిధాన్యంనుండి బియ్యం వస్తాయి. కాని ఈ హైటెక్ గవర్నమెంట్‌లో పోలీస్‌స్టేషన్లలో బియ్యం వరిధాన్యమౌతోంది. ఇది అన్యాయం, మంత్రిగారి హస్తం ఉందని రిపోర్ట్‌లు వచ్చినా సుబ్బారాయుడుగారి మీద ఏవిధమైన చర్యా ఉండదు. కె.ఇ. ప్రభాకర్‌మీద ఎలిగేషన్స్, బియ్యంరెడ్డిగారిమీద అయితే చెప్పాల్సిన పనిలేదు. లారీలకు లారీలు, రోజుకొక లారీ అట. బీహార్‌లో గడ్డి స్కామ్‌లో కేవలం రూ.100 కోట్లు తిన్నారని ఎంతెంతో పెద్దవారిని, ముఖ్యమంత్రిగారిని, మంత్రులను ఎక్కడకు పంపించారో మీకు తెలుసు. రూ.100 కోట్లకే అంత జరిగితే రూ.1000 కోట్లకు న్యాయంగా ఎంత జరగాలి? ఒక హౌస్ కమిటి వేయండని సవినయంగా అడుగుతున్నాను. రూ.1000 కోట్లకు తక్కువకాకుండా ఇర్రెగ్యులారిటీస్ చూపించకపోతే ఎటువంటి శిక్షకు అయినా మేము సిద్ధమే. కనీసం ఈ హౌస్ కమిటీవల్లనైనా ఇకముందు జరగబోయే పనులు చక్కగా జరుగుతాయి.

పేదల అన్నార్తి తీర్చటం కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చిన బియ్యం దోపిడీదారుల చేతులలోకి పోకుండా ఉంటుంది. దోపిడీదారులని వారిని అనటంలేదు, ఎవరైనా సరే, హౌస్ కమిటి వేస్తే నూటికి నూరుపాళ్లు నిజం నిర్ధారణ జరిగితే ఈ రాష్ట్రానికి మంచి జరుగుతుంది. ఈ పథకం బాగా జరగాలనే ఒక మంచి ఉద్దేశ్యం మాది. ఎంత ఎక్కువ బియ్యం వచ్చినా అంత బియ్యం పేదలకు, అన్నార్తులకు చేరాలనే ఒకే ఒక సదుద్దేశ్యంతో తప్ప మాకేవిధమైన దురుద్దేశ్యం లేదు. దోపిడీదారులకు అవకాశం ఇవ్వకుండా తప్పనిసరిగా ఒక హౌస్ కమిటి వేయండి. ఈ హౌస్ కమిటీలో ఋజువు చేస్తాము, ఋజువు చేయకపోతే ఎటువంటి ఛాలెంజ్‌కు అయినా సిద్ధమేనని తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి: గౌరవనీయులైన రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ నా కాన్‌స్టిట్యుయెన్సీలోని మరికల్ అనే గ్రామంలో ఒక వర్క్‌లో అవకతవకలు జరిగాయని, నాదేదో బాధ్యత ఉందని చెప్పారు. వారికి నేను మనవిచేసేదేమంటే ఆ వర్క్ నేను చేసింది కాదు. డిపార్ట్‌మెంట ల్‌గా ఆర్ అండ్ బి వారు, కలెక్టర్‌గారు శాంక్షన్ చేశారు. ఆ గ్రామంలో సర్పంచ్, ఎమ్.పి.టి.సి.లు కాంగ్రెస్‌వారే. అక్కడ వర్క్ చేసినవారు నా కాన్‌స్టిట్యుయెన్సీకి సంబంధించినవారు కాదు. ఆ వర్క్ మెటీరియల్ కలెక్ట్ చేశారు. డిపార్ట్‌మెంట్‌వారు సిమెంట్ ఇవ్వటంలో జాప్యం చేయటం జరిగింది. దానితో మెటీరియల్ అక్కడనుండి తీసుకుపోయారని చెప్పారు. దాంట్లో ఇ.ఇ., డెప్యూటి ఇ.ఇ., ఎ.ఇ.ల ప్రమేయం ఉంది. డెప్యూటి ఇ.ఇ., ఎ.ఇ.లను వెంటనే సస్పెండ్ చేశాము. విచారణ చేస్తున్నాము. మేమెన్నడూ వెనక్కుపోలేదు, ఏ చర్య తీసుకోవటానికైనా సిద్ధంగా ఉన్నాము. నేను జిల్లాలో మీటింగ్స్ పెట్టాము. కాంగ్రెస్‌పార్టీ వారు కూడా వచ్చి మాట్లాడారు. ఏవైనా అవకతవకలు జరిగితే మా దృష్టికి తీసుకురమ్మని చెప్పాము. ఇప్పటివరకు ఒక్కటికూడా వ్రాతపూర్వకంగా మా దృష్టికి తీసుకురాలేదు. ఎన్నడూ తీసుకోకుండా మేము పోలేదు.

పెద్దలు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ బియ్యంరెడ్డి అంటున్నారు. ఇదే హౌస్‌లో జరిగిన ఇన్సిడెంట్ ఒకటి మొన్న పేపర్లో చదివాము. మా పల్లె రఘునాథరెడ్డిగారిని 'ఏమయ్యా' అని దబాయించి భయపెట్టారు. ఎవరు? ఆవిధంగా చేసింది ప్రతిపక్ష నాయకుడు అధ్యక్షా. ఎంతమందో ప్రతిపక్ష నాయకులను చూశాము. మొట్టమొదటిసారిగా వెల్‌లోకి వచ్చిన ప్రతిపక్ష నాయకులు వీరే. వారే డెప్యూటి స్పీకర్‌ను భయపెట్టారు. ఇప్పుడే మాట్లాడారు, రెండు నిమిషాల క్రిందే మాట్లాడారు, చేతనైతే చేసుకోండని అంటున్నారు. అంటే ప్రభుత్వం చేతకాకుండా ఉందా అధ్యక్షా? ఈ ప్రతిపక్ష నాయకుడిని చూసి భయపడుతున్నామా అధ్యక్షా? వారి సంస్కృతి తెలియంది కాదు. బాంబులు వేసే సంస్కృతి, ఫ్యాక్షన్ చేసే సంస్కృతి , ఈవిధంగా గూండాయిజం చేసే సంస్కృతి, రౌడీయిజం చేసే సంస్కృతి. నిన్ను బాంబురెడ్డి అని పిలవాలా? గూండారెడ్డి అని పిలవాలా? ఫ్యాక్షన్‌రెడ్డి అని పిలవాలా? రౌడీరెడ్డి అని పిలవాలా? ఏమని పిలవాలో అది నీకే వదిలిపెడుతున్నాను. ఏ ఒక్క

వర్క్‌లోగాని, ఏ అవినీతిలోగాని నా ప్రమేయం ఉంటే ఏ శిక్షకు అయినా నేను సిద్ధమే. ఈయన చేతనైతే చేసుకోండని అంటారా? ఈనాడు నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నాను. నాకు చేతనౌతుంది. నీ కాన్‌స్టిట్యుయెన్సీలో ఎన్నెన్ని ఇర్రెగ్యులారిటీస్ జరిగాయో నాకు నేను విచారిస్తాను. నేను వాటిపై చర్య తీసుకుంటాను. నేను వెనక్కుపోను, నీకేమీ భయపడను. నీ జిల్లాపరిషత్ డి.డి.ఆర్.సి. ఛైర్మన్‌కు కూడా చెప్పాను. నువ్వు ఆనాడు డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో భయపెట్టించినా చెప్పాను. నేను భయపడను, నా వెంట్రుక తీసి అక్కడ పెట్టాను. అది మాత్రం గుర్తుపెట్టుకో.

ఉ.10.20

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్) : మేడమ్ స్పీకర్, గౌ. ప్రతిపక్ష నాయకులుశ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారుమాట్లాడుతూ బి.జె.పి.గురించి ప్రస్తావించారు. వాస్తవంగా రాష్ట్రంలోని ప్రజలు కరువుతో అలమటిస్తున్న విషయాన్ని, ఆ కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం యొక్క విజ్ఞప్తి మేరకు, రాష్ట్రానికి సంబంధించిన కేంద్రమంత్రుల చొరవమేరకు మరియు అప్పుడు కేంద్ర మంత్రిగాను, ఇప్పుడు బి.జె.పి. జాతీయాధ్యక్షుడిగా ఉన్న వెంకయ్యనాయుడుగారి చొరవమేరకు రాష్ట్రానికి 31.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాచేయటం జరిగింది. రూ.3,600 కోట్ల విలువగల ఈ బియ్యం సరఫరాలో అక్కడక్కడా అవినీతి జరిగిందని బి.జె.పి. ఫిర్యాదుచేసి వాటిని సరిదిద్దమని కోరటం జరిగింది. ఆ బియ్యాన్ని అర్హులైన పేద ప్రజలకు సరఫరా చేయాలని కూడా విజ్ఞప్తిచేయటం జరిగింది. కాని కాంగ్రెస్‌పార్టీవారు రాష్ట్రానికి పెద్దయెత్తున అందుతున్న సహాయాన్ని చూసి ఓర్వలేక కాని ఇక్కడ, కేంద్రంలోనూ పెద్దయెత్తున దుష్ప్రచారంచేసి ఆ బియ్యాన్ని రాకుండా అడ్డుకోవటం జరుగుతోంది. సోనియాగాంధీ సైతం కాంగ్రెస్ ముఖ్యమంత్రులను ప్రేరేపించి కాంగ్రెస్ ముఖ్యమంత్రులపట్ల, కాంగ్రెస్ రాష్ట్రాల పట్ల వివక్షత చూపిస్తున్నారని, వారిని విస్మరిస్తున్నారని ప్రధానమంత్రి ఇంటిముందు ధర్నాచేసేంతవరకు తీసుకెళ్లారు. కాని బి.జె.పి. ఈ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని ఈ రాష్ట్ర ప్రభుత్వం కోరినమేరకు అదనంగా బియ్యాన్ని సరఫరా చేయాలని బి.జె.పి. శాసనసభ్యులు ప్రధానమంత్రి ఇంటికివెళ్లి విజ్ఞప్తిచేయటం జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుఅటువంటి సహాయం చేయాలని ఏనాడైనా ప్రధానమంత్రి ఇంటికెళ్లి అటువంటి విన్నపాలు చేయకుండా చేశారా అని ప్రశ్నిస్తున్నాను. అటువంటి ప్రయత్నాలు చేయకుండా ఈనాడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. రాష్ట్ర బి.జె.పి. ఎన్.డి.ఎ ప్రభుత్వంద్వారా రాష్ట్రానికి అదనం గా బియ్యం సరఫరాచేయటానికి కట్టుబడి ఉంది. మేము ప్రధానమంత్రి ఇంటికెళ్లి అదనపు బియ్యాన్ని కేటాయించవలసినదిగా ప్రధానమంత్రిని కోరటం జరిగింది. రేపు రాబోయే బియ్యం పంపిణీలో ఎటువంటి అవినీతి, అక్రమాలు జరగకుండా అర్హులైన పేద కూలీప్రజలకు ఆ బియ్యం చేరేట్లు చర్యలు తీసుకోవలసినదిగాకూడా బి.జె.పి. కోరుతున్నది. కాని కాంగ్రెస్‌వారు ఆ బియ్యం రాకుండా అడ్డుకుని పేదప్రజల పొట్టకొట్టే ప్రయత్నం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదు. దానిని ప్రజలు ఏనాడూ హర్షించరని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అన్ని వివరాలు ఇంటర్‌నెట్‌లో పెట్టటం జరిగిందని ఇంతకుముందే చెప్పాను. ఇప్పుడు కూడా లేటెస్ట్‌గా 10.03 నిమిషాలకు ఇంటర్‌నెట్‌లో డౌన్‌లోడ్‌చేసి ఇన్ఫర్మేషన్ తీసుకువచ్చారు. నిన్న 10.30 గంటలకు ఉన్న ఇన్ఫర్మేషన్ ప్రకారం యాజ్ ఇటీజ్‌గా 5,29,307 వర్క్సుకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తే 5,84,298 వర్క్సు కు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వగా అందులో 5,79,527 వర్క్సు గ్రౌండ్ చేయటం జరిగింది. అందులో కంప్లీట్ అయినవి 5,12,877. రైస్ ఎలాట్ చేసినవి 31,50,000 మెట్రిక్ టన్నులు. అందులో డిస్ట్రిబ్యూట్ చేసింది 29,77,596 మెట్రిక్ టన్నులు. అందులో ఇంకా 1,72,404 మెట్రిక్ టన్నుల బ్యాలెన్స్ ఉన్నది. ఇంతకుముందే చిన్నారెడ్డిగారు పేపర్లలో రకరకాలుగా వచ్చిందని చెప్పారు. పేపర్లో వచ్చిన వార్తల ఆధారంగా 10% రాండమ్‌చెక్ చేయించాము. వాటి ఫైండింగ్స్ కూడా ఇచ్చాము. ఎంప్లాయీస్‌పై 441 కేసులు పెట్టాము. 145 మందిని సస్పెండ్ చేయటం జరిగింది. 182 కేసులను కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్‌కు రిఫర్ చేయటం జరిగింది. అందులో డిస్పోజ్ చేసినవి 72. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు 46 మందిపై కేసులు బుక్‌చేశారు. ఒక జడ్.పి.టి.సి., నలుగురు ఎమ్.పి.టి.సి.లు, ముగ్గురు ఎమ్.పి.పి.లపై కేసులు పెట్టటం జరిగింది. 289 ఫెయిర్ ప్రైస్ షాపులను సస్పెండ్‌చేయటం జరిగింది.

255 షాపులకు ఆథరైజేషన్ కేన్సిల్ చేయటం జరిగింది. మొత్తం 86 రైస్ మిల్లులుంటే 78 మిల్లులను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. 59మిల్లులపై క్రిమినల్ కేసులు పెట్టటం జరిగింది. పొలిటికల్ పార్టీస్ చాలాసార్లు జరిపాము. ఫిర్యాదులపై కమిషనర్ఆఫ్ ఎంక్వయిరీస్ డిపార్ట్‌మెంట్‌లవారీగా ఎంక్వయిరీ చేస్తున్నారు. 18మంది ఎమ్.పి.డి.ఒ.లపైన, 8 ఎమ్.ఎల్.ఎ.పాయింట్స్‌పై , ఆరుగురు ఎమ్.ఆర్.ఐ. / వి.డి.ఓలపైన , ఎ.ఇ. మరియు ఫారెస్ట్ ఎంప్లాయీస్‌పైన 117కేసులు , ఎ.ఇ. డి.ఇ.ఇ. అండ్ ఇ.ఇ.లపై 36 కేసులు పెట్టడం జరిగింది. ఈవిధంగా టోటల్ ఎంప్లాయీస్ 185 మంది ఉన్నారు. కేసులు 138 ఉన్నాయి. కేసెస్ డిస్పోజ్డ్ 71. ఈవిధంగా చాలా క్లియర్‌కట్ డేటా అంతా పెట్టాము. పంచాయితీరాజ్‌కు సంబంధించిన మొత్తం 1848 కేసుల్లో మస్టర్ రోల్స్ నాట్ మెయింటైన్డ్ 164లో 152 ఎస్.ఇ.కి పంపించాము.మెషర్‌మెంట్స్ నాట్ రికార్డెడ్ 284, ఎక్సెస్ మెషర్డ్ 88, ఎక్సెస్ పేమెంట్ మేడ్ 303, యూసేజ్ ఆఫ్ మెషినరీ, 742, సబ్‌స్టాండర్డ్ వర్క్స్ 30, అదర్ ఇర్రెగ్యులారిటీస్‌కమిటెడ్ 184. ఈవిధంగా చాలా స్పష్టంగా అన్ని వివరాలను ఇంటర్‌నెట్‌లో పెట్టడం జరిగింది. కాని వారు పేపర్లలో చాలా నెగటివ్ ఆర్టికల్స్ వస్తున్నాయని చెబుతున్నారు.నిన్న రంగారెడ్డి జిల్లాలో చాలా బ్యూటిఫుల్‌గా వర్క్ చేస్తున్నారని వచ్చింది. అన్నంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతున్నదని వచ్చింది. అటూ వస్తున్నాయి, ఇటూ వస్తున్నాయి. బియ్యంతో బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగిందని వ్రాశారు. నేను నెగెటివ్‌గా వచ్చిన ఆర్టికిల్స్ అన్నింటినీ వెరిఫై చేయించి యాక్షన్ తీసుకోమంటున్నాను. పేపర్లలో వచ్చిన వాటి ఆధారంగా 10% ర్యాండమ్ చెక్‌చేయించి వాటికి సంబంధించిన రిపోర్ట్స్ అన్నీ మీకు పంపిస్తాను. అవసరం అయితే ఇంకా 5% చేయమంటాను. రాజీవ్‌గాంధీగారు ప్రధానిగా ఉన్నప్పుడు కలెక్టర్స్ కాన్ఫరెన్స్ సందర్భంలో 20% మాత్రమే ప్రజలకు చేరుతుందని అన్నారు. అంటే మిగిలిన 80% అవినీతి జరిగిందనా? ఈ రోజు 65 కోట్ల రూపాయల బియ్యం అయిదే వంద కోట్లని మాట్లాడుతున్నారు. దీనిని బట్టే మీమాటల్లో ఎంత సత్యముందో తెలిసిపోతుంది. ప్రతి చిన్న విషయాన్నిజనరలైజ్ చేసి మాట్లాడుతూ భూతద్దంలో చూస్తున్నారు. లక్ష్మణ్‌గారు చెప్పింది నూటికి నూరు శాతం కరెక్ట్.మీరు ఈ బియ్యం రాకుండా అడ్డుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డిగారు మాట్లాడుతూ ఇంటర్‌నెట్ యాక్సెస్ ఎంతమందికి ఉందని అడుగుతూ జన్మభూమిలో బోర్డ్స్ పెట్టించమని అడిగారు. వారు కోరినవిధంగా30 రోజుల లోపల జన్మభూమిలో బోర్డులు పెట్టమటాను. వచ్చే జన్మభూమినాటికి ఆ పనులకు సంబంధించిన వివరాలన్నింటినీ బోర్డ్స్ రూపంలో పెట్టించటానికి చర్యలు తీసుకుంటాము. వారు సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అవకతవకలగురించి ఎంక్వయిరీ చేయించమన్నారు. సర్వేపల్లి అవకతవకలగురించి రామనారాయణరెడ్డిగారు, వారి నియోజకవర్గానికి సంబంధించిన అవకతవకల వివరాలు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిగారు ఇచ్చినట్లయితే వాటిని ఎంక్వయిరీ చేయిస్తాము. అందరు సభ్యులు కూడా ఎక్కడెక్కడ ఎటువంటి ఫిర్యాదులు చేస్తే వాటిపై యాక్షన్ తీసుకుంటాము. ఫిర్యాదుల ఆధారంగా 10% రాండమ్ చెక్‌చేయించటానికి ఆదేశాలు ఇవ్వటం జరిగింది. అవసరమైతే ఇంకా 5 శాతం అదనంగా చేయటుంటాము. కాబట్టి నియోజకవర్గాలవారీగా చెకప్ చేయించటానికి వీలుపడదని తెలియచేస్తున్నాను. సభ్యులందరూ స్పెసిఫిక్‌గా చెప్పినవాటిగురించి ఎంక్వయిరీ చేయిస్తాము. వాటిగురించి సభలో కూడా చర్చిద్దాము. ఈ రోజున దీనిపై కోర్టులో కూడా వేశారు. చిన్నారెడ్డిగారయితే హౌస్ కమిటి కోసం రాజీనామా చేయటానికి కూడా సిద్ధపడ్డారు.

ఉ 10.30

అదే మాదిరిగా హౌస్ కమిటి వేయమని అడుగుతున్నారు. మీకేదో దురుద్దేశ్యం వుంది, అందులో నాకేమాత్రం అనుమానం లేదు. మీరు సుప్రీంకోర్టు వరకు వెళ్లి అక్కడ కూడా కేసు వేశారు. ఇప్పుడు మళ్లీ హౌస్ కమిటి వేస్తే, ఆంధ్రప్రదేశ్‌లో అన్యాయం జరిగిపోయింది కాబట్టి హౌస్ కమిటి వేశారనే అభిప్రాయం కలిగి బియ్యం రాకుండా చేయాలన్నది మీ ఏకైక ధ్యేయం . హౌస్ కమిటీలో మావాళ్లే మెజారిటీ సభ్యులుంటారు. అక్కడ కూడా అగుడు చేయడం తప్ప మీరేమి చేస్తారు, ఏమి న్యాయం చేస్తారని అడుగుతున్నాను. మీకు ఏవీ అవసరం లేదు, హౌస్ కమిటీ వేయాలి. దీనిపైన ఏవిధంగానైనా వక్రంగా మాట్లాడి ప్రజలను మభ్యపెట్టాలనే కార్యక్రమం తప్ప మరొకటి కాదు. లేనిపోనివి మాట్లాడి సమస్యలను క్రియేట్ చేయకండి. ఇక్కడ వుండే సభ్యులందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. బిజెపి వాళ్లు చెప్పింది కూడా విన్నారు. హౌస్ మూడ్ కూడా చూశారు. ప్రజలు కూడా

చూస్తున్నారు. మీరు ఇదే మాదిరిగా మాట్లాడి ఈ రాష్ట్రానికి బియ్యం రాకుండా చేస్తే అది ఇక్కడ వుండే వాళ్ల ఎవరి తప్పు కాదు, ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్‌ది, అదే విధంగా రాజశేఖర్‌రెడ్డి తప్పే అవుతుంది. అధ్యక్షా, నాక్కొక్క సారి అనిపిస్తుంది, రాజశేఖర్‌రెడ్డిగారు ఎంతో ధైర్యంగా మాట్లాడుతుంటే, ఆయన ఆవిధంగా ఎలా మాట్లాడుతున్నాడో ఇప్పటికీ నాకు అర్థం కావడం లేదు. ఈ సబ్జెక్ట్ మీద ఇంత ధైర్యంగా, దబాయించి ఎలా మాట్లాడుతున్నారో తెలియడం లేదు. నేనైతే మాట్లాడేవాణ్ణి కాదు. ఎందుకంటే సొంత పనులు చేయించుకున్న తర్వాత మాట్లాడడానికి మోరల్ రైట్ కూడా వుండదు. ఇప్పటికైనా సరే దయచేసి సహకరించండి, అనవసరంగా ఇది చేయకండి, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయకండి. పేద ప్రజల పొట్టగొట్టే కార్యక్రమం చేయవద్దని మరొకసారి కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి సహకరించండి, ఈ కరువు నుంచి బయటపడదాం . ఈ కరువు పనులకు సంబంధించిన గైడ్‌లైన్స్‌లో కూడా చాలా స్పష్టంగా చెప్పాం . అందులో చూస్తే, రాబోయే పనులన్నీ సర్పంచ్ ఆధ్వర్యంలో వున్న వర్క్స్ కమిటీ ద్వారా జరుగుతాయి. అదే విధంగా పంచాయితీ సెక్రటరీ ఆధ్వర్యంలో వున్న కమిటి మస్టర్ రోల్స్‌ను మెయిన్‌టెయిన్ చేయమని చెప్పాం . ఈ రెండు మెయిన్‌టెయిన్ చేయకపోతే మాకు చెప్పండి, తప్పకుండా సర్పంచ్‌ను, సెక్రటరీ ఇద్దరినీ సస్పెండు చేస్తామని, రాజీ పడే సమస్యే లేదని తెలియజేసుకుంటున్నాను . పాత పనులకు సంబంధించి ఏవైనా అవకతవకలు జరిగింటే సమాచారం ఇవ్వండి, వర్క్ బై వర్క్ వెరిఫై చేస్తాము, తప్పకుండా చర్యలు తీసుకుని న్యాయం చేస్తాం . ఎవరి తప్పు వున్న వదలిపెట్టే పరిస్థితే లేదు. అనవసరంగా ఇదే ఇష్యూ మీద హౌస్‌లో పదేపదే మాట్లాడకండి, మీ దురుద్దేశ్యాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారు. దయచేసి ఈ సబ్జెక్టును వదలి పెట్టి కొత్త సబ్జెక్టుకు పోదాం . రాబోయే రోజుల్లో హౌస్‌లో ఇదే అంశంపై మాట్లాడకుండా ఏదైనా పర్సనల్ ఇన్ఫర్మేషన్ వుంటే ఇవ్వండి, డాక్యుమెంటరీ ఎవిడెన్స్ వుంటే ఇవ్వండి, తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నా ను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, కంప్లెయింట్స్ పుంఖానుపుంఖలుగా వస్తున్నాయి. ఇంతకు ముందు హౌస్‌లో ఇదే విషయంపై డిస్కస్ చేస్తే, అప్పుడు ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో ఏఒక్కటి కూడా ఫాలో కాలేదు. As per the guidelines, the Ministers in charge of the district are conducting political party meetings at the district level once in a fortnight . అన్నారు, చేశారా? Such political party meetings are held once in a fortnight. ఈవిధంగా ఈ మధ్యకాలంలో ఎక్కడ జరిగిందో నాకైతే తెలయదు. ఎన్నో రకాలైన ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి. ఇప్పుడే సహచర సభ్యులు పోడెం వీరయ్య గారు చెప్పారు . ఎక్స్ ఎంపి చందూలాల్‌గారు పదిహేను లక్షల విలువ గల బియ్యాన్ని అక్రమంగా లారీలలో తరలించుకపోతుంటే అతన్ని గన్‌మెన్‌ను అరెస్ట్ చేసి కేసు పెట్టారు. పనులలో చాలా పనులు దాదాపు పూర్తిగా చేయకుంటే డిఇలు సస్పెండు అయ్యారు, గన్‌మెన్లు సస్పెండ్ అయ్యారు. ఒకటికాదు, రెండు కాదు, మూడు కాదు, ఎన్నో రకాలైన అవకతవకలు జరిగాయి. ఈ 31.5 లక్షల టన్నుల బియ్యం సక్రమంగా వాడబడి వుంటే, ఈ బియ్యం అగ్రికల్చరల్ లేబర్‌కు పూర్తిగా పోయి వుంటే, ప్రతి అగ్రికల్చరల్ లేబర్ ఇంట్లో కనీసం ఎనిమిది బస్తాల బియ్యం వుండేది. ఈరోజు అసలు కరువు అనేదే కనబడి వుండేది కాదు. ఎనిమిది బస్తాల సంగతి దేవుడెరుగు, కనీసం ఎనిమిది కేజీలు లేవు. ఇంత తీవ్రమైన ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి. మేము అడిగిందల్లా హౌస్ కమిటీ అధ్యక్షా . అందులో కూడా మెజార్టీ సభ్యులు మీవాళ్లే వుంటారు. నిజ నిర్ధారణకు జిల్లాలలో తిరిగితే పుంఖానుపుంఖలుగా సమాచారం వస్తుంది, విషయాలు తెలుస్తాయి. నిజాలు బయటకు వస్తాయి. మాబాధల్లా ఒక్కటే అధ్యక్షా, కేంద్రప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన బియ్యాన్ని సక్రమంగా వాడాలి, అన్నార్తులకు ఇవ్వాలి, ఇంకా ఎక్కువగా, గొప్పగా ఈ కార్యక్రమం జరగాలనే తప్ప మరొక్కటి కానే కాదు. నిన్న మేము ఏకగ్రీవంగా తీర్మానాన్ని పాస్ చేయించాం . పోయిన సంవత్సరం కంటె ఇంకా ఎక్కువ లక్షల టన్నుల బియ్య ం ఇవ్వాలని కేంద్రాన్ని అడిగాము. చాలా వినయంగా, సవినయంగా అడుగుతున్నాం హౌస్ కమిటీని వేయమని. వేల కోట్ల రూపాయల ఇర్రెగ్యులారిటీస్ జరిగిపోతున్నాయి కాబట్టి హౌస్ కమిటీకి ఒప్పుకోమని మరొక్కసారి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంతకుముందే నేనే చాలా స్పష్టంగా చెప్పాను. ఈ సభలో వుండే సభ్యులెవరైనా సరే స్పెసిఫిక్‌గా సమాచారం ఇస్తే తప్పకుండా యాక్షన్ తీసుకోవడమేగాకుండా మళ్లీ మీకు ఆ విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది. మనం ఆవిధంగా ఫర్మ్‌గా పోదాం . ఈపనులకు సంబంధించి నేను ఒక 40, 50 మందితో ఒక యాస్కీని పెట్టుకుని, కోట్ల రూపాయల డబ్బులు ఇచ్చి రిపోర్టులు తయారుచేయించాం . 40వేల పనులు చూడడానికి వారికి ఒక సంవత్సరం పట్టింది. హౌస్ కమిటీలో పదకొండు మంది పోయి 5.19 లక్షల పనులను చూస్తారంటే ఎవరు నమ్ముతారు, దానికి ఏం న్యాయం చేయగలుగుతారు? రాజకీయ పార్టీలున్నాయి, మీ పార్టీ యూనిట్స్ వున్నాయి, సమాచారం తెప్పించండి, ఎక్కడైనా అన్యాయం జరిగినా, అవకతవకలు జరిగినట్లు మాదృష్టికి తీసుకొస్తే వెరిఫై చేసి తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం . మీకులేని పోని సమస్యలు క్రియేట్ చేయడం తప్ప మరొక కార్యక్రమం లేదు.

అధ్యక్షా, ఆల్ పార్టీ మీటింగులు కూడా అన్ని జిల్లాలలో జరిగాయి. శ్రీకాకుళంలో 7 మీటింగులు, విజయనగరంలో 9 మీటింగులు, విశాఖపట్నంలో 8 మీటింగులు, అదే విధంగా తూర్పుగోదావరి-7, పశ్చిమ గోదావరి-5, కృష్ణా-4, గుంటూరు-6, ప్రకాశం-3, నెల్లూరు-3, చిత్తూరు-8, కడప-4, అనంతపూర్-4, కర్నూలు-8, మహబూబ్‌నగర్-6, రంగారెడ్డి-8, మెదక్-6, నిజాంబాద్-6, ఆదిలాబాదు-2, కరీంనగర్-6, వరంగల్-12, ఖమ్మం-4, నల్గొండ-9 మీటింగులు జరిగాయి. ఎక్కడ కూడా అన్యాయం జరిగినట్లు, అవకతవకలు జరిగినట్లు మాకు కాంప్లెయింట్స్ రాలేదు. దయచేసి అర్థం చేసుకోండి, ప్రజలు కష్టాలలో వున్నారు. చాలావరకు మనం డిస్కస్ చేశాం . గైడ్‌లైన్స్ కూడా మార్చేశాము. కరువులో వున్న ప్రజలను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఒకవైపు రైతాంగం ఆపదలో వుంది, మరొక వైపు రైతు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. వీరిని ఆదుకోవాలి. త్రాగునీటి సమస్య, పశుగ్రాసం తదితర సమస్యలెన్నో వున్నాయి. రాజకీయంగా బురద జల్లుకుంటూపోతే ప్రజలు మిమ్ములను క్షమించరు. దయచేసి ఇప్పటికైనా అర్థం చేసుకోండి. కలసి రండి, కష్టాలలో వున్న ప్రజలను ఆదుకుందాం . కొంతవరకైనా వారిని ఆదుకుంటే మీకు, మాకు మంచి పేరు వస్తుంది. దయచేసి అడ్డం పడే కార్యక్రమాలు చేయకండి. దయచేసి సహకరించండని మరొక్కసారి మీద్వారా, ఈ రాష్ట్ర ప్రజల ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం . ఇంత అన్యాయమైన వ్యవహారాలు జరిగినా, వేయి కోట్ల రూపాయల కుంభకోణం జరిగినా, సభాసంఘాన్ని వేయమని మేము ఇంత గట్టిగా అడిగినా ముఖ్యమంత్రిగారు ఒప్పుకోకపోవడానికి నిరసనగా మా కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షం తరపున వాకౌట్ చేస్తున్నాం .

(అనంతరం కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

MADAM SPEAKER: LAQ No.44(5393) and LAQ No.46(5372) are postponed. All the remaining questions are deemed to have been answered.

## మానవ వనరుల నిర్వహణా వ్యవస్థను ప్రవేశ పెట్టుట

ప్రశ్న నెం .43(5316)

SARVASRI REVATHI PATHI(Tekkali), DEVINENI UMAMAHESWARA RAO, D.SIVARAM, D.NARENDRA KUMAR(Ponnur), DR.G.UMA AND RAMESH RATHOD: Will the Chief Minister be pleased to state:

a) whether it is a fact that the Government has proposed to introduce new integrated Human Resource Management System (HRMS) for managing resources of the Government efficiently;

b) If so, when will it be introduced in the State; and
c) the particulars thereof?

**SRI N. CHANDRABABU NAIDU :**

a) Yes Sir.
b) Pilot implementation will be in 4 Departments besides Dr. MCR HRD Institute and National Police Academy. First phase (pilot implementation) will be completed by 30th September, 2002 and the roll out of all locations in the second phase shall be completed by 31st March, 2004.
c) Human Rsource Management System is aimed at managing human resource activities of Government, effectively and efficiently, leveraging information technology to standardize and govern Human Resource functions. HRMS including Payroll and Employee self service shall culminate into a Government to Employee (G2E) Portal. Basic objectives of the system are:

- Develop a single and integrated view of employee information across all departments of Government of Andhra Pradesh.

- Provide timely & reliable management information relating to human resources for effective decision making.

- Integration with other related applications such as Treasury, Payroll, Learning systems etc.,

- Provide anytime anywhere learning to Government employees.

## హై – వే ప్లాజాలు

ప్రశ్న నెం .45(5209)

SRI CHALLA RAMAKRISHNA REDDY(Koilkuntla): Will the Minister for Tourism and Culture be pleased to state:

a) whether it is a fact that the Government are contemplating to develop the State into a destination for Tourism in the next two years;
b) If so, the details thereof?
c) whether it is a fact that high-way plazas are being constructed on important high-ways in the State, as apart of the said programme; and
d) the places where those high-way plazas are being constructed, the amount of expenditure being incurred on the construction of those plazas and whether they are being taken up in a phased manner and if so, the details thereof?

**MINISTER FOR TOURISM(SRI T. SRINIVAS YADAV ):**

a) Yes Sir.
b) The Government proposed to take up the various Tourism Projects both in Public and Private sectors. During the last 3 years, the A.P.Tourism Development Corporation has taken up 30 projects at a cost of Rs.52.54 crores. Under privatization 31 projects have been awarded at a cost of Rs.432.48 crores. These are all at various stages of progress. 33 projects with an estimated cost of Rs.678.00 crores are in pipeline for private development.
c) Yes Sir.
d) A.P.Tourism Development Corporation has taken up Wayside Amenities each costing Rs.45.00 lakhs at

1. Puttur, Chittoor district
2. Mannanore, Mahaboobnagar district

3. Dornal, Prakasam district
4. Dora & Doravari Satram, Nellore district

These Wayside Amenities include restaurant, public convenience, parking areas etc., The A.P.Tourism Development Corporation through IBP is also taking up Highway Plaza Complexes at 10 places in the State.

## నాగార్జునసాగర్‌ను ప్రపంచ పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరుచుట

ప్రశ్న నెం .47(5369)

Drx S.ARUNA(Guntoor_2): Will the Minister for Tourism & Culture be pleased to state:

a) the steps that have been taken to develop Nagarjuna Sagar into World Tourist Center;
b) whether any steps have been taken to give wide publicity to the importance of Nagarjuna Sagar in Budhist culture and heritage;
c) whether there is any proposal to conduct special programmes at Nagarjuna Sagar to attract more foreign and domestic tourists?

**SRI T. SRINIVASA YADAV :**

a) A number of tourist facilities like additional accommodation at V.V.Complex, Jetty at Launch Station, Waiting Lounge cum Tourist Reception Centre, land scaping at Launch station, Heritage Interpretation Center, Illumination of Ethipothala Water Falls, Shanitisiri Launch etc., for the benefit of tourists visiting Nagarjuna Sagar.
b) Yes Sir.
Tata consultancy services is entrusted with preparation of Action Plan for development of a Buddist circuit at Nagarjuna Konda. Their final report is awaited.
c) Yes Sir.

This is a part of consultancy study taken up by Tata Consultancy Services.

## పంచాయితీరాజ్ శాఖలో నాసిరకపు స్టేషనరీ కొనుగోలు

ప్రశ్న నెం . 48(5676)

SARVASRI Y.S.RAJASEKHARA REDDY, P. SHANKAR RAO(Shadnagar), D. SRINIVAS(Nizamabad), N.RAGHUVEERA REDDY(Madakasira), K.R.SURESH REDDY, D. NAGENDER(Asifnagar), N.KIRAN KUMAR REDDY(Vayalpadu), M.V.MYSURA REDDY(Kamalapuram), J.C.DIWAKAR REDDY(Tadipathri), T. JEEVAN REDDY(Jagityala) AND KANNA LAXMI NARAYANA(Pedakurapadu): Will the Minister for Panchayat Raj be pleased to state:

a) whether it is a fact that the Panchayat Raj Department has purchased crores of rupees worth stationery and other relevant items at exorbitant rates;
b) whether it is also a fact that the Department has purchased more than required stationery of inferior quality which will suffice for more than 20 years; and
c) if so, the action taken by the Government in this regard?

MINISTER FOR PANCHAYAT RAJ(Dr. N.JANARDHAN REDDY):

a) Irregularities are noticed in the purchase of stationery in Panchayat Raj Engineering Department at Kurnool and Anantapur districts. The General Administration (Vigilance and Enforcement) Department

and the Chief Engineer (Vigilance) (Panchayat Raj) have conducted an enquiry. In their preliminary report they have reported that an amount of Rs.2.58 crores has been paid for the purchase of stationery in six divisions of the 2 districts in violation of departmental procedures.
b) The annual requirement of stationery is at about Rs.18.00 lakhs whereas the purchases were made for Rs.2,70,99,251/-.
c) Based on the preliminary enquiry report, Government have placed (6) officers including one Superintending Engineer, three Executive Engineers and two Divisional Accounts Officers under suspension with immediate effect. Further action will be taken after examining the detailed investigation report of Vigilance and Enforcement Department.

## మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఇసుక అక్రమ రవాణా

ప్రశ్న నెం .49(5205)

SARVASRI G.JAIPAL YADAV(Kalvakurti) AND K. DAYAKAR REDDY(Amarachintha): Will the Minister for Panchayat Raj be pleased to state:

a) whether it is a fact that in spite of ban in transportation of sand in Mahabubnagar district the same is being transported to other places from the district; and
b) if so, the steps taken by the Government in the matter?

**Dr. N.JANARDHANA REDDY** :

a) It has come to the noticed about certain incidents of illegal transportation of sand.
b) (1) Mobile teams have been constituted wiith one Sub Inspection of Police, one Dy. Tahsildar and one Constable;
(2) 19 Check posts have been set up;
(3) Instructions have been issued to seize the vehicles, impose penalties and launch prosecutions against the owners and drivers.

## చంచల్‌గుడాలోని అబ్జర్వేషన్ హోంలో పిల్లల చిత్రహింస

ప్రశ్న నెం . 50(5572)

DR. K.LAXMAN: Will the Minister for Women and Child Welfare be pleased to state:

a) whether it has been brought to the notice of the Government that children in the Observation Home for Boys, Chanchalguda, Hyderabad are being subjected to Mental and Physical torture on the pretext of inculcating good behaviour;
b) if so, the action taken against the persons responsible, therefor.

**MINISTER FOR WOMEN & CHILD WELFARE (Smt. S. SARSAWATHI):**

a) No such incidents were noticed.
b) Does not arise.

MADAM SPEAKER: The House is adjourned for Tea break.

**(The House then adjourned at 10.39 AM)**

టీ విరామానంతరం సభ తిరిగి గం .11.02 ని.లకు సమావేశమైంది.
( మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## హైదరాబాద్‌లోని నిమ్స్‌లో మిలీనియం బ్లాకు నిర్మాణ కాంట్రాక్టును ఇవ్వడంలోను, దాని నిర్మాణంలోను అవకతవకలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 50-ఎ (5903-డబ్ల్యు)

సర్వశ్రీ ఎం.వి. మైసూరారెడ్డి, జె.సి. దివాకర్‌రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, ఎస్. చంద్రశేఖర్(పాలేర్), టి. జీవన్‌రెడ్డి, పి. రామచంద్రారెడ్డి (పీలేరు) – గౌరవ నీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు వద్ద నిమ్స్ మిలీనియం బ్లాకు నిర్మాణంలో ఎద్ద ఎత్తున అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా?
ఆ) కేవలం తక్కువ రేట్లను పేర్కొన్నాడనే కారణంపై ప్రీ-క్వాలిఫికేషను లేని కాంట్రాక్టరుకు నిర్మాణ కాంట్రాక్టును ఇచ్చినొ విషయం, కాంట్రాక్టరుకు లబ్ది చేకూర్చేందుకు ప్రతి దశలో కాంట్రాక్టు నియమాలను ఉల్లంఘించిన విషయం ఫలితంగా రూ.72 లక్షలు దుర్వినియోగమైన విషయం కూడా నిజమేనా?
ఇ) అయితే బాధ్యులపై తీసుకొన్న చర్య ఏమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు) : అధ్యక్షా,**

అ) హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌లో మిలీనియం బ్లాకు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఫిర్యాదులు అందాయి.
ఆ) కాంట్రాక్టును పద్ధతి ప్రకారమే ఇవ్వడం జరిగింది. అయితే నిర్మాణంలోగాని, అవలంభించిన పద్ధతులలోగాని అవకతవకలు వున్నాయని వార్తా పత్రికలు, పిటిషన్ల ద్వారా ఫిర్యాదులు వచ్చాయి. దానిమీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంక్వయిరీ చేయడం జరిగింది. వారు రిపోర్టు ఇచ్చారు, కొన్ని రెకమండేషన్స్ చేసారు. దానిపైన నిమ్స్‌వారిని వారి రిపోర్టు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. వారు ఇంట్రీమ్ రిపోర్టు ఇచ్చారు. 30.10.2002 వ తేదీన జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో దానిగురించి చర్చించిన తరువాత మళ్లీ దానిపైన రాష్ట్ర సాంకేతిక సలహాదారు, రిటైర్డ్ ఇఎన్‌సి రామసుబ్బారెడ్డిగారి చేత విచారణ జరిపించాలని – ఎందుకంటే అవకతవకలతోపాటు బిల్డింగ్‌లో కూడా లీకేజీలు వస్తున్నాయి, వర్షం వస్తే కారుతోంది అని ఇలాంటి విషయాలు వచ్చినందున సాంకేతిక సలహాదారుచేత ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయించాలని నిర్ణయం తీసుకొన్నాం .
ఇ) విచారణ నివేదిక అందిన వెంటనే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం .వి. మైసూరారెడ్డి : మేడమ్ స్పీకర్, మంత్రిగారు కూడా డాక్టరే. మేము ఇద్దరం ఒకే కాలేజీలో చదువుకొన్నాం కాబట్టి చాలా సంతోషం . రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేయడం లేదు. ఏదో గాలిలో దీపం పెట్టిన మాదిరిగా ప్రభుత్వ దవఖానా నిమ్స్ మాత్రమే పని చేస్తున్నది. ఈ నిమ్స్‌లో అన్ని స్పెషాలిటీస్ ఉన్నాయి. కార్పొరేట్ హాస్పిటల్స్‌కు సి.ఎం . రిలీఫ్ ఫండ్‌నుంచి ఇవ్వకుండా నిమ్స్ హాస్పిటల్‌కు ఇచ్చి ఆ సంస్థను రక్షించవలసిన సమయంలో అక్కడ జరుగుతున్న అవకతవకలను

చూస్తూ ప్రభుత్వం ఊరుకొంటే ఆ ఆసుపత్రి సక్రమంగా పనిచేస్తుందా? పేదవాళ్లకు కనీసం వైద్యం లభిస్తుందని అనుకొన్న ఈ హాస్పిటల్‌లో మిలేనియం బ్లాక్ నిర్మాణంలో నాసిరకపు పనులు జరుగుతున్నాయని ఇంటర్నల్ ఆడిట్‌లో పేర్కొన్నారు. సి.సి.ఐ. సిమెంట్‌ను వాడారు, అంటే ఇప్పుడు టేకోవర్ చేసిన ఫ్యాక్టరీ సిమెంట్ కాదు. ఇంతకు ముందు వున్న సి.సి.ఐ. ఫ్యాక్టరీ సిమెంట్‌ను వాడారు. వారు బాకీ వున్నారని వారినుంచి సిమెంట్‌ను తెచ్చి రోగులు వుండే హాస్పిటల్ నిర్మాణానికి వాడుతున్నారరే అది నాసిరకంగా తప్ప ఇంకొక రకంగా వుండే వీలులేదు. అలాంటి సిమెంట్‌ను వాడారని, ఈ నిర్మాణపు పనులలో రూ. 73 లక్షల మేరకు అవకతవకలు జరిగాయని పత్రికలలో కూడా పదే పదే వార్తలు వచ్చాయి. ఈ విషయాలు మంత్రిగారి దృష్టికి కూడా పోయి వుండాలి. దీనిపైన విచారణ జరిపి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు రిపోర్టు ఇచ్చారా? అందులో డైరెక్టరు ఎవరి మాటా వినకుండా టెక్నికల్ ఎడ్వయిజర్ మాట విని కాంట్రాక్టరుకు అనుకూలంగా అప్రువల్ ఇచ్చినందువల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని పేర్కొన్న మాట వాస్తవమేనా? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు ఇచ్చిన నివేదిక చూసే కంచే చేను మేసినట్టుగా ఉంది. విజిలెన్స్ వారు రిపోర్టు ఇచ్చాక దానిని కాదని ఎవరైతే కాంట్రాక్టుకు అప్రువల్ ఇచ్చారో ఆ కమిటీలో వుండిన రిటైర్డ్ సి.ఇ. రామసుబ్బారెడ్డి చేత నిర్మాణంలో ఏమి లోపాలు వున్నాయో విచారణ చేయిస్తామని, విచారణ నివేదిక వచ్చాక చర్య తీసుకొంటామనడం ఎంతవరకు సబబు? రూ. 73 లక్షల కుంభకోణాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందా? విజిలెన్స్ అండ్ ఎనోఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌వారు క్షుణంగా పరిశీలించి రిపోర్టు ఇచ్చిన తరువాత మీరు ఎందుకు చర్య తీసుకోవడం లేదు? ఎందుకు తాత్సారం చేస్తున్నారు? రూ. 5 కోట్ల విలువైన భవన నిర్మాణంలో రూ. 73 లక్షల మేరకు అవకతవకలు జరిగాయని ప్రభుత్వానికి చెందిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ డిపార్ట్‌మెంట్‌వారే నివేదిక ఇచ్చిన తరువాత ఈవిధంగా ఎందుకు చేస్తున్నారు? ఆ నివేదిక మీకు అందిందా, అందితే ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : అధ్యక్షా, నిర్మాణపు పనులలో ఏ రకంగా అవకతవకల జరిగాయో వారు చెప్పారు. ఎస్టిమేషన్‌లో సిమెంట్‌ను వారే తెచ్చుకోవాలి. ఎస్టిమేట్ ఎట్ ది రేట్ ఆఫ్ 125 రుపీస్ అని వేస్తే హాస్పిటల్‌వారు వారి దగ్గర వున్న సిమెంట్‌ను 102 రూపాయలకు సప్లయి చేసారు. ఆ డిఫరెన్స్‌ను ఏమైనా తీసుకొన్నారా అంటే అది కూడా లేదు. అంతేకాదు, అక్కడ నాసిరకం పనులు జరిగాయని చెప్పడానికి నేను ప్రత్యక్ష సాక్షిని. రెండు మాసాల క్రితం మా తమ్ముడు ఆ హాస్పిటల్‌లో అడ్మిట్ అయి వి.ఐ.పి. రూమ్ నెం . 1 లో వున్నప్పుడు వర్షం రావడం జరిగింది. వర్షం వస్తే కేవలం పది నిమిషాలలో నీళ్లలో తేలిపోయాం, పది నిమిషాలలోనే పూర్తిగా తడిసిపోయి బయటకు వ చ్చి వరండాలో నిలువవలసిన పరిస్థితి ఏర్పడింది. డైరెక్టరుగారికి కూడా చూపించాం, వారు కూడా చూసారు. అంత ఘోరమైన పనులు జరుగుతుంటే కూడా ఈ ప్రభుత్వం చూస్తూ ఎందుకు ఊరుకొన్నది? ఏం చర్య తీసుకొన్నారో కూడా తెలియజేయాలి.

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు, నేను కలిసి చదువుకొన్న మాట నిజమే. ఇంకా కొన్ని లోటుపాట్లు వుండవచ్చుగాని రాష్ట్రంలో మెడికల్ సర్వీసెస్‌గాని, హెల్త్ సర్వీసెస్‌గానీ గతంలో కంటే ఎంత ఇంప్రువ్ అయ్యాయి, ఏమేరకు పని చేస్తున్నాయనేది నేను చెప్పవలసిన అవసరం లేదు. ఒక డాక్టరుగా వారికి తెలిసే వుంటుంది. అయితే ఇంకా చేయవలసింది చాలా వుంటుందనేది నేను కూడా అడ్మిట్ చే స్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో గతంలోకంటే ఇప్పుడు నిమ్స్‌యొక్క క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్, క్వాంటిటీ ఆఫ్ సర్వీసెస్ చాలా మెరుగుపడిన మాట కూడా వాస్తవం .
ఉ.11.10

నిమ్స్‌లో కొత్త నిర్మాణాలు చేశారు . టెక్నికల్ కమిటి వుంది . ఈ విషయం పేపరులో వచ్చిన మాట నిజం . వార్తను చూడగానే ఎంక్వయిరి చేసి సంబంధించిన వారిని శిక్షించాలని చెప్పడం జరిగింది . ఇంటర్నల్ ఆడిట్ కూడా జరగడం లేదు . ఏడాది లోపల ఆడిట్ చేసి, బిల్లింగులో గాని, మిగతా విషయాలు సరిగా వున్నాయో లేదో తెలుసుకోవాలని చెప్పడం జరిగింది . ఎప్పటికప్పుడు కనీసం మూడు నెలలకు ఒకసారి ఇంటర్నల్ ఆడిట్ రిపోర్టు ఇస్తే మేనేజ్‌మెంటు తగిన

చర్య తీసుకోవడం జరుగుతుంది . శ్రీ దివాకరరెడ్డిగారు చెప్పినట్లు నిర్మాణంలో లీకేజి వున్న మాట వాస్తవం వి ఆర్ సీరియస్ ఎబౌట్ ఇట్ విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారు ఆగస్టులో రిపోర్టు ఇచ్చారు . రు . 60 లక్షలు వరకు ఇర్రెగ్యులారిటీస్ గాని, మిస్‌మేనేజ్‌మెంటు జరిగింది అని రిపోర్టు ఇచ్చారు . వారు ఇంకా రెకమండేషన్స్ కూడా ఇచ్చారు . కాంట్రాక్టరు దగ్గర రికవరి చేసుకోవాలి చెప్పారు . టెక్నికల్ అడ్వయిజర్ ఎవరు అయితే వున్నారో, పర్యవేక్షణ చేసినవారి అలసత్వం వల్ల ఇది జరిగింది కాబట్టి, అతని మీద చర్య తీసుకోవాలని రెకమండ్ చేశారు . ఆతను ఇటీవల చనిపోయారు . చర్య తీసుకోవడానికి వీలు లేదు . ఇంకా కొన్ని రెకమండేషన్స్ చేశారు . రు . 10 లక్షలకు మించి కన్‌స్ట్రక్షన్ జరగాలంటె, నిమ్స్ అడ్వయిజరి కమిటిగాని, రాష్ట్రంలో వున్నటువంటి హెల్తు కార్పోరేషన్ అనుమతి కావాలని చెప్పారు . పర్యవేక్షణ చేయాల్సినటువంటి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టు ఖాళీగా వుంది – భర్తీ చేయాలని చెప్పారు . డైరెక్టరుగారు కూడా టెక్నికల్ అడ్వయిజరి కమిటిలో వున్నారు . కమిటి ఎప్పటికప్పుడు నిర్మాణంలో వుండె అవకతవకలను టెక్నికల్ కమిటి దృష్టికి తీసుకువచ్చి ఇలాంటివి జరుగకుండా చూడాలని చెప్పారు . విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు యొక్క రిపోర్టును మనం ఏమీ పక్కకు పెట్టడం లేదు . రిపోర్టులోని రెకమండేషన్స్ ప్రకారం ఏక్షన్ తీసుకుంటున్నాము . కాంట్రాక్టరు యొక్క డిపాజిట్లు నుంచి మరియు ఇతర గవర్నమెంటు శాఖలలో పనిచేస్తే ఆ డబ్బుల నుంచి మొత్తం రికవరి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఎట్టి పరిస్థితిలో కూడా వదాలిపెట్టే పరిస్థితి లేదు . దివాకర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కన్‌స్ట్రక్షన్‌లో లోటుపాట్లు వున్నాయని తెలిసింది . ఎంక్వయిరి వేయాలని నిర్ణయించడం జరిగింది . ఇంకా లొసుగులు బయటకు వస్తే చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను .

డా . ఎం . వి . మైసూరారెడ్డి – మంత్రిగారు సభను తప్పుదారి పట్టిస్తున్నారు . విజిలెన్సు రిపోర్టు నా దగ్గర వుంది . నేను మంత్రిగారితో చెప్పేది ఏమిటంటె, ఫైండింగ్సు ఇచ్చారు మేడమ్ – రికవరికి రెకమండేషన్ ఇచ్చారు . ఫైండింగ్సులో because of improper implementation of the agreement conditions and favour shown to the contractor, a loss of Rs.37,42,810 has been caused to the Government. By way of not acquiring Rs.2,45,810 towards interest....ఎడ్వాన్సు మీద ఇంటరెస్టు పోయినా నేను ఏమి అనడం లేదు . New rates on the excess quantity of new items is Rs.35 lakhs.5 కోట్ల బిల్డింగులో బిల్డింగులో రేట్సు ఎక్సెస్ వేయడం వల్ల రు . 35 లక్షలు ప్రజాధనము దుర్వినియోగం అయింది . 5 ఫైండింగ్సు ఇచ్చారు . The Director NIMS is solely dependent on Technical Advisor, ignoring the opinion of the Assistant Executive Engineer and Superintending Engineer. He was not consulted on important decisions and ultimately, the Technical Advisor's opinion was accepted which became the source of all these problems. డైరెక్టరు మీద ఎవరు అయితే ఎప్రువల్ ఇచ్చారో వారి మీద, కమిటి మీద మీరు ఏమి చర్య తీసుకున్నారు ఇంతవరకు . ఫైండింగ్సులో రు . 35 లక్షల ప్రజాధనం నష్టం అయిపోయిందని ఇచ్చారు . ప్రజల సొత్తు పోయింది . 5 కోట్ల ప్రాజెక్టులో ఇంత ధనం దుర్వినియోగం అవుతుంటె, డైరెక్టరు మీద, టెక్నికల్ అడ్వయిజర్ మీద కమిటి మీద గాని ఎప్రువల్ ఇచ్చిన వారి మీద గాని ఏమి చర్య తీసుకున్నారో చెప్పండి?

డా . కోడెల శివప్రసాదరావుః– నేను కూడా విజిలెన్సు రిపోర్టులోని ఫైండింగ్సును చెప్పాను . సుమారు 60 లక్షల రూపాయలు ఏదో ఇర్రెగ్యులారిటీస్‌గాని, మిస్‌యూజ్ జరిగిందని చెప్పారు . అందులో 1998 సంవత్సరంలో ఇచ్చిన వర్క్సులో నిర్మాణం జరుగుతున్న సమయంలో అదనపు నిర్మాణం కావాలన్నప్పుడు అదే రేట్సు కావాలన్నప్పుడు రు . 35 లక్షలకు అప్పచెప్పడం జరిగింది . ఎంక్వయిరి చేసి ఫైండింగ్సు ఇవ్వాలని చెప్పడం జరిగింది . Technical Committee always looks after the construction side. టెండర్సుగాని, టైమ్‌లో కంప్లీట్ చేయడంగాని టెక్నికల్ కమిటి చూస్తున్నది . దాంట్లో కూడా విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు ఇచ్చినరిపోర్టుపై వెంటనే ప్రభుత్వం కూడా నిమ్స్ మేనేజ్‌మెంటుకు లెటర్ వ్రాసింది . ఇన్‌ఫర్‌మేషన్ అడిగాము . వారు కూడా సెప్టెంబరు 25న లెటర్ వ్రాశారు . నిర్మాణంలో తేడా వుంది .

దాంట్లో కాంప్రొమైజ్ లేదు . ఎంక్వయిరి వేశాము , ఫైండింగ్సు పెడితే తప్పకుండా సంబంధించిన వారిపై ఏక్షన్ తీసుకుంటామని తెలియచేస్తున్నాను .

శ్రీ జె .సి . దివాకరరెడ్డిః– డైరెక్టరుకు ప్రాక్టికల్‌గా ఎ.ఇ . మరియు డి . ఇ . గారు పదె పదే కంప్లయింటు చేస్తూ వచ్చారు . But no action was taken with regard to that. They have given advice but the Director has ignored those advices. దాని గురించి చెప్పండి? అది కాకుండా మిగతావి చెప్పితే ఏమి లాభం?

డా. కోడెల శివప్రసాదరావు – టెక్నిక్ అడ్వయిజరి కమిటి వుంది . రిటైర్డ్ ఐఎఎస్ అధికారి హెడ్ గా వున్నారు .

శ్రీ జె .సి . దివాకరరెడ్డి – అసిస్టెంటు ఇంజనీరుగారు, డిప్యూటీ ఇంజనీరుగారు అక్కడ వున్నారు – తప్పు జరుగుతున్నదని చెప్పారు . సరిచేయలేదు . ఎవరిది తప్పు?

డా . కోడెల శివప్రసాదరావు – సీనియర్ టెక్నిక్ అడ్వయిజర్ వున్నారు . టెక్నికల్ కమిటికి రిపోర్టు చేయాలి . ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రిపోర్టు ఇచ్చిన దానికి, రియాక్షన్ కావడానికి విలు లేదు . డిస్కస్ చేయడం జరిగింది . టెక్నికల్ కమిటిలో డైరెక్టరు కూడా ఒక మెంబరుగా వున్నారు . ఇర్రెగ్యులారిటిస్ జరుగలేదని చెప్పడం లేదు . రిటైర్డ్ చీఫ్ ఇంజనీరుగారిని ఎంక్వయిరి చేయాలని రిపోర్టు ఇవ్వాలని చెప్పాము.. అనుమానపడాల్సిన అవసరం లేదు .

SRI J.C. DIWAKAR REDDY : The report is already there.

DR. KODELA SIVAPRASADA RAO : There are certain points recommended. వారు ఇచ్చిన రెకమండేషన్స్ ప్రకారం పని చేస్తున్నాము . మొత్తం చదవాలంటె చదువుతాను . రెకమండేషన్సు చదవమంటె చదువుతాను .

డా . ఎం .వి . మైసూరారెడ్డి – విజిలెన్సు వారు ఇచ్చిన రిపోర్టు మంత్రిగారి దగ్గరనే కాదు మా దగ్గర కూడా వుంది . వినిపించాల్సిన అవసరం లేదు . సభాసమయం వృధా చేయవలసిన అవసరం లేదు . ఎసిస్టెంటు ఇంజనీరు, టెక్నికల్ స్టాఫ్ పర్యవేక్షణ చేస్తారు – అటువంటి వ్యక్తులు టెక్నికల్ అడ్వయిజర్‌కు కంప్లయింటుఇచ్చారు . డైరెక్టరు టెక్నికల్ అడ్వయిజర్‌ను కన్‌సల్టు చేశారా? చేయకుంటె, డైరెక్టరుగారిది తప్పు అవుతుంది . అడ్వయిజర్ కన్‌సల్టు చేయకపోతే అడ్వయిజర్‌ది తప్పు అవుతుంది . ఎవరిది తప్పు? వారిద్దరి మీద ఏక్షన్ తీసుకోవాలి .

DR. KODELA SIVAPRASADA RAO : We got a echnical Advisor. He is retired SE, R & B Department. He will report to the technical committee. There is a method of functioning. Only based on the findings of Vigilance and Enforcement Department, we cannot act. There is a method of functioning and that is my request to the Hon'ble Member.
ఉ. 11.20

వర్క్స్ఎగ్జిక్యూషన్‌ని సూపర్‌విజన్ చెయ్యడం విషయంలో కాంట్రాక్టర్ పని చేస్తున్నప్పుడు సూపర్‌వైజ్ చెయ్యడానికి టెక్నికల్ అడ్వైజర్ ఉన్నారు. అతను రిటైర్డ్ ఎస్.ఇ. ఆర్ అండ్ బి. అతని క్రింద ఇద్దరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్స్ పని చేస్తున్నారు. వారు నేరుగా పని చెయ్యడానికి లేదు. వారు టెక్నికల్ అడ్వైజర్‌కు రిపోర్ట్ చెయ్యాలి. టెక్నికల్ అడ్వైజర్

టెక్నికల్ కమిటీకి రిపోర్ట్ చెయ్యాలి. అప్పుడు వారు డిసైడ్ చేస్తారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి రిపోర్టను ఆధారంగా చేసుకుని మేము యాక్షన్ తీసుకుంటామని అంటున్నాను.

## శ్రీకాకుళం నియోజక వర్గానికి చెందిన కొంత మంది మత్స్యకారులు గల్లంతగుట

స్వల్ప వ్యవధి ప్రశ్న 50-బి (5905)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఇటీవల, శ్రీకాకుళం నియోజక వర్గం నుండి కొంత మంది బెస్తలు చేపలు పట్టడం కోసం గుజరాత్ రాష్ట్రంలోని వీరవల్ కోస్తా ప్రాంతానికి వెళ్లిన మాట, వారు తప్పిపోయిన మాట నిజమేనా?
ఆ) సదరు బెస్తలను పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసిన మాట నిజమేనా?
ఇ) అయితే, సదరు బెస్తలను మరల మన రాష్ట్రానికి తీసుకురావడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి ( శ్రీ ఎన్. నరసింహా రావు)**

అ) అవునండీ. శ్రీకాకుళం జిల్లాలోని కుందువాని పేట గ్రామం నుండి నలుగురు బెస్తలు, చిన్నగొనగల్లపేట నుండి ఒక మత్స్యకారుడు చేపలు పట్టడం కోసం వీరవల్ కోస్తాకు వెళ్లారు..
ఆ) అవునండీ.
ఇ) శ్రీకాకుళం జిల్లా బెస్తలను విడుదల చెయ్యడానికై పాకిస్తాన్ ప్రభుత్వంతో ఈ విషయం గురించి సంప్రదించవలసిందిగా మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః మత్స్యకారులను పాకిస్తాన్ వారు పట్టుకుపోవడం పట్ల నాకు చాలా యాంగ్జయిటీగా ఉంది. మాకు రిప్రజంటేషన్ వస్తే, కలెక్టర్ గారికి, అందరికీ రిప్రజంటేషన్స్ ఇచ్చాము. ప్రభుత్వం చర్య తీసుకోవడం బాగుంది. అయితే వెంటనే వారిని విడుదల చేయిస్తే, మాకు ఆందోళన తగ్గుతుంది. చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావుః 14.11.02న గౌరవ సభ్యులు అప్పల సూర్యనారాయణగారు, ధర్మాన ప్రసాద రావుగారు నాతో పర్సనల్‌గా మాట్లాడి, బెస్తలను పాకిస్తాన్ ప్రభుత్వం వారు తీసుకుపోయారని అంటే, వెంటనే కమీషనర్‌కు తెలియచేసి, కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. వారితో నెగోషియేట్ చేస్తున్నాము. నిన్ననే వారకి కూడా మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ నుంచి ఫ్యాక్స్‌లో మెసేజ్ వచ్చింది. We have already taken up the matter through diplomatic channels with the Government of Pakistan.We would continue with our efforts for their early release in terms of established procedure" అని సిన్హా గారు లెటర్ వ్రాశారు. తప్పకుండా విడుదల చేసే ప్రయత్నం చేస్తాము. ఈ రోజు పేపర్‌లో ఒక ఇష్యూ వచ్చింది. గత రెండు సంవత్సరాలుగా పాకిస్తాన్ ఆధీనంలో గల 190 మంది మత్స్యకారులను పాకిస్తాన్ ప్రభుత్వం అక్టోబర్, 30వ తేదీన రిలీజ్ చెయ్యడం జరగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా కేంద్రప్రభుత్వంతో మాట్లాడి, వారిని విడుదల చెయ్యడానికి చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాద రావు(హన్మకొండ)ః మంత్రిగారి సమాధానంలో అయిదుగురని చెప్పారు. అది కరెక్ట్ కాదు. ఇంకా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఆ విషయం రిపోర్ట్ అయిందా?

శ్రీ ఎన్. నరసింహారావుః శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఇద్దరు మే నెలలో గుజరాత్ వెళ్లారని, తరువాత ముగ్గురు సెప్టెంబర్ నెలలో వెళ్లారని కలెక్టర్, ఎ.డి. ఫిషరీస్ ద్వారా తెలిసింది. వేరే లిస్ట్ ఏదయినా ఉంటే తెలియచేసినట్లయితే వారి గురించి కూడా మాట్లాడుతాము.

## వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.50-సి (5905-పి)

శ్రీ ప్రేంసింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్)– గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వరంగల్ జిల్లా, వెంకటాపూర్ మండలంలోని 13వ శతాబ్దంలో నిర్మించిన దేవాలయం, రామప్ప దేవాలయంగా పిలువ బడుతున్న విషయం వాసవమేనా?
ఆ) అక్కడ ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా కనిపించే విధంగా ఉన్నట్టి ప్రకృతి సిద్ధమైన రిజర్వాయర్ కూడా ఉన్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధిపరచక పోవడానికి గల కారణాలేమిటి?

**టూరిజం శాఖ మంత్రి తరపున,మద్యనిషేధ, ఆబ్కారీ శాఖ మంత్రి ( శ్రీ టి. సీతారాం)**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) ఆ ప్రాంతాన్ని ఇదివరకే పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచడమైంది.

శ్రీ ప్రేంసింగ్ రాథోర్ః మొదటి ప్రశ్నకు, రెండవ ప్రశ్నకు అవునని చెప్పారు. మూడవ దానికి పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచడమైంది అన్నారు. టూరిజం స్పాట్ ఉంది బ్రోచర్ ఏదయినా తయారు చేశారా? రోడ్లు వేశారా? లైటింగ్ వ్యవస్థ ఉందా? మంచి గెస్ట్ హౌస్ కట్టారా? మోడ్రన్ డీలక్స్ బోట్స్ పెట్టారా? ప్లాంటేషన్ చేశారా? క్యాంటీన్ ఉందా? టూరిస్ట్ స్పాట్ అంటే కండక్టెడ్ టూర్స్ పెట్టారా? పోలీస్ సెక్యూరిటీ ఉందా? ఇంత మంచి ఆలయం కనుక డాక్యుమెంటరీ ఫిల్మ్ తయారు చేశారా? రామప్ప టెంపుల్ అని పేరు పెట్టారు. అది శివాలయం. అయితే ఆ శిల్పికి అంత విలువ ఇచ్చారు. అంత మంచి శివాలయం. గణపతిదేవుని ఆలయానికి పోతే వెలుగు అవసరం లేదు. నాలుగు వైపుల నుంచీ వస్తుంది. అక్కడున్న నందిని మరొక చోటికి తరలించారు. సరే.

టూరిజం సెంటర్‌గా డెవలప్ చెయ్యడానికి ఎంత కేటాయించారు? ఈ సంవత్సరం ఎంత బడ్జెట్ ఇచ్చారు.? లోకల్ ఎం.ఎల్.ఎ ఇక్కడ కూర్చుని ఉన్నారు. నేను ఇవన్నీ అడగడం తప్పా? టూరిజం స్పాట్‌గా ఆల్‌రెడీ డెవలప్ చేశామనడం మాత్రం చాలా తప్పు.

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, రామప్ప దేవాలయంగా పిలువబడే రామలింగేశ్వర స్వామి దేవాలయం వరంగల్ పట్టణానికి 70 కి.మి దూరంలో పాలంపేట గ్రామంలో ఉంది. 13వ శతాబ్దంలో దీనిని నిర్మించారు. ప్రకృతి సుందరమైన సరస్సును ప్రక్కనే నిర్మించారు. యాత్రికుల కోసం టూరిజం శాఖ వారు గెస్ట్ హౌస్ నడుపుతున్నారు. రామప్ప లేక్‌లో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశాము. డిస్ట్రిక్ట్ టూరిజం ప్రమోషన్ కమిటీ, వరంగల్ రు. 8.45 లక్షలతో గ్రావెల్ రోడ్డు వేసింది. 12 కాటేజెస్‌ను నిర్మించి, సి.ఎం.ఇ.వై ద్వారా మెయిన్‌టెనెన్స్ చేస్తున్నారు. దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చెయ్యడానికి రు. 5.5 లక్షలతో ప్రతిపాదనలు సబ్మిట్ చేశారు. ప్రతి వారం సుమారు 5 వేల మంది టూరిస్ట్‌లు సందర్శిస్తున్నారు. రామప్ప టెంపుల్ అనేది మనం నామకరణం చేసింది కాదు. గణపతి దేవుని వారి తాలుకు వారి పరిపాలనలో పెట్టారు. పురాతనంగా ఉంది. మనం కూడా ఆచార వ్యవహారాలను పాటించడం తప్ప పూర్తిగా దాని పేరు మార్చేది కాదు. నంది గురించి చెప్పారు. ఆ సమాచారం ఇచ్చారు కనుక తప్పకుండా విషయం తెలుసుకుని దానిపై చర్య తీసుకుంటాము.

శ్రీ ప్రేంసింగ్ రాథోర్: రోడ్లు, కొత్త పద్ధతిలో లైట్స్, బోటింగ్, సెక్యూరిటీ గురించి చెప్పలి. నేను పేరు మార్చమన అనలేదు. ఆ శిల్పి వర్క్ గురించి చెప్పాను. నందిని ఎందుకు మార్చారు? ఒరిజినల్ స్థలంలోనే పెట్టమని కోరుతున్నాను. రు. 5 లక్షలు అన్నారు. వారే అంటున్నారు, మెయిన్‌టెనెన్స్ డ్వాక్రా ద్వారా చేస్తున్నామని. ఎట్లా డెవలప్ చేస్తారు?దీని గురించి ఆలోచించాలి. టూరిస్ట్ స్పాట్‌గా డెవలప్ చెయ్యాలి. రోడ్స్ ఎప్పుడు వేస్తారు? లైట్స్ ఏర్పాటు ఎప్పుడు చేస్తారు? మోడ్రన్ గెస్ట్‌హౌస్ కట్టాలి. పోలీస్ వ్యవస్థ గురించి చెప్పండి.

శ్రీ టి. సీతారాం: ఆల్‌రెడీ రోడ్స్ ఫార్మ్ చేశాము. ఒక గెస్ట్ హౌస్ కూడా టూరిజం శాఖ వారిది ఉంది. బోటింగ్ సదుపాయం ఉంది. 12 కాటేజీలు నిర్మించాము. సి.ఎం.ఇ.వై ద్వారా మెయిన్‌టెయిన్ చేస్తున్నాము. మరింతగా డెవలప్ చెయ్యడానికి మరొక రు. 5.50 లక్షలతో ప్రతిపాదన చేశాము. డబ్బు క్లియర్ చేశాము. డిస్ట్రిక్ట్ టూరిజం బోర్డ్ ద్వారా ఇస్తాము. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు నందిని వాస్తు కోసం మార్చామని చెప్పారు.గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చూస్తుంది. గౌరవ సభ్యులు ఈ విషయం పరిగణనలోకి తీసుకోవాలి. లైటింగ్, సెక్యూరిటీ గురించి చెప్పాము. అవసరమయితే మరిన్ని అదనపు నిధులు పెడతాము. పూర్తిగా చర్యలు తీసుకోడానికి తగిన ఏర్పాటు ప్రభుత్వం చేస్తుంది.

ఉ 11.30

## జీరో అవర్

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి(నర్సపూర్):- అధ్యక్షా, ఇది ఇరిగేషన్‌కు అదే విధంగా పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఇస్యూ. ప్రభుత్వం వారు నీరు-మీరు, జల యజ్ఞం, డీసిల్టింగ్ వివిధ కార్యక్రమాలను భూగర్భ జలాలను పెంపొందించేందుకు చేపట్టడం జరుగుతోంది. కాని అటువంటి కార్యక్రమాలను చేస్తున్నటువంటి నీటి సంఘాల చైర్మన్లను, ఆయకట్‌దార్లను కాని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నర్సాపూర్ నియోజక వర్గంలో ఎపిఆర్‌పి క్రింద నాబార్డ్ ఎమ్ఐ నిధుల క్రింద కుంటలు చెఱువులు మరమత్తుల కోసం 2001 లో పనులు మంజూరు చేయించడం జరిగింది. ఈ పనులు నీటి సంఘాల చైర్మన్లు, అదే విధంగా ఆయకట్ దారులు తమ చెఱువులను, కుంటలను బాగు చేసుకోవాలనే కోరికతో పనులు చేపట్టడం జరిగింది. ఈ పనులకు సంబంధించి 2001 లో క్యూబిక్ మీటర్‌కు రు.20.60 పైసలు ఇస్తామని ఎమ్ఓయులో నిర్ణయం చేశారు. ఈ పనులు అగ్రిమెంట్ చేసుకుని ఎక్జిక్యూట్ చేసి కంప్లీట్ చేసిన తరువాత అంతలోనే ప్రభుత్వం

వారు మే 28, 2001 లో మెమో ఇస్యూ చేసి ఈ పనులకు రేట్లను రు. 14 లకు తగ్గించడం జరిగింది. అంతవరకు అన్ని పనులు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని రైతులందరు పేద రైతులు. వారందరూ అప్పులు తెచ్చుకుని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన తరువాత బిల్స్ పేమెంట్ రాకపోవడం వల్ల రేట్లు తగ్గించడంతో అనేక సమస్యలకు గురవుతున్నారు. దానితో వత్తిడులు భరించలేక నీటి సంఘాల చైర్మన్ అమ్మయ్య గారి తల్లి చనిపోయారు. వారు దానిని భరించలేక ఆత్మహత్యా ప్రయత్నం చేయడం జరిగింది. అదృష్టవశాత్తు వారి కుటుంబ సభ్యులు అతనిని రక్షించుకోవడం జరిగింది. అటువంటి పరిస్థితే పనులు చేసిన వారందరికీ ఉంది. వారికి జరిగిన అన్యాయానికి వారు కోర్టును అప్రోచ్ అయ్యారు. కోర్టు వారు రెండు సార్లు ఏప్రిల్ 26న, జూన్ 6 న ఆరు వారాలలో అటువంటి కార్యక్రమాలు చేపట్టిన వారికి అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు చెల్లించవలసిందిగా డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం వారు ఎటువంటి చర్యా తీసుకోలేదు. దీనిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అయినప్పటికి వారికి రావలసిన పేమెంట్స్ ఇవ్వడం లేదు. కోర్టు ఆర్డర్‌ను గౌరవించవలసిన అవసరం ఉంది. వారికి రావలసిన పేమెంట్స్ వెంటనే ఇప్పించి వారికి జరిగిన అన్యాయానికి న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్:- గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి ఈ విషయం తీసుకు వచ్చి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం):- అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఎస్‌సి కార్పొరేషన్‌కు సంబంధించిన సమస్య. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్.సి కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్, ఎస్‌సి కార్పొరేషన్‌లో వేలాది మంది ఉద్యోగస్థులు గత 16 నెలల నుంచీ జీతాలు లేక కరవు కాలంలో ఆకలి చావులతో అలమటిస్తున్నారు. ఎస్‌సి కార్పొరేషన్‌కు అనుబంధంగా ఉన్న బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కోసం ఇంజనీరింగ్ స్టాఫ్‌కు గత 16 నెలల నుంచి జీతాలు ఇవ్వలేదు. వారి కుటుంబాలు ఆకలి చావులతో చావకుండా కాపాడవలసిందిగా గౌరవ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the rules of the Zero Hour do specificy that we should not ask clarifications. Even though this is ten days' Session the Home Minister has not come today. The issue I am about to raise the Hon'ble Minister for Home knows. On 13th night in Alladurg in Medak district some miscreants have gone inside Jama Masjid and have burnt the Holy Quran and prayer mats. Despite that not a single arrest has been made. There is a lot of tention. Today is Friday. There is a lot of apprehension of insecurity among the minority people. On 12th of this month in Guntur the R.S.S Chief has given a statement that the Muslims should take out the versus of Quran. What is this? Day in and day out all these people are saying all these things. But the Government is not taking action. Those people are hurting our feelings. People are talking about unnecessary and wrong things about Quran. What is the Intelligence Department doing? What is the Police Department doing? What the SP, Guntur has done? What the SP, Medak has done so far? The Hon'ble Home Minister should know. They should come to our rescue immediately. 6th December is near the corner. There are people who want to create a lot of problems there. They are hurting our sentiments. If timely action is not taken then for sure, they will create a lot of problems. I request a responsible Minister to stand up and give a categorical answer that this sort of people will be controlled. On 12th of this month in Guntur why did they allow such statements to be made by the RSS Chief that the Muslims should take out the versus from Quran? They are hurting our sentiments. What are all these things, Madam Speaker?

SRI K. VIDYADHARA RAO: The Hon'ble Member knows that ever since the TDP has come into power at no point of time we have encouraged communal issue or we have allowed it to occur. We have put out that issue sternly and stubbornly treating it as a law and order problem. We have taken the necessary action. About the issues raised by him which have occurred on 13th night and 12th of

this month in Medak and Guntur districts I will bring to the notice of the Hon'ble Home Minister and I will see that he gets reply within proper time.

SRI ASADUDDIN OWAISI: Today is Friday. You post additional police forces at Alladurg in Medak district.

SRI K. VIDYADHARA RAO: I will immediately inform the concerned authorities to take appropriate action.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను ప్రస్తావించే సమస్య రెవిన్యూ మినిస్టరు గారికి పంచాయతీ రాజ్ మినిస్టరు గారికి సంబంధించినది. నిన్నా మొన్నా కరవు చర్చతో బియ్యంతో మంత్రులు లేకుండా పోయినట్టు ఉంది. జి.ఓ 150/2000 ద్వారా గ్రామ సేవకులకు రు.25 లు డి.ఏ ఇచ్చారు. వారంతా అణగారిన వర్గాలవారు. బిసి లు, దళితులు ఎక్కువ మంది ఉన్నారు. గ్రామ పంచాయతీలలో పనులుఅప్పచెప్పిన తరువాత 602 జీ.ఓ విడుదల చేసి రు.25 లు ఉన్నది రు.20 లు చేశారు. రు. 25 ది 20 లు ఎక్కడన్నా అవుతుందా? వారు అదే అడుగుతున్నారు. '' నాదన్న నాకివ్వరా రాజన్న దేవుడా '' అని చెప్పినట్లు వారు అడుగుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పుడు గ్రామ కార్యదర్శులుగా సర్వ్ చేస్తున్న వారికి జీతాలు ఇస్తాము అంటున్నారు. ఒకవైపు ఎమ్ఆర్ఓ రెండవ వైపు నుంచి గ్రామ కార్యదర్శి ఎస్‌టిడిఒ ఇద్దరి మధ్య మద్దెల లాగా ఉంది. ఈ పరిస్థితులలో కూడా జీతాలు పెంచడం లేదు. ఇది చాలా అన్యాయంగా ఉంది. అనేక సార్లు ప్రభుత్వానికి ఈ విషయం చెప్పాను. రెవిన్యూ మినిస్టర్ దేవేందర్ గౌడ్ గారు ఉన్నప్పుడు అంతో, ఇంతో అర్థం చేసుకునే వారు. ఆయన ఇప్పుడు సబ్ కమిటి కి చైర్మన్‌గా ఉన్నారు. ఇది చూడాలి. కనీసం వచ్చే వేకెన్సీలలో ప్రమోషన్స్ ఇస్తాము అన్నారు. ఇప్పటి వరకు ఆ పనులకు లేదు. మీరు సర్కారులోకి వస్తే ఇంత లావాటిది భుజాన వేస్తాము అన్నారు. సర్కారు సంఘం పెడితే సర్కారు సంఘ భజన వేసుకోమంటే ఉన్నది కూడా పీకేశారు. వీరికి అన్యాయం జరుగుతున్నది.

శ్రీ కె. విజయ రామారావు:- అధ్యక్షా, గ్రామ సేవకుల గురించి సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. రెవిన్యూ మినిస్టర్ గారికి ఈవిషయం తెలియజేస్తాను. చర్య తీసుకునేట్లుగా వారికి తెలియజేయడం జరుగుతుంది.

డా. పి. సుభద్ర(ఆసిఫాబాద్):- అధ్యక్షా, నా కాన్‌స్టిట్యుయన్సీలో 7 మండలాలకు గాను ఒక మండలాన్ని కరవు మండలంగా ప్రకటించలేదు. అది తాండూరు మండలం. దానిని కరవు మండలంగా ప్రకటించాలి. అక్కడ చెఱువులు కాని, కెనాల్స్ కాని లేవు. కాబట్టి తాండూరు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలి. అదే విధంగా అసిఫాబాద్ మండలంలో రు.22 కోట్ల వ్యయంతో వట్టివాగు ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. అక్కడ కాలువ నిర్మాణం లైనింగ్ లేక సైడ్‌లైన్స్ లేక కూలిపోయాయి. నీరు సక్రమంగా దిగువ న ఉన్న ఆయకట్ దార్లకు అందించకపోవడం వల్ల అక్కడున్నటువంటి రైతులు ఇబ్బందుల పాలవుతున్నారు. పంట నష్టపోవడం జరిగింది. కెనాల్స్ లైనింగ్ కొరకు ఎస్టిమేషన్స్ వేసి గవర్నమెంట్‌కు పంపించడం జరిగింది. ఆ ఎమౌంట్ విధిగా రిలీజ్ చేసి లైనింగ్ నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని మినిస్టర్ గారిని కోరుతున్నాను.
ఉ.11.40

శ్రీ కె. ఇ. ప్రభాకర్: : ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం . కరువు మండలాలుగా ప్రకటించడం గురించి అడిగారు. ఎలైన్‌మెంట్ ఆఫ్ కెనాల్‌కు సంబంధించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం వారి దృష్టికి తీసుకువచ్చి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరుగుతుంది.

శ్రీ సి.సి. వెంకట్రాముడు(హిందుపూర్): అధ్యక్షా, ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం . క్రాప్ కాంపెన్‌జేషన్, క్రాప్ యిన్సూరెన్స్ పరిగి మండలంలోని రైతులకు యివ్వడం లేదు. వారు బ్యాంక్ లోన్స్ తీసుకొని చాలా యిబ్బందులు పడుతున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పరిగి మండలం బదులు హిందూపూర్ మండలం అని వ్రాయడం వల్ల క్రాప్ యిన్సూరెన్స్‌కు సంబంధించి పరిగి రైతులకు మూడు శాతం మాత్రమే యివ్వడం జరిగింది. పరిగి మండలం డార్క్ ఏరియాగా కూడా డిక్లేర్ అయింది. పరిగి మండలం రైతులకు 30 శాతం క్రాప్ యిన్సూరెన్స్ యిచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు పరిగి మండలం గురించి చెప్పిన అంంశాలు నోట్ చేసుకున్నాను. రెవిన్యూ మంత్రిగారికి సమాచారం అందజేస్తాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిన్న జరిగిన హెపటైటిస్ బి యిమ్యునైజేషన్‌కు సంబంధించి సమాచార శాఖ న్యూస్‌పేపర్స్‌లో యిచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్స్ విషయం తమ దృ ష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, ''హిందూ'' పేపర్‌లో పూర్తి పేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చారు. అదే రకంగా '' ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా, డెక్కన్ క్రానికల్'' న్యూస్ పేపర్స్‌లో పూర్తి పేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిచ్చారు. తెలుగు ప్రెస్‌కు సంబంధించి ''ఈనాడు'' వార్తాపత్రికలో పూర్తి పేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చారు. ''వార్త''లో క్వార్టర్ పేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చింది. మిగతా తెలుగు ప్రెస్‌కు గాని, ఉర్దూ ప్రెస్‌కు గాని నో అడ్వర్‌టైజ్‌మెంట్స్. '' ఆంధ్రజ్యోతి, భూమి, ప్రభ, ప్రజాశక్తి, విశాలాంధ్ర'' మొదలైన తెలుగు వార్తాపత్రికలకు గాని ''సియాసత్'' మొదలైన ఉర్దూ వార్తా పత్రికలకు గాని అడ్వర్‌టైజ్‌మెంట్స్ యివ్వనేలేదు. రాష్ట్రప్రభుత్వ ఉద్దేశం ఏమిటి? రాష్ట్రం లోని పేద ప్రజలు ప్రభుత్వం జరుపుతున్న ప్రోగ్రామ్స్ గురించి వార్తా పత్రికల్లో చూసి, తెలుసుకొని , బాగుపడాలనే వుద్దేశమా లేక బిల్‌గేట్స్ ఈ అడ్వర్‌టైజ్‌మెంట్స్ చూసి ఈ రాష్ట్రం తనను ఏరకంగా ప్రాజెక్ట్ చేస్తోందనేది తెలుసుకోవాలనే వుద్దేశమా? సంబంధిత మంత్రిగారు కూడా సభలోనే వున్నారు. ఇంగ్లీష్ పేపర్స్‌లో ఇంత పెద్ద అడ్వర్‌టైజ్‌మెంట్స్ వచ్చి , తెలుగు, ఉర్దూ పేపర్స్‌లో రాకపోవడానికి గల కారణమేమిటో తెలియడం లేదు. మనకు కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి. అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిచ్చే విషయంలో సమాచార శాఖ ఈ గైడ్‌లైన్స్ పాటించే విషయంలో చాలాచోట్ల గ్లేరింగ్‌గా యిర్రెగ్యులారిటీస్ కమిట్ చేస్తోంది. వారు ఈ విధంగా చేయకూడదు. వార్తాపత్రికల సర్క్యులేషన్‌ను బట్టి, వివిధ భాషలకు యివ్వవలసిన ప్రాధాన్యతను బట్టి అడ్వర్‌టైజ్‌మెంట్స్ యివ్వడంలో గైడ్‌లైన్స్ పాటించవలసిన అవసరం వుంది. Discrimination against any language or discrimination against any particular newspaper or any management చూపకుండా పారదర్శకతతో వ్యవహరించవలసిన అవసరం ఎంతయినా వుందనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన దానిలో వాస్తవం లేదు. ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన అడ్వర్‌టైజ్‌మెంట్స్ అన్నీ ''పాథ్'' అనే గ్లోబల్ యన్‌జీవో సంస్థ యిచ్చింది. ''పాథ్'', గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కలిసి, యిద్దరి పార్ట్‌నర్‌షిప్‌లో ఈ ప్రోగ్రామ్ చేస్తున్నారు. ఈ సంవత్సరం టోటల్‌గా, రాష్ట్రప్రభుత్వ నిధులు లేకుండా యిమ్యునైజేషన్ కొరకు వారే నిధులు ఖర్చుచేస్తున్నారు. అవి యన్‌జీవో సంస్థ యిచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్స్ తప్ప, సమాచార శాఖ యివ్వలేదు. ఆ అడ్వర్‌టైజ్‌మెంట్స్‌తో ప్రభుత్వానికి సంబంధం లేదు. ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఖర్చు కాలేదు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: పేపర్స్‌లో ''ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కుటుంబ సంక్షేమ శాఖ, ఛిల్డ్రెన్ వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ ''అని వుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం యిచ్చింది కాదని మేము ఎలా భావించాలి?

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: పార్ట్‌నర్‌షిప్ వుంది కనుక ఆ సంస్థ వారు రాష్ట్ర ప్రభుత్వ ఎంబ్లం వేశారు. ఫండ్స్ మాత్రం యన్‌జీవో సంస్థ వారే పెట్టుకున్నారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు కానివ్వండి, కుటుంబసంక్షేమ శాఖ వారు కానివ్వండి ఒక్క రూపాయి కూడా అడ్వర్‌టైజ్‌మెంట్స్ కొరకు ఖర్చు చేయలేదు. వారు ఎంబ్లం వేసుకున్నారు.

SRI ASADUDDIN OWAISI: How could you allow them to usethe Emblem?

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి:అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం , ''పాథ్ '' అనే యన్‌జీవో సంస్థ కలిసి, పార్ట్‌నర్‌షిప్‌తో యిమ్యునైజేషన్ ప్రోగ్రామ్ చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం యిమ్యునైజేషన్ కొరకు నూటికి నూరు పాళ్లు నిధులు యనజీవో సంస్థ ఖర్చు చేస్తోంది. '' మిలిండా అండ్ గేట్స్ ఫౌండేషన్'' నుండి యన్‌జీవో సంస్థకు ఫండ్స్ వస్తున్నాయి. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రోగ్రామ్ ఆన్ ఎప్రాప్రియేట్ టెక్నాలజీ యిన్ హెల్త్ –పాథ్– అనే గ్లోబల్ యన్‌జీవో సంస్థ కలిసి చేస్తున్నాయి. ఈ సంవత్సరం వారే సెంట్ పర్సెంట్ నిధులు ఖర్చు చేస్తున్నారు. పార్ట్‌నర్‌షిప్‌తో చేస్తున్నందున ఎంబ్లం వేసుకున్నారు. రాష్ట్రప్రభుత్వ శాఖ పేరు వేశారు తప్ప నిధులు ఒక్క రూపాయి కూడా రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేయలేదు. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో పక్షపాతం చూపుతున్నట్లుగా చెప్పారు. ఎపి ఫార్మేషన్ డే, పోలీస్ డే మొదలైనవి జరిగినప్పుడు అన్ని పేపర్స్‌కు అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిస్తున్నాము. తెలుగులో హైయ్యర్ సర్క్యులేషన్ వున్న పేపర్ ''ఈనాడు''. ఇంగ్లీష్‌లో '' డెక్కన్ క్రానికల్''హైయ్యర్ సర్క్యులేషన్ వున్న పేపర్. మిగతా అకేషన్స్‌లో అన్ని పేపర్స్‌లో అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిస్తున్నాము. ఎక్కడా పక్షపాతం అనేది లేకుండా చేస్తున్నాము.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, అడ్వర్‌టైజ్‌మెంట్‌లోట ఎక్కడా యన్‌జీవో పేరు లేదు. అడ్వర్‌టైజ్‌మెంట్ రిలీజ్ చేసిన వారి పేరు తప్పకుండా వుండాలి. యన్‌జీవో అడ్వర్‌టైజ్‌మెంట్ రిలీజ్ చేస్తే వారి పేరు తప్పకుండా వుండాలి. కుటుంబ సంక్షేమ శాఖ వారి ఎంబ్లం క్లియర్‌గా వుంది. అంటే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎంబ్లం ఏ యన్‌జీవో సంస్థ అయినా , ఏ ప్రైవేట్ ఆర్గనైజేషన్ అయినా వాడుకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం లేదా? లేక ఈ ప్రభుత్వం రాష్ట్రం మొత్తాన్ని అమ్మే కార్యక్రమం చేస్తున్నదా? ఇంతకుముందు కూడా యిటువంటి యిన్సిడెంట్స్ సభ ముందు పెట్టాము. డిస్క్రిమినేషన్ చాలా చక్కగా, పెద్ద ఎత్తున జరుగుతోంది. దీనికి సంబంధించి ఆల్ పార్టీ మీటింగ్ లేదా ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి, అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఏరకంగా యిస్తున్నారనేది గమనించే ఏర్పాటు మంత్రిగారు చేస్తారా?

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: నేను చాలా క్లియర్‌గా సమాధానం చెప్పాను. ఇందులో గవర్నమెంట్ ఫండ్స్ ఖర్చు చేయలేదు. ఎక్కడా పక్షపాతం లేకుండా ప్రజలకు అవసరమైన మెసేజ్ పంపించడానికి సమాచార శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

MADAM SPEAKER: The Paper is deemed to have been laid.

43rd Annual Report and Accounts of A.P. State Warehousing Corpn for 2000-01:

"A copy of the 43rd Annual Report and Accounts of A.P. State Warehousing Corporation for the year 2000-2001, as required under Section 31 (ii) of Warehousing Corporations Act, 1962."
ఉ.11.50

## సంతాప ప్రతిపాదనలు
## కొంతమంది శాసన సభ్యుల మృతి పట్ల

మేడమ్ స్పీకర్: '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ తోట వెంకటాచలం గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ వెంకటాచలం గారు 1991లో జరిగిన ఉప ఎన్నికలలో తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యునిగా గెలుపొందారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, అక్టోబర్ 20వ తేదీన మరణించారు. వీరి వయసు 56 సంవత్సరాలు.

'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ వెంకటరెడ్డిగారు 1967-72 సంవత్సరములలో కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గమునకు, 1972-78 మరియు 1978-83 సంవత్సరములలో నంద్యాల నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 1989వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నంద్యాల నియోజకవర్గం నుండి ఎం .పి. గా గెలుపొందారు. వీరు వివిధ కమిటీలు, కార్పొరేషన్‌లలో మెంబరుగా పనిచేసి ఆ సంస్థల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు గుండె పోటుతో బాధపడుతూ 2002ల అక్టోబర్ 23వ తేదీన మరణించారు. వీరి వయసు 70 సంవత్సరములు.

'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ దామోదరం మునిస్వామి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ మునిస్వామి గారు 1972-78, 1978-83 మరియు 1983-84 సంవత్సరాలలో కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. వీరు తమ పదవీ కాలంలో మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002 నవంబర్ 9వ తేదీన మరణించారు. వీరి వయస్సు 76 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

## అర్జీల సమర్పణ

శ్రీ యం . మారెప్ప: అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని బిసి వెల్ఫేర్ హాస్టల్స్‌కు సంబంధించిన అంశం .

( పిటిషన్ గౌరవ సభాపతికి సమర్పించారు. )

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం . హైదరాబాద్‌లోని షేక్‌పేట భూములకు సంబంధించిన యిస్యూ.

( పిటిషన్ గౌరవ సభాపతికి సమర్పించారు . )

## అనధికార తీర్మానములు

### 1. ఎ.పి.ట్రాన్స్‌కో వినియోగదారుల నుండి బలవంతపు జరిమానాల వసూళ్లను నిలుపుదల చేయుట గురించి

SRI NOMULA NARSIMHAIAH: Madam Speaker, I beg to move:

"That this House recommends to the Government to stop forcible collection of penalties in the name of Tatkal and also collection of thousands of rupees as penalties from consumers basing on the faulty meters fixed by the AP TRANSCO."

MADAM SPEAKER: Resolution moved. Now discussion.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి తమ ద్వారా తెలియజేయదలచుకున్నది ఏమంటే, ప్రభుత్వం ఫ్యూయల్ ఛార్జెస్ పేరుతో గత రెండు మాసాలుగా అదనపు భారాన్ని వినియోగదారుడిపైన వేసిన పరిస్థితి వుంది. కొంతమందికి స్పాట్ బిల్స్ తయారుచేసి యిస్తున్నారు. కొంతమందికి రీడింగ్ నోట్ చేసుకొని, తరువాత యిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతుల్లో ట్రాన్స్‌కో ద్వారా ప్రజా ధనాన్ని ఎక్స్‌ట్రాక్ట్ చేస్తున్న పరిస్థితి వుంది . ఇంతకంటే దయనీయమైన పరిస్థితి, దగా చేస్తున్న పరిస్థితి మరొకటి లేదనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రత్యేకంగా యిప్పుడున్న పరిస్థితుల్లో దొడ్డిదారిన ప్రజల మీద భారం మోపే పద్ధతుల్లో యంత్రాంగం ఈ రకంగా చేస్తున్నది. ఏకపక్షంగా వ్యవహరిస్తూ, ప్రజలు జీర్ణించుకోలేని పద్ధతుల్లో వారిపై ఫ్యూయల్ ఛార్జెస్ వేస్తున్న పరిస్థితి వుంది. గతంలో కేటగిరీ – 3కి మాత్రమే విధించేవారు. ఇప్పుడు ఏమి పాపం చేశారో, ఏమిటో గాని గృహావసరాలకు వినియోగించుకునే విద్యుత్ వినియోగదారులపైన కూడా విధిస్తూ, వారు వాడుకోకుండా చేస్తున్న పరిస్థితి వుంది. ఎంత దారుణమైన పరిస్థితి అంటే ట్రాన్స్‌కోవారు యిప్పటికే ''తత్కాల్'' పేరుతో రెగ్యులరైజ్ చేయనటువంటి రెండు లక్షల 60 వేల పైచిలుకు యిర్రెగ్యులర్ కనెక్షన్సను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పినట్లు పత్రికలు వ్రాశాయి. కానీ వారు లక్ష పై చిలుకు కనెక్షన్స్‌ను మాత్రమే రెగ్యులరైజ్ చేశారు. వారు ఎన్నికల సందర్భంగా ప్రజల ముందుకు

పోయినప్పుడు ప్రతి ఏటా ప్రతి ఏటా రైతులకు ఉదారంగా 50 వేల కనెక్షన్స్ యిస్తామని చెప్పారు. వారు వచ్చిన ఈ మూడు సంవత్సరాల కాలంలో ఒక లక్షా 50 వేల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయవలసి వుండగా చేయలేదు. ''విద్యుత్ జన్మభూమి'' పెట్టారు. అప్పుడు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఏరకంగా చూసినా యింకా లక్ష పైచిలుకు రెగ్యులరైజ్ చేయని విద్యుత్ కనెక్షన్స్ వున్నాయి. ఒక వైపు ప్రభుత్వం హార్స్ పవర్‌కు వెయ్యి రూపాయల పైచిలుకు వసూలు చేస్తూ రు. 5,000 పైచిలుకుం రైతుల నుండి వసూలు చేస్తున్నారు. పైకి మాత్రం 3 హెచ్‌పి మోటర్స్‌తో మాకు సంబంధం లేదని అంటారు. మంత్రిగారు మొన్న సభలో మాట్లాడుతూ 3 హెచ్‌పితో సంబంధం లేదని, ఎవరు కట్టినా 5 హెచ్‌పికి డబ్బు కట్టాలని చెప్పారు. విద్యుత్ ఛార్జెస్‌కు సంబంధించి , విద్యుత్ పెనాల్టీస్‌కు సంబంధించి ప్రజల మీద యిబ్బడిముబ్బడిగా భారం వేస్తున్న పరిస్థితి వుంది. అంతే కాకుండా దుబారా కూడా ఎక్కువగా జరుగుతోంది. పేపర్లలో '' చైనా మీటర్ల గోల్‌మాల్'' అని వచ్చింది.

(శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

అందులో రు. 11 కోట్లు ముడుపులు వున్నట్లుగా వచ్చింది. ఇవి గోడౌన్స్‌లో మూలుగుతున్నప్పుడు, మరలా వీటిని ఎందుకు, ఎవరి కోసం తీసుకువచ్చారు? వస్తున్న నష్టాన్ని వినియోగదారుల మీద వేస్తున్నారా, లేదా అనేది మనం గమనించవలసిన అవసరం వుంది. మంత్రిగారు అన్ని కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేసినట్లుగా చెబుతున్నారు. అది ఏవిధంగా కరెక్టో వారు ఆత్మ విమర్శ చేసుకుంటేఅర్థమౌతుంది. క్రమబద్ధీకరించవలసినవి లక్ష కనెక్షన్స్ అని పేపర్స్‌లో డిటెయిల్డ్‌గా యిచ్చారు. అయినా సరే '' లేదండీ. మాకు మాత్రం అంతా సక్రమంగానే వుంది. మేము రెగ్యులరైజ్ చేసినట్లుగా మా కళ్లకు కనబడుతుంది'' అంటే ఏమి చేయగలం? పాపం మంత్రివర్యులు సుబ్బారాయుడు గారు దేవతా వస్త్రాలు కట్టుకొని తిరుగుతున్నారంటే, వారిని కాదంటామా? రైతాంగం యిబ్బందులకు గురి అవుతున్నారు. బలవంతంగా వసూలు చేస్తున్న ఫ్యూయల్ ఛార్జెస్ మీరు మాఫీ చేయండి. అంతే కాకుండా రైతుల మీద వేస్తున్న పెనాల్టీస్ కూడా ఆపు చేయండి. మరొక విషయం అధ్యక్షా. కొన్ని మీటర్స్ తిరగడం లేదు. వినియోగదారులు డిడి కట్టారు. వాటిని బాగుచేయవలసిన, రిప్లేస్ చేయవలసిన బాధ్యత ట్రాన్స్‌కో వారిది. అంతలో విజిలెన్స్ వారు వస్తారు. '' మీ యింట్లో మీటర్ తిరగడం లేదు. పెనాల్టీ వేస్తాము'' అని వేలల్లో పెనాల్టీ వేస్తున్నారు. మా దగ్గర ఆవులపెంట అనే విలేజ్ వుంది. అది దళితవాడ అధ్యక్షా. ఆ దళితవాడమీద దాడి చేసి మీటర్స్ తిరగడం లేదని అంటారు. మీటర్స్ తిరగని తప్పు వాడిదా? చెన్నారెడ్డిగారి హయాంలో గుడిసెకు రెండు దీపాలు యిచ్చారు. రెండు కంటే ఎక్కువ బల్బులు లేవు. ట్రాన్స్‌కో వారు ఎప్పుడు ఫైన్ వేయాలా అని చూస్తూ వుంటారు.

మ.12.00

ఈ రకంగా బలవంతంగా వసూలు చేసే కార్యక్రమంలో పడి రైతుల్ని, వినియోగదార్లను ఇబ్బందులు పెడుతున్నారు. పైగా తమరి ద్వారా కోరేదేమిటంటే, మీరు వేస్తున్న పెనాల్టీ రూపాయాల్లో ఉన్నా, అది మీ దగ్గరకు వచ్చేసరికి మీకు లక్షలాది, కోట్లాది రూపాయాలుగా తయారవుతున్నది. అక్కడ ఉన్న ట్రాన్స్‌కో విజిలెన్స్ వారు బాగా ఇబ్బందులు పెడుతున్నారు. వారిని బాగా ప్రెస్ చేస్తున్నారు. కాబట్టి మీ ద్వారా నేను కోరేదేమిటంటే, ప్రస్తుతం ఉన్న కరవు పరిస్థితుల వల్ల రైతుల దగ్గర ఒక్క పైసా కూడ లేదు. బిల్లులు కట్టకుండా జైలుకైనా వెళ్లతాం తప్ప, ఈ బిల్లులు కట్టడం మా వల్ల కాదంటుంటే, మీరు ఆ రకంగా పెనాల్టీలు వేయడం సరికాదు. ఈ నాన్–అఫీషియల్ రిజల్యూషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఎక్కడైనా సరే అదనంగా పెనాల్టీ వేసే దానిని ఆపండి. ఎక్కడైనా మీటర్లు తిరగకపోతే అది మీ తప్పు, దానిని సరిదిద్దవలసిన బాధ్యత మీది. మీటర్ల కొరకు డి.డి.లు కట్టిన వారికి మీటర్లు సరఫరా చేయకపోవడం సరైంది కాదు. మిమ్మల్ని ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇళ్లకు ఇప్పటికే మీరు కరెంట్ కోత విధించారు. అదే విధంగా అన్ని రకాల పంటలు వేసుకోవద్దని ట్రాన్స్‌కో వాళ్లు ఊరురా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. అయ్యా, మరి మేము ఏ పంటలు వేసుకోవాలో చెప్పండి అంటే, అది చెప్పరు. ....అధ్యక్షా, ఎవరూ వినడం లేదు, ఎవరి పని వాళ్లు చేసుకొంటున్నారు........ ఏ పంట వేసుకోవాలో విద్యుత్ వాళ్లు, వ్యవసాయ శాఖాధికారులు చెప్పాలి కదా రైతులకు. అది

మాత్రం చెప్పరు. కాని మేము మూడు గంటలే కరెంట్ ఇస్తాం, ఆరు తడి పంటలే వేయండని చెపుతున్నారు. ఇది ఏ రకంగా సబబు? ఏ ప్రత్యామ్నాయ పంటలు వేయాలి, దాని వల్ల రైతుకు ఎంత గిట్టుబాటు అవుతుందో చెప్పడానికి మీరు సహకరించాలి కదా ! దానికి ఒక కార్యక్రమం రూపొందించాలి కదా !అది కూడ జరగనటువంటి ఇంత నిస్సహాయ పరిస్థితిలో ప్రభుత్వం ఉన్న ది. ప్రత్యేకించి అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారు తొమ్మిది గంటలపాటు కరెంటు ఇవ్వడానికి ఒక ప్రక్కన కసరత్తు చేస్తుంటే, కనీసం మూడు గంటలైనా గ్రామాల్లో కరెంట్ ఇవ్వలేకపోతున్నారు. తొమ్మిది గంటలు కాదు, ఆ వచ్చే కరెంట్ కూడ రెండు, మూడు, నాలుగు స్పెల్స్‌ల్లో ఇస్తున్నారు. ఈవేళ మీరు ప్రవేశపెట్టిన "తత్కాల్ " స్కీమ్‌లో కూడ రైతులు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది. అధ్యక్షా, ఈ పత్రికా ప్రకటనలు చూడండి. " బిల్లుల వసూళ్లలో అధికారుల దౌర్జన్యం " ఇది నేను చెపుతున్నది కాదు. ఏదేమైన సరే రైతుల్ని ఇబ్బందులు పెడుతున్నారు, హింసిస్తున్నారు. తాళలేక వాళ్లు సబ్ స్టేషన్స్ దగ్గరకు పోతే, అక్కడ మాత్రం పోలీసుల్ని పెట్టి వాయించే కార్యక్రమం పెడుతున్నారు. విపరీతంగా దెబ్బలు కొట్టడమే కాకుండా కేసులు పెడుతూ దుర్మార్గానికి తెగబడింది ఈ ప్రభుత్వం . మీ నాన్-అఫీషియల్ రిజల్యూషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఇర్రెగ్యులర్ కనెక్షన్ల రెగ్యులరైజేషన్ విషయంలో మీరు ఒక్క పైస కూడ వసూలు చేయవద్దు. అంతేకాకుండా, చెడిపోయిన మీటర్ల స్థానంలో వెంటనే మీటర్లను అమర్చాలి. మీటర్లు లేవని ట్రాన్స్‌కో వాళ్లు చెపుతున్నారు. కాని మరో వైపు మీటర్లు తిరగకపోవడం వల్ల విజిలెన్స్ వాళ్లు వేలాది రూపాయలను పెనాల్టీగా రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఆ రకంగా రైతులు చేయని తప్పుకు మీరు పెనాల్టీ వేయడం సరైంది కాదు. ఈనాడు కరవు వల్ల రైతాంగం, వ్యవసాయ కూలీలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో మీరు ఒక్క పైస కూడ పెనాల్టీ రూపంలో గాని, ఇంకొక రూపంలో గాని వసూలు చేయవద్దని ఈ నాన్-అఫీషియల్ రిజల్యూషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, రాష్ట్రంలో ఏ ఒక్క రైతును కూడ ఈ "తత్కాల్ " స్కీమ్‌లో చేరమని బలవంతం చేయడం లేదు. అటువంటి నిర్ణయాన్ని ప్రభుత్వం చేయలేదని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. రైతులు ఎవరైనా అత్యవసరంగా వ్యవసాయ కనెక్షన్ కావాలని అనుకొంటే, వారికి వారుగా వచ్చి అప్లికేషన్ పెట్టుకొంటే , అట్టి రైతుకు వెంటనే ఈ "తత్కాల్ " స్కీమ్ ద్వారా సర్వీస్ ఇవ్వాలని చెప్పి మన దగ్గర ఉన్న ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమీషన్ సూచించడంతో ఈ స్కీమ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. మామూలుగా అయితే యూనిట్‌కు రూ. 1.25 ఛార్జ్ వసూలు చేస్తున్నాం . అయితే ఈ తత్కాల్ స్కీమ్ క్రింద సర్వీసు కనెక్షన్ తీసుకొన్న రైతులు తమ వ్యవసాయ అవసరాలకు ఉపయోగించి యంత్ర సామగ్రిలో పి.వి.సి. పైపులు, ఐ.ఎస్.ఐ. పంపు సెట్లు, ఐ.ఎస్.ఐ. మోటార్లు, రాపిడి తక్కువగా ఉండే ఫుట్‌బాల్స్ వంటి మెరుగైన పరికరాలు ఉపయోగిస్తే , అప్పుడు యూనిట్‌కు అరవై రెండున్నర పైసలు మాత్రమే ట్రాన్స్‌కో వసూలు చేస్తుంది. తత్కాల్ స్కీమ్‌లోనే కనెక్షన్స్ ఇవ్వాలని చెప్పి, గతంలో తీసుకొన్న అగ్రికల్చరల్ కనెక్షన్స్‌ను రద్దు చేసి వాటన్నింటిని తత్కాల్ స్కీమ్ క్రింద కన్వర్ట్ చేయాలనే ఆలోచన అటు ప్రభుత్వానికి కాని, ఇటు ట్రాన్స్‌కోకు గాని లేదని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

చైనా మీటర్ల విషయం గురించి కూడ గౌ.సభ్యులు చెప్పారు. వాటిని ఏ రకమైన పద్ధతిలో ఉపయోగించుకోవాలో ఆలోచించి చర్యలు తీసుకొంటాం . ఏ విధమైన లోపాలు లేకుండా రైతులకు కరెంట్ సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పరంగా ఆలోచించి, చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అక్రమ కనెక్షన్‌ల రెగ్యులరైజేషన్ గురించి గౌ .సభ్యులు మాట్లాడుతూ రెండు లక్షల పైన అక్రమ కనెక్షన్స్ ఉన్నాయన్నారు. అయితే కేవలం లక్ష కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. గతంలో విద్యుత్ సదస్సుల నిర్వహణ సందర్భంగా అనాథరైజ్డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయమని ఎవరైతే దరఖాస్తులు పెట్టుకున్నారో, దరఖాస్తు చేసుకొనే టైమ్‌కి ఎవరయితే విద్యుత్‌ను వాడుకొంటూ ఉన్నారో, అటువంటి వారు రూ. 25 లు చెల్లించి, అప్లికేషన్ పెట్టుకోమని, అదే విధంగా హార్స్ పవర్‌కు రూ. 1000 లు చొప్పున కట్టి రెగ్యులరైజ్ చేసుకోమని చెప్పాం . అయితే ఆ విధంగా చేయని వారెవరకి పవర్ కట్ చేయడం కాని, డిస్ కనెక్టు చేయడం కాని, అక్రమ కేసులు బనాయించడం కాని రాష్ట్ర ప్రభుత్వ పరంగా జరగలేదని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఇకపోతే ఏ పంటలు వేసుకోవాలో ట్రాన్స్‌కో అధికారులు చెప్పడం లేదని గౌ.సభ్యులు చెప్పారు. ఈనాడు మంచి ఉద్దేశ్యంతోనే, ప్రస్తుతం ఉన్న కరవు పరిస్థితుల దృష్ట్యా, రైతులు పెట్టిన పెట్టుబడి నష్టపోకుండా ఉండేందుకే వరి వంటి పంటలు పెట్టుకోవద్దని చెప్పడం జరుగుతున్నది. వరి అయితే ఎక్కువ నీరు అవసరం అవుతుంది, ఎక్కువ నీరు కావాలంటే ఇప్పుడు ఇస్తున్న తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా కూడ వారికి సరిపోదు. అందుకనే వీలైనంతవరకు ఆరుతడి పంటలు వేసుకొంటే కరెంట్ సరిపోతుంది, పంట దిగుబడి కూడ బాగా వస్తుంది, కాబట్టి రైతుకు ఇబ్బంది కలుగదు అని సదుద్దేశ్యంతోనే ట్రాన్స్‌కో అధికారులు రైతులకు పంట మార్పిడి విధానం గురించి వివరిస్తున్నారు.

బిల్లుల వసూలు గురించి గౌ.సభ్యులు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతాంగం నుండి నిర్బంధపు వసూళ్లు చేయవద్దని ఖచ్చితంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈనాడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి సహాయం చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం . గౌ.సభ్యులు తీసుకొని వచ్చిన నాన్-అఫీషియల్ రిజల్యూషన్‌నుకు ప్రభుత్వ పరంగా పూర్తి సమాధానం చెప్పడం జరిగింది. కాబట్టి నాన్-అఫీషియల్ రిజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా మీ ద్వారా గౌ.సభ్యులను కోరుతున్నాను.
మ. 12.10

శ్రీ నోముల నరసింహయ్య :- మంత్రి గారెప్పుడూ మాటలతో తరిమేస్తారధ్యక్షా. నేను చెప్పేది ." కరెంటుపై తత్తరపడిన ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రిని నిలదీసిన నల్లగొండ జిల్లా రైతులు. ధర్నా చేస్తున్న మెదక్ జనం. బిల్లులు వసూళ్ల లో అధికారుల దౌర్జన్యం. 9 గంటలు కరెంటు సరఫరా కావడం లేదని గుండాలలో ముఖ్యమంత్రిపై వాదనకు దిగిన మహిళలు." . (ఒక వార్తా పత్రిక తీసి, చదివేరు.)

నేనెందుకంటున్నానంటే, ఇది నా ఒక్కడి ఆందోళన కాదు. రైతులందరూ ఈ విధంగా ఆందోళన పడుతున్నారు. మహిళలు, ఆఖరుకి ముఖ్యమంత్రిని అడ్డుకున్నారు. ఇప్పటికీ మంత్రి గారంటున్నారు. నేను కోరేది, రేపు మన హౌస్‌కు సెలవు. దయచేసి నా నియోజకవర్గంలో గేదెపల్లెకు వస్తే, మీ పార్టీ మండలాధ్యక్షుడి చేత చెప్పిస్తాను. ఆయన స్వంత ఊరు. నా పార్టీకి చెందిన ఎక్కువ ఉన్న కొప్పోలులో ఏ విధంగా వసూలు చేస్తున్నారో చూద్దురు గాని. కడతామన్న వాడి వద్ద తత్కాల్ తీసుకున్నారా? కట్టని వాడి వద్ద గోళ్లూడగొట్టి తీసుకున్నారా లేదా? రెండు మూడు సంవత్సరాలు నడుపుకున్నవాడిని రెగ్యులర్ చేయకుండా వసూలు చేశారా లేదా? ఇవన్నీ ఈ నాలుగ్గోడల మధ్య హౌసులో చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో, అల్లాడిపోతున్న రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రయత్నించాలి. ఈ విద్యుత్ సమస్య కూడా రైతుల ఆత్మహత్యలలో భాగంగా మారిపోతే ఎట్లా? నకిలీ విత్తనాలతో పైర్లు వేసుకుని, అవి ఎండిపోయి, రైతు మునిగిపోతున్నాడు. తీర్మానం విత్‌డ్రా చేసుకోవడం కాదు. ఈ ప్రభుత్వానికి కనీసం కనువిప్పు కలగాలని అడుగుతున్నాను. మీ తప్పు వల్ల పంటలు ఎండిపోతున్నాయి. మీ ఇర్రెగ్యులర్ సప్లయి వల్ల ఎండిపోతున్నాయి. మీరు రైతు చేత అగ్రిమెంటు రాయించుకుని, దాని ప్రకారం నువ్వు ఫాలో కావాలి, అంటున్నారు. మీరు ఫాలో కాకపోతే మాత్రం నష్టపరిహారం ఇవ్వరు. ఈ మధ్య సబ్ స్టేషన్సులో మీటర్సు పెట్టారు. తక్కువైందో ఎక్కువైందో మీటర్సు చెబుతాయి. ఏ రూపంలో తక్కువ వచ్చినా అడగడు. ఎక్కువ వస్తే అడుగుతాడు. 9 గంటలకు మించేది లేదు. అదీ ఐదారు స్పెల్స్‌లో. రాత్రిపూట ఏ ఫారం సర్వెంట్ పని చేసే పరిస్థితి వుంది? స్వంత రైతు అయినా మనం ఇచ్చే కరెంటుకు ఇదే పరిస్థితి. అడవికి పోతే అక్కడా కరెంటు లేక, ఇంటికి వస్తే ఇక్కడా సుఖం లేని పరిస్థితి. నువ్వు చేస్తున్న తీరు ఇది. మీరేమనుకుంటున్నా సరే.

మీరు మెట్ట పైర్లు వేసుకోమని అంటున్నారే తప్ప ఏ పంట వేసుకోవాలో మీరు చెప్పడం లేదు. నేను రైతును. సిద్ధంగా ఉన్నాను. మీరు సర్కారు కదా. ఫలానా పంట వేసుకోమని అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు చెప్పాలా వద్దా? నీరు పెట్టుకుంటే ఒక్క మడి పారుతుంది, దానికి బదులు నీ మెట్ట పంటకు ఈ విత్తనాలు ఇస్తున్నాము, ఈ విత్తనాలకు సబ్సిడీ ఇస్తున్నాము, చేతనైతే ఖరీదు చేసుకో – అని ప్రత్యామ్నాయం చెప్పాలి గానీ, ఇటువంటి నిరుపయోగమైన విధానాలను ప్రభుత్వం చేస్తూ వుంటే ఎట్లా? ఈ ప్రభుత్వాన్ని కూడా ఎన్‌జీవో లకు ఇస్తారా? కాబట్టి ప్రజలు, రైతులు పడుతున్న ఆందోళన కొద్దీ, వినియోగదారులు పడుతున్న ఇబ్బందుల కొద్దీ ఈ అనధికార తీర్మానాన్ని పెట్టాము. దీనిని పాస్ చేయాల్సిందిగా సభను కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు :– అధ్యక్షా, గౌరవ సభ్యులకు మరో సారి మనవి చేసేది, నిర్బంధ వసూళ్లను డ్రాట్ వచ్చినప్పటి నుంచి చేయకూడదని ఖచ్చితమైన ఆదేశాలిచ్చాం.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :– ఇది ప్రతి చోటా జరుగుతోంది. వసూళ్లు చేయంది ఎక్కడ?

శ్రీ కె. సుబ్బారాయుడు :– నోముల నరసింహయ్య గారు, మైసూరారెడ్డి గారు ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఇటువంటి వాటి గురించి చెబితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. 9 గంటల కరెంటు గురించి కూడా చెప్పడం జరిగింది. కాని సరిగ్గా రావడం లేదంటున్నారు. మనందరకూ తెలుసు. ఈనాడు మన ప్రాజెక్టులలో నీరు లేక హైడల్ జనరేషన్ పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రంలో తీవ్రమైన డ్రాట్ పరిస్థితులు రావడం వల్ల ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల, కరెంటు అవసరాలు ఎక్కువైన పరిస్థితులలో, మనం మిగిలిన డొమెస్టిక్ గాని, ఇండస్ట్రీకి గాని కట్ చేసి, మాగ్జిమం రైతుకు 9 గంటలు ఇవ్వడానికి ప్రయత్నం చేశాం. సబ్ స్టేషన్సులో మీటర్సు పెడుతున్నారు, దీని మూలంగా ఎక్కువ కరెంటు ఖర్చయిపోతుందని, రావలసినంత రాకుండా కట్ చేస్తున్నారని నరసింహయ్య గారు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. సబ్‌సెంటర్సులో మీటర్సు పెట్టిన మాట వాస్తవం. ఎంత పవర్ ఇస్తున్నాము, ఎంత కన్స్యూమర్ కోసం పెడుతున్నాము తెలియడం కోసం పెట్టుకున్నాం. అందువల్ల రైతాంగానికి ఒక్క సెకను కూడా తక్కువ చేయాలనేది ప్రభుత్వానికి లేదు. అందరికీ తగ్గించినప్పటికీ రైతాంగానికి ఖచ్చితంగా 9 గంటలూ పవర్ సప్లయి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా వ్యవసాయదారులకు ఏ పంట వేసుకోవాలనే దానిలో సరైన విధంగా తెలియజేయడం లేదని అంటున్నారు. ఆల్‌రెడీ అగ్రికల్చర్ డిపార్టుమెంటు కొంతవరకూ ఎక్సర్‌సైజ్ చేసి, కరపత్రాల ద్వారా గ్రామాలలో, గ్రామ సభల ద్వారా ఎడ్యుకేట్ చేయడం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని విస్తృతంగా చేసి, పూర్తి అవగాహన చేయడానికి చూస్తామని ప్రభుత్వపరంగా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, రైతాంగం విషయంలో నూటికి నూరు శాతం అన్ని రకాలుగా పూర్తి న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాబట్టి నోముల నరసింహయ్య గారు ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :– అధ్యక్షా, నేను తమరిని కోరేది, మీటర్సు తిరగడం లేదు. వినియోగదారుడు దరఖాస్తు పెట్టుకున్నాడు. డిడి కడుతున్నాడు. అయినా మీ విజిలెన్సు వారు గుడిసెల మీద పడుతున్నారు. పేదవాడి ఇంటి మీద పడుతున్నారు. వేలకు వేలు జుర్మానా వేస్తున్నారు. మీ, నా భేదం లేకుండా పచ్చ, ఎర్ర రంగు అనేది లేకుండా వేస్తున్నారు. దాని విషయం ఆలోచించమని చెబుతున్నాను. వాళ్లు తమ ఇళ్లు వదలిపెట్టిపోయే ప్రమాదం ఉంది. నాకు ఒక జీపు డ్రైవరున్నాడు. మాజీ ఎంపీటీసీ బోర్డుకి. అతని ఇంటికి మీటరు తిరగడం లేదని 20 వేల రూపాయల బిల్లు వేశారు. అతనిది గుడిసె. దాన్ని అమ్మినా రూ.20 వేలు రాదు. తప్పు జరుగుతోందని స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. తండుపట్ల విలేజ్‌లో జరిగిందిది. వేలాది రూపాయల పెనాల్టీ విషయంలో ఆలోచించడం లేదు.

ఇంకొకటి. అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారు తయారు చేశారట. రూ.5 కోట్ల కు గోనె సంచులు కొంటే, దానిలో కోటిన్నర మాయం అయినట్లుంది. మాయమే మాయం. జరిగింది లేదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారిచ్చిన సబ్సిడీ విషయానికొస్తే, ట్రాక్టర్ మౌంట్ చేసే స్ప్రేర్స్ వచ్చాయి. ఇవి చాలా పవర్‌ఫుల్‌గా కొడతాయి. దీనిని బయట కొనుక్కుంటే షో రూంలో రూ.7,500. సబ్సిడీ ఎంత అంటే, రూ.12 వేలు అవుతుంది రెండూ కలిపి. అంటే నీ సబ్సిడీ ఎంత రైతుకు? ఎవరు మేస్తున్నారో చూడు. అందుకని, ప్రభుత్వ విధానాలలోలోపం ఉంది. అర్థం చేసుకోవాలి దయచేసి. ఈ విద్యుత్ బకాయిల వల్ల అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. అనేక రకాల పెనాల్టీలతో జైలుకి పోతున్నవాళ్లున్నారు. గోళ్లూడగొట్టి బ్లాక్‌మెయిల్‌కు గురి అవుతున్నారు. మీ కార్యకర్తలే చెబుతున్నారు. ఈనాడేదో చేతిలో బియ్యం ఆడుతున్నట్టున్నాయి, అందుకే చెప్పని పరిస్థితి ఉంది. అందుకని ఇప్పటికైనా ఆలోచించండి. నిర్బంధ వసూళ్లు చేసే పరిస్థితి ఉంది. అలా నిర్బంధంగా వసూళ్ల వల్ల ఇబ్బందులకు గురి చేసే దాని మీద ఖచ్చితంగా ఈ తీర్మానాన్ని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, డ్రాట్‌ను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా బలవంతపు వసూళ్లు చేయవద్దని ఆదేశాలు జారీ చేయడంతో బాటు దానిని ఇంప్లిమెంటు చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నామని చెబితే, రాంగ్ బిల్లింగ్ వచ్చిందని, వారి డ్రైవరుకు రూ.20 వేలు బిల్లు వచ్చిందంటున్నారు. ఈనాడు బిల్లింగ్ విధానంలో చాలా మార్పులు తెచ్చాము. గతంలో వలే కాకుండా ఈనాడు స్పాట్ బిల్లింగ్ విధానాన్ని పెట్టాం. దీని మూలంగా మీటరు రీడర్సు డైరెక్టుగా ప్రతి ఇంటికి వెళ్లి రీడింగు తీసుకోవడం వల్ల కన్స్యూమరు కూడా అక్కడ ఉండటం వల్ల ఎంత కాలిందో పూర్తిగా క్లారిటీ కన్స్యూమర్‌కు ఉండే విధంగా సౌకర్యం కలగజేశాము. అయినప్పటికీ ఏదైనా మార్పులు వస్తే, అంటే గత నెలలో వచ్చిన బిల్లు కంటే 25 శాతం ఎక్కువ వస్తే దానిని ఒకసారి స్పెసిఫిక్‌గా వెరిఫై చేయాలని, అలా చేయకుండా కన్స్యూమర్‌కు ఇవ్వవద్దని ఆర్డర్సు జారీ చేయడం జరిగింది. అలా వచ్చినపుడు మీటర్‌ను వెరిఫై చేసి, బిల్లు రిలీజు చేయమని చెప్పాం.

అలాగే, అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారి గురించి గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను వారి దృష్టికి తీసుకు వెళ్లి వాటిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రైతుల విషయంలో పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ప్రభుత్వం ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఈ రిజల్యూషనును విత్‌డ్రా చేసుకోవాలని గౌరవ సభ్యులు నోముల నరసింహయ్య గారిని కోరుతున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు బలవంతపు వసూళ్లను ఆపు చేయమని ఆదేశాలిచ్చినట్లు చెబుతున్నారు. ఎప్పుడు ఆ ఆర్డర్సు ఇష్యూ చేశారు? ఎవరైనా అధికారులు అలా బలవంతపు వసూళ్లు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటారా?

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చెప్పిన దానికి అదనంగా యాడ్ చేస్తున్నాను. అయ్యా, మీరు ఈ మాట అనబట్టి 3 నెలలయ్యింది. మా వద్ద వసూళ్లు చేయడం జరుగుతోంది. రిటెన్‌గా ఆర్డర్సు పంపేరు కాబట్టి దానిని సభ ముందు ఉంచుతారా? ఇప్పటికైనా సరే మీ వాళ్ల తప్పుతో మీటర్సు ఎరక్టు చేసినదానికి వేలాది రూపాయలు పెనాల్టీ వేయబడిన వాళ్లను మీరు రక్షించడానికి ప్రయత్నం చేస్తారా?

మ. 12.20

శ్రీ కె. సుబ్బారాయుడు :- మొన్న డ్రాట్ వచ్చిన సమయం నుంచి కూడా బలవంతపు వసూళ్లు అన్నీ నిలుపుదల చేయడం జరిగింది. ఆల్‌రెడీ ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. ఆ విధంగా ఖచ్చితమైన నిర్ణయం తీసుకుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఖచ్చితంగా దానిని అమలు చేస్తామని చెబుతున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి ః– ఆ నిర్ణయం విషయంలో ఆదేశాలేమైనా ఇచ్చారా? మౌఖికంగా చెబితే వారు వినిపించుకోరు. రాతపూర్వకంగా చెబితే ఒక కాపీ పెట్టండి.

శ్రీ కె. సుబ్బారాయుడు ః– డ్రాట్ ఏరియాస్‌లో బలవంతపు వసూళ్లను ఖచ్చితంగా ఆపివేయమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ ఇన్‌ఫర్మేషను కావాలంటే మైసూరారెడ్డి గారికి పంపిస్తాను.

శ్రీ నోముల నరసింహయ్య ః– వారు చెప్పింది నిండు సభను మిస్‌లీడ్ చేయడమే. అయ్యా, రెవెన్యూ డిపార్టుమెంటు జీవో ఇచ్చింది. దాని నెంబరు 466 గాని 469 గాని అయి వుండాలి. ఆగస్టులో రిలీజు చేశారు. దానిలో విద్యుత్ బకాయిలు గురించి లేదు మహాప్రభో అంటే తమరాలోచించాలి. అది లేదని విద్యుత్ అధికారులంటున్నారు. మీరు సభను మోసం చేస్తున్నారు తప్పు దోవ పట్టిస్తున్నారు. ఒక కాపీ పెట్టండి.

శ్రీ కె. సుబ్బారాయుడు ః– తప్పనిసరిగా గౌరవ సభ్యులు కోరినట్లు పంపిస్తాను. దాపరికం లేదు. ఖచ్చితంగా మేము చెప్పడం జరిగింది. ఆదేశాలివ్వడం జరిగింది. మైసూరారెడ్డి గారికి, నరసింహయ్య గారికి పంపిస్తాను. ఈ రిజల్యూషనును విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను.

CHAIRMAN : Shall I say " with the permission of the House the Resolution was withdrawn."

SRI Nomula NARASIMHAIAH : No Sir, I insist for voting.

CHAIRMAN : The question is :

> " That This House recommends to the Government to stop forcible collection of penalties in the name of Tatkal and also collecion of thousands of rupees as peanalties from consumers basing on the faulty meters fixed by the A.P. Transco."

(Pause)

The motion was negatived and the Resolution was lost.

## 2. అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డుల జారీ గురించి

Sri Sunnam Rajaiah:- Sir, I beg to move

> " That this House recommends to the Government to put an end to the hardships being faced by the poor for not getting the white ration cards on the ground that their houses were locked and to take immediate steps for not issuing white ration cards to all the eligible persons.. "

CHAIRMAN: Motion moved.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):- అధ్యక్షా, రాష్ట్రంలో సుమారు కోటీ 35 లక్షల మంది వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలూ ఉన్నారు. వారందరికీ తెల్ల రేషను కార్డులు ఇవ్వలేదు. ఆ మధ్య కూపన్ను ఇచ్చేటప్పుడు కూలి పనులకు, వ్యవసాయ పనులకు వెడుతూ లక్షలాది మంది తమ ఇళ్లకు తాళం వేసుకుని వెళ్లారు. ఆ పేరుతో వారికి రేషను కార్డులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. నిత్యావసర వస్తువులు కొరకు వారు ఇబ్బంది పడుతున్నారు. గడచిన ఐదారు సంవత్సరాలుగా కొత్త రేషను కార్డులు ఇవ్వలేదు. ఒక కుటుంబం రెండు మూడు కుటుంబాలుగా పెరిగి, సుమారు రెండు కోట్ల మంది అర్హులైన వారికి ఈనాడు రేషను కార్డులు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ అనధికార తీర్మానాన్ని ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి(దొమ్మట) :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు 1998-99లో కిరోసిన్ విషయంలోను, బియ్యం విషయంలోనూ బోగస్ రేషన్ కార్డులను ఏరి వేసే కార్యక్రమంలో బి.పి.ఎల్. వారికి కూపన్సు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు రాజయ్య గారు ఇళ్లకు తాళం వేసిన వారికి ఇవ్వలేదని చెప్పేరు.

అధ్యక్షా, దాదాపు 45 రోజులు, 45 రోజులు, 45 రోజుల వ్యవధిలో 3 సార్లు అక్కడ సర్పంచిని గాని, వార్డు మెంబరును గాని, వి.ఎ.ఓ.ను గానీ ఉంచి వారి సమక్షంలో ఈ బోగస్ కార్డులను తీసివేసి, అర్హులైన వారికి కూపన్సు ఇవ్వడం జరిగింది. వారి ముందట కుటుంబ యజమాని ఫొటోను దఖలు పెట్టడం, వి.ఎ.ఓ గాని, సర్పంచి గానీ, పంచాయతీ మెంబరు గానీ ఐడెంటిఫై చేసి, సంతకం చేస్తే వారికి కార్డు ఇవ్వడం జరిగింది. కూపన్సు ఇవ్వడం జరిగింది. ఇళ్లకు తాళాలు వేసుకున్నా 3 సార్లు 45 రోజుల వ్యవధిగా టైము ఇవ్వడం జరిగింది. వారు హైదరాబాదు వంటి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినా అక్కడ కూడా కార్డు తీసుకోవచ్చు. అక్కడ కూడా రెన్యువల్ అవుతుంది. కాబట్టి గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎవరికీ చేయలేదని మనవి చేస్తున్నాను. అర్హులైన వారికి తెల్ల కార్డులు ఇవ్వడం జరుగుతోంది. తర్వాత ఎంపిహెచ్ఎస్ డాటా కీ రిజిస్టరు వివరాలు అనుసంధానం జరిపే ప్రక్రియ జరుగుతోంది. ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లాలలో ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే రాష్ట్రంలో తెల్ల కార్డులు ఇచ్చే అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేయడమవుతోంది. కాబట్టి గౌరవ సభ్యులు ఈ నాన్ అఫీషియల్ రిజల్యూషనును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, పెద్దలు ముత్యం రెడ్డి గారు చెప్పిన సమాధానంలో వాస్తవం లేదు. అనేక మంది ఇళ్లకు తాళాలు వేసి వెళ్లారు. నిత్యావసర వస్తువులు కొనుక్కోవాలంటే వారికి చాలా ఇబ్బందిగా ఉంది. ఆనాడు లీటరు కిరోసిన్ రూ.9 ఉంటే, ఈనాడది ప్రభుత్వ పుణ్యమా అని రూ.9.30కి పెరిగింది. సామాన్యులు, పేదలు నిత్యావసర వస్తువుల కొరకు, కిరోసిన్ కొరకు వెడితే రేషను ఇచ్చే పరిస్థితి లేదు. అనేక వందల గ్రామాలలో బలహీనవర్గాలు, ఇతర పేదలు నివాసం ఉన్న ప్రాంతాలలో రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారు. రెండవ సారి, మూడవ సారి బ్రతిమలాడినా రెవెన్యూ సిబ్బంది మీరు లేరని, దరఖాస్తులను చెత్త బుట్టలో పడేశారు. ఈనాడు వందల, వేల గ్రామాలలో పేదలు పలు అవస్థలు పడుతున్నారు. అందుకని ఈ సభ ద్వారా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అర్హులైన పేదలను వెరిఫై చేసి, వారికి తెల్ల రేషను కార్డులను ఇవ్వాలని కోరుతూ, ఈ తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని రెండు విషయాలు అడుగుతున్నాను. ఒకటి, ఈ తెల్ల రేషను కార్డులు తీసుకుని కూపన్సు ఇచ్చే సందర్భంలో అర్హులైన వారు గ్రామాలలో లేక వలస పోవడం వల్ల వారికి కూపన్సు ఇవ్వడం లేదు. ఉదాహరణకు నా నియోజకవర్గం మరిపెడ మండలంలో ఇంకా వెయ్యి మందికి తెల్ల కార్డుల స్థానంలో కూపన్సు ఇవ్వలేదు. జనవరి నుంచి బియ్యం ఇవ్వడం లేదు. అలాగే కొరివి మండలంలో 4 వేల తెల్ల కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టరుకు, ఎమ్మార్వోకు రాశారు. ఇటువంటి వారికి ఎప్పటిలోగా కూపన్సు ఇస్తారు? ఎందుకంటే గ్రామాలలో కూలీలకు పనులు దొరకడం

లేదు.  రైతులకు పంట ఎండిపోయిన పరిస్థితుల్లో కనీసం వారికి చౌక ధరకు బియ్యం లేకపోతే ఎట్లా?  కిరోసిన్ దొరకకపోతే ఎట్లా? అందుకొరకు మంత్రి గారికి మనవి చేస్తున్నాను.
మ . 12 . 30

తెల్ల కార్డులు కలిగిన పేదలు  ఈ సంవత్సరానికి కూపన్స్ అడిగితే ఇవ్వని పరిస్థితి ఉంది .  ఎంపిహెచ్ సర్వే ప్రకారం మీదగ్గర తెల్లకార్డులు కలిగిన వారు ఎంతమంది ఉన్నారనేది గుర్తించారా ?  ఎప్పటివరకు తెల్లకార్డులు ఇస్తారు ?  దయచేసి గౌరవ మంత్రిగారు విశదంగా సమాధానం చెప్పాలి . తెల్లకార్డులు కలిగిన మిగిలిన వారికి కూపన్లు ఇస్తారా ?

శ్రీ సి ముత్యం రెడ్డి :  అధ్యక్షా,  గౌరవసభ్యులు చెప్పినట్లు మల్టీ పర్పస్ సర్వే చేయడం జరుగుతోంది .  గౌరవ ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం అదే .  అర్హులైన వారికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో  ఈ జన్మభూమిలో వచ్చి 1 లక్ష, 632  దరఖాస్తులను సర్వేచేసి, కీ లిస్ట్ చేసి ఆ ప్రకారంగా ఇస్తాము .  ఇప్పటివరకు తూర్పు గోదావరి, ఖమ్మం జిల్లాల్లో సర్వే జరిగింది .  రాష్ట్రమంతా చేసిన తరువాత ఇవ్వడం జరుగుతుంది  రాజయ్యగారు కోరినట్లు మంచి ఉద్దేశ్యంతో వైట్‌కార్డులు ఇవ్వా లని గ్రామ సర్పంచ్ గానీ ,  విఏవో గానీ సంబంధిత సభ్యుల ముందుగానీ ఇచ్చి వాటి ఫోటో కాపీల ద్వా రా 16 మాసాలకు ఒకసారి కూపన్లు ఇవ్వడం జరుగుతుంది .  ఎవరికీ అన్యాయం చేయాలనే ఉద్దేశ్యం లేదు .  మల్టీ పర్పస్ సర్వే పూర్తయిన వెంటనే కార్డులు ఇవ్వాలనేదే ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం .

శ్రీ నోముల నర్సింహయ్య :  నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేది, నల్గొండ జిల్లాకు సంబంధించి జాయింట్ కలక్టరు గారి దగ్గర మండల సర్వసభ్య సమావేశానికి రిజల్యూషన్ పాస్ చేసింది .  ఆ ఎంఆర్‌వో పంపిన రిపోర్టు ఉంది . ఆయన ఇక్కడ ఎసి గారు గానీ, మినిస్టరుగారు, అధికారులు గానీ డైరెక్షన్ ఇస్తే తప్ప ఏమీ చేయలేము అంటున్నారు .  ఇది వాస్తవంగా అక్కడ వున్న పరిస్థితి .  మంత్రిగారికి పేదల బాధలు బాగా తెలుసు .  వారు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వారే .  కాబట్టి వాస్తవ పరిస్థితులు చెబుతూ, జిల్లా కలక్టరుకు స్పెసిఫిక్ డైరెక్షన పంపుతూ ఇవ్వండి .  ఎవరయినా ఆ రకంగా ఉంటే మీ ఎంఆర్‌వో ఎంక్వయిరీ చేసుకుని 5 లక్షల పై చిలుకు బోగస్ కార్డులు తీసివేశారు .  ఏ రకంగా ఆ తీర్మానం కోసమయినా సరే జిల్లా కలక్టరుగారికి ఆదేశాలు ఇస్తారా ?  అట్లా ఇవ్వడం వలన కొంతమందికయినా లాభం కలుగుతుంది . గ్రామానికి 10, 15 మంది కంటే వుండరు .  వారు అతి పేద కుటుంబాలకు చెందిన వారు .

శ్రీ సి ముత్యం రెడ్డి :  బిలో పావర్టీ లైన్ లో వున్న వారికి వైట్ రేషన్ కార్డులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే గౌరవ ముఖమంత్రిగారు సర్వే జరిపించుతునారు . ఇప్పటివరకు 2 జిల్లాల్లో పూర్తయింది .  మొత్తం పూర్తయిన తరువాత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము తప్ప వేరే ఉద్దేశ్యం లేదు .  కార్డు కలిగిన వారు ఎక్కడికయినా వలసపోయినా ఆ కార్డును అక్కడకు ఎక్ఛేంజి చేసుకోవచ్చు .  వారు ఉంటున్న గ్రామంలో ఆ కార్డులు ఇస్తే క్యాన్సిల్ చేసి కొత్తకార్డులు ఇస్తారు .  అర్హులైన వారికి కార్డులు ఇచ్చి బోగస్ ఏరివేయడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప వేరే ఉద్దేశ్యం లేదు .  కూపన్లకు సంబంధించి కిరోసిన్, బియ్యం వంటికి కొనుక్కునే వారికి త్వరలోనే సర్వే చేసి న్యాయం చేస్తాము .

శ్రీ నోముల నర్సింహయ్య :  మా ప్రాంతంలో సంవత్సరానికి రెండు మాసాలు సీజన్లో కృష్ణా, గుంటూరు వంటి ఎగువప్రాంతాలకు వెళ్లివస్తారు . 45 రోజులలో మూడుసార్లు కడక్ట్ చేసినా వాస్తవంగా వారు అక్కడ దొరకకపోవడం వలన ఇవ్వలేదు .  వారికి ఇప్పుడు పని ఉండదు .  అక్కడ వున్న వ్యవసాయ కార్మికులకు కార్డులు వున్న వారికి గత సంవత్సరం కూపన్లు ఇచ్చారు .  ఈ సంవత్సరం ఇవ్వలేద ు .  దీనిపై స్పెసిఫిక్ డైరెక్షన్ ఇస్తారా ?  మీరు కావాలని ఉద్దేశ్యపూర్వకంగా చేశారని మేము

అనడంలేదు . వలస పోవడం వలన నష్టం జరిగింది . ఇబ్బంది పడుతున్నారు . ఈ ప్రత్యేకమైన పరిస్థితిపై డైరెక్షన్ ఇస్తారా ? తమకు కూపన్లు కావాలని వీరంతా ఎదురుచూస్తున్నారు .

శ్రీ సి ముత్యం రెడ్డి ః ప్రభుత్వ ఉద్దేశ్యం బోగస్‌కార్డులు తీసివేసి బిలో పావర్టీ లైన్‌లో ఉన్నవారికి వైట్‌రేషన్ కార్డులు ఇవ్వడం తప్ప వేరొకటి కాదు . మొత్తం సర్వే అయిన తరువాత మల్టీ పర్పస్ కార్డులు ఇస్తాము . ఈ తీర్మానాన్ని వాపసు చేసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య ః అతి ముఖ్యమైన నిత్యావసర వస్తువులు తీసుకునే రేషన్‌కార్డుకు సంబంధించి 45 రోజులు ఇనస్పెక్షన్ చేశారు ఇప్పుడు లేదని అంటున్నారు . సిబ్బంది, డీలర్లు కుమ్మక్కయి, వారంతా ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చి అనేక గ్రామాల్లోని చౌకడిపోలలో ఇదే పరిస్థితి ఉంది . దీనివలన పేదలు చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి తీర్మానాన్ని యధాతధంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః మంత్రిగారికి మనవిచేసేది, డీలర్స్‌కు సంబంధించినంతవరకు వారిని అన్ని రకాల బియ్యం కొనుగోలు చేయాలని చెప్పి కనీసం కమీషన్ ఇవ్వని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్నారు . వారి విషయం ఆలోచించి, ప్రజా పంపిణీ సక్రమంగా జరగాలంటే పంపిణీ చేసేవాడికి కడుపు కాలకుండా ఉండాలి . అప్పుడే లంచగొండితనం చేయకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిని తప్పకుండా పరిశీలించాలి . ప్రభుత్వం అనేక రూపాలుగా ఈ విషయం ఆలోచించి, వెంటనే వైట్ రేషన్ కార్డులు ఇస్యూ చేయడం వలన మంచిపేరు వస్తుంది కాబట్టి అది కూడా గమనించమని కోరుతున్నాను .

CHAIRMAN: The question is:

" That this House recommends to the Government to put an end to the hardships being faced by the poor for not getting the white ration cards on the ground that their houses were locked and to take immediate steps for not issuing white ration cards to all the eligible persons.. "

(PAUSE)

The motion was negatived and the resolution was lost.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాళాశాలలో ప్రవేశానికి ఇంటర్మీడియట్ మార్కులకు వెయిటేజ్ నిచ్చుట గురించి

CHAIRMAN: Now, we will take up the first subject that is posted under Rule 304 i.e., to raise the matter regarding awarding of weightage for Intermediate marks for admission into engineering colleges in the State.

శ్రీ డా కె హరిబాబు (విశాఖపట్నం)ః అధ్యక్షా, నేను ఇప్పుడు ప్రస్తావించే అంశం రాష్ట్రంలో వున్న లక్షలాదిమంది ఇంటర్మీడియట్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మనసులలో మెదులుతున్న అంశం . ప్రతి విద్యార్థి జీవితంతో ఈ ఇంటర్మీడియట్ అనే ఒక అత్యంత కీలకమైన మలుపు తప్పే దశ . ఏ యువకుడయినా తన జీవితంతో ఎటువంటి లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకోవాలి తాను ఒక ఇంజనీరుగా తయారుకావాలా ? లేకపోతే డాక్టరు కావాలా, లేకపోతే శాస్త్రవేత్త గా

తయారుకావాలా అని జీవిత లక్ష్యాన్ని ఎంచుకునే దశ . అటువంటి దశలో అనేకమంది విద్యార్థులు ఈ రోజు వైద్యవృత్తిలోనో, లేక ఇంజనీరింగ్ వృత్తిలోనో ఉండాలీ, లేకపోతే వారి తల్లిదండ్రుల ఆకాంక్షలు వారియొక్క పిల్లలను ఉన్నతవిద్యకు తీసుకుని వెళ్లి, డాక్టరుగా, ఇంజనీరుగా, శాస్త్రవేత్తగా తయారుచేసి, వారియొక్క భావిజీవితాలలో ధ్యేయాన్ని, ఈ స్థానానికి వెళ్లాలనే ఆకాంక్ష ప్రస్తుతం ఉంది .

ను.12.40

అటువంటి విద్యార్థుల యొక్క భవిష్యత్తును మనం తీర్చిదిద్దే దిశలో తీసుకునే నిర్ణయాలు సరియైన పద్ధతులలో లేకపోతే మనం లక్షలాది మంది భావి భారత పౌరుల జీవితాలను సరియైన దిశలో నిర్ణయించిన వారం కాదు. మనం ఏవైతే నిర్ణయాలు తీసుకుంటున్నామో, వాటివల్ల మంచి ఫలితాలు వచ్చి, వారియొక్క జీవితాలు మంచిగా తయారు కావాలని కోరుకుంటున్నాము. నాకు నిన్నటివరకూ ఈ ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాన్ని ఏ విధంగా నిర్ణయించాలి అనే ఆలోచన తీసుకునే నిర్ణయం, బాధ్యత ఎవరు చేస్తారో నాకైతే స్పష్టంగా అర్థం కాలేదు.

ఈ 304 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసు ద్వారా జరిగే చర్చ సందర్భంగా నాకు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ఈ విషయాన్ని సాంకేతిక విద్యాశాఖా మంత్రిగారు నిర్ణయిస్తారని. నిన్నటిదాకా నేను ఉన్నత విద్యాశాఖామంత్రి గారు నిర్ణయం చేస్తారని అనుకున్నాను. లేకపోతే ఇద్దరూ కలసి నిర్ణయం చేస్తే బాగుంటుంది. ఈ ఎంసెట్‌లో ఇంజనీరింగ్ అడ్మిషన్, అగ్రికల్చర్ అడ్మిషన్, మెడికల్ అడ్మిషన్ – మూడు శాఖల యొక్క మంత్రుల పరిధి ఇమిడి వుంది.

ఏది ఏమైనా, అగ్రికల్చర్ ఎంట్రెన్స్, మెడికల్ ఎంట్రెన్స్‌ల జోలికి పోకుండా ఈనాటి ఈ చర్చను ఇంజనీరింగ్ విద్యార్థుల యొక్క అడ్మిషన్ విషయం వరకు పరిమితం చేయదలచుకున్నాను. మంత్రిగారు ఇచ్చిన వివరణ పత్రంలో చాలా విషయాలను చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో వచ్చిన మార్కులను బట్టి ఎంసెట్ పరీక్షలో వెయిటేజ్ ఇవ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వం ముందుకు వచ్చింది. దాని గురించి మేము ఆలోచిస్తున్నామని వారు చెప్పారు. అది చెబుతూ ఇంకొక విషయం కూడా చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలను మేము కట్టుదిట్టంగా నిర్వహించబోతున్నాము, ఆ విధంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను కట్టుదిట్టం చేసి, ఎటువంటి అవకతవకలూ లేకుండా, కాపీయింగ్ లేకుండా, జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి ఒ.ఎం.ఆర్. మార్క్స్ ద్వారా కోడింగ్ ప్రవేశపెట్టి, ఎవరైనా విద్యార్థులకు అనుమానం వస్తే, వారు వ్రాసిన ఆన్సర్ షీట్ ఫొటో కాపీ ఇచ్చి, అత్యంత పారదర్శకతతో పరీక్షలు నిర్వహిస్తామని, కలెక్టర్లకు అధికారాలను ఇస్తున్నాము, మన చట్టాలలో వున్న అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. చాలా సంతోషం.

మా అందరి కోరిక కూడా ప్రభుత్వం అర్హత, ప్రవేశ పరీక్షలను, ఎటువంటి అవకతవకలూ లేకుండా, బ్రహ్మాండంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఆ విధంగా జరగాలని మా ఆకాంక్ష. నేను ఇక్కడ ఒక ప్రశ్న అడుగుతున్నాను. మేము కట్టుదిట్టంగా పరీక్షలను నిర్వహిస్తామని చెప్పే పరీక్ష మీద మీకు నమ్మకం వున్నట్లయితే, మేము సరియైన విధానంలో విద్యార్థుల యొక్క దక్షతను నిర్ణయించే విధంగా నిర్వహిస్తామని మీకు కనుక నమ్మకం వుంటే ప్రవేశ పరీక్షకు అర్హత పరీక్షలో వచ్చిన మార్కుల వెయిటేజ్ నూటికి నూరు శాతం పెట్టండి.

మనకు ప్రవేశపరీక్ష ఎందుకు ? మనం చేసే పరీక్షా విధానం సరిగా లేదని అనుమానం వస్తే, ఈ పరీక్ష వల్ల ఉపయోగం లేదని, ఇది నిరర్ధకమనే భావన వుంటే, ఆ ప్రవేశ పరీక్షను పెట్టండి. మనం మంచి విద్యా బోధన చేస్తున్నాము, సక్రమంగా పరీక్షలను నిర్వహిస్తున్నాము, చాలా బాగా వేల్యువేషన్ చేస్తున్నాము, జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాము అని అనుకున్నపుడు, మీకు ఆ

నమ్మకం వున్నపుడు ప్రవేశ పరీక్ష అవసరం వుంటుందా అని ఆలోచించాలి. ప్రవేశ పరీక్ష అవసరం వుందా లేదా అనేది నిర్ధారించడానికి రెండు విషయాలను చెబుతాను.

1970లో, సరిగ్గా 32 సంవత్సరాల క్రితం నేను ఇంజనీరింగ్ కాలేజ్‌లో మొదటి సంవత్సరంలో ప్రవేశం చేసినపుడు ఆనాడు వున్న అర్హత పరీక్ష ఆధారంగానే సీటు తెచ్చుకున్నాము. అప్పుడు ఈ రాష్ట్రంలో 6 కాలేజీలు మాత్రమే వుండేవి, 1000 సీట్లు వుండేవి. ఆ రోజు ప్రవేశ పరీక్ష లేదు. పి.యు.సి. పరీక్ష ఆధారంగా కాని లేక అప్పుడే వచ్చిన ఇంటర్మీడియట్ పరీక్ష ఆధారంగా కాని అడ్మిషన్స్ నడిచేవి. కాని మన రాష్ట్రంలో 1994-95 వచ్చేసరికి 32 కాలేజీలు వచ్చాయి, 9,335 సీట్లు వచ్చాయి. 2002 సంవత్సరం వచ్చేసరికి 217 కాలేజీలు వచ్చాయి, 62,750 సీట్లు ఈనాడు లభ్యంగా వున్నాయి. ప్రవేశ పరీక్ష ఎప్పుడు పెడతారంటే, సీట్ల లభ్యత సంఖ్య తక్కువగా వుండి, ఈ ప్రవేశం కావాలని కోరుకునే విద్యార్థుల సంఖ్య లభ్యత కంటే ఎక్కువగా వుంటే, ఎవరికి ఈ సీటు రావాలని నిర్ణయించడం కోసం ఒక ప్రవేశ పరీక్ష పెడతాము.

కాని ఈ రోజు రాష్ట్రంలో 217 కళాశాలల్లో 62,750 సీట్లు వుంటే, ఈనాటికి కూడా దాదాపుగా 10,000 సీట్లకు పైగా ఖాళీగా వుండిపోతే, అభ్యర్థులు లభ్యం కాకుండా వుంటే, మనం పెట్టే ప్రవెశ పరీక్ష ఆవశ్యకత ఏమిటి అనేది ఉత్పన్నం అవుతుంది. ఇటీవల లా కాలేజీలు చాలా వచ్చాయి. లాసెట్ ఎంట్రెన్స్ టెస్ట్ పెట్టారు. కాని లాసెట్‌లో పాస్ అయిన విద్యార్థుల సంఖ్య, లా కాలేజీలలోని సీట్ల సంఖ్య కంటే తక్కువగా వుంది. అడ్మిషన్లు అడిగే నాథుడు కూడా లేకుండా పోయాడు. కనుక లా కాలేజీలను మూసివేసే పరిస్థితి వచ్చింది. అటువంటి పరిస్థితులలో లాసెట్‌ను పూర్తిగా ఎత్తివేసే పరిస్థితి వచ్చింది.

ఈనాడు ఇంజనీరింగ్ కళాశాలల్లో కూడా అనేక సీట్లు ఖాళీగా వుండి, ఎంసెట్‌లో అర్హత సంపాదించిన వారందరికీ కూడా కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ, ఆ సీట్లను తీసుకునే విద్యార్థులే లేనపుడు ఈ ఎంట్రెన్స్ పరీక్ష యొక్క ఆవశ్యకత వుందా అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఇటీవలి కాలంలో మనం పేపర్లలో చూసాము. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు మా కాలేజీలలో సీట్లు నిండడం లేదు, మా కాలేజీలలో సీట్లు పూర్తిగా నిండి ట్యూషన్ ఫీజులు వసూలు చేసుకునే పరిస్థితులు లేకపోతే మా కాలేజీలను నిర్వహించడం కష్టం, ఇప్పటికే కాలేజీలు ఎక్కువై, సీట్లు నిండడం లేదు కాబట్టి రాబోయే రోజులలో ఇంజనీరింగ్ కాలేజీలకు 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' ఇవ్వవద్దని ముఖ్యమంత్రిగారిని కలిసి మెమొరాండం సమర్పించిన విషయాన్ని మనం మరచిపోకూడదు.

అటువంటి సందర్భంలో సీట్ల లభ్యత ఎక్కువగా వుండి, ఆ సీట్లను ఆశించే విద్యార్థుల సంఖ్య తక్కువగా వున్నపుడు ప్రవేశ పరీక్ష అవసరం వుందా అనేది ఆలోచించాలి. ఇక రెండో అంశం ఏమిటంటే, నేను ప్రవేశ పరీక్షకు పూర్తిగా వ్యతిరేకమని కాని, ఎక్కడా ప్రపంచంలో ప్రవేశ పరీక్ష పెట్టడం లేదని చెప్పడం లేదు. ప్రవేశ పరీక్షలు వున్నాయి. ప్రపంచంలో పాశ్చాత్య విశ్వవిద్యాలయాలలో కూడా పెడుతున్నారు. విశ్వవ్యాప్తంగా పెడుతున్నారు. మన దేశంలో వుండే విద్యార్థులు కూడా జి.ఆర్.ఇ. పరీక్షలను, జి-మేట్ పరీక్షలను వ్రాస్తున్నారు.

మనం ఏ లక్ష్యం కోసం ప్రవేశ పరీక్ష పెడుతున్నామో, ఆ లక్ష్యం ఎంసెట్ పరీక్ష ద్వారా నెరవేరడం లేదు. ఎక్కడ ఏ ప్రవేశ పరీక్ష పెట్టినా, జి.ఆర్.ఇ.,కాని, జి-మేట్ కాని, 3 విషయాల మీద విద్యార్థులను పరీక్ష చేస్తారు. ఒకటి, అర్థమెటిక్ రీజనింగ్, రెండు ఎనలిటికల్ ఎబిలిటీ, మూడు ఐ.క్యు. ఈ మూడు విషయాలలో విద్యార్థుల పరిపక్వత ఏ విధంగా వుందో నిర్ధారణ చేయడం కోసం ప్రశ్నా పత్రాలు వుండవలసిన అవసరం వుంది.

కాని ఎంసెట్ గురించి నేను చెప్పేది ఏమిటంటే, ఎంసెట్ లక్ష్యం రెండు విషయాల మీద దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోంది. ఒకటోది, కష్టపడి రేయింబవళ్లు చదివి బట్టీ పట్టే శక్తి విద్యార్థులకు వుందా లేదా అనేదానిపై పరీక్ష పెడుతున్నాము. రెండోది, 3 గంటల సమయంలో 200 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయమని చెప్పి క్విక్ రీ–ప్రొడక్షన్ కేపబిలిటీ ఆఫ్ మెమొరీ వుందా లేదా అనేది పరీక్ష చేస్తున్నాము.

ము. 12.50

ఫాస్ట్‌గా రిప్రొడ్యూస్ చేయగలడా లేడా అనేది చూడడం తప్పితే దానివల్ల ప్రయోజనం వుంటుందని నాకు ఎక్కడా కనిపించడంలేదు. అందువల్ల నా సూచన ఏమిటంటే 36 గంటల పాటు వ్రాసిన పరీక్షల ద్వారా విద్యార్థుల అర్హతను నిర్ణయం చేయకుండా కేవలం మూడు గంటల పాటు వ్రాసిన పరీక్ష ఆధారంగానే అడ్మిషన్స్ ఇవ్వడం సమంజసం కాదు అనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి ఈ రెండు కారణాలను మనం ఆలోచించినట్లయితే ఇంజనీరింగ్‌లో అడ్మిషన్‌కోసం ఎమ్‌సెట్ ను నిర్వహించవలసిన అవసరం లేదు అనేది చాలా స్పష్టంగా కనపడుతున్నది. నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకొన్న ఇంకొక విషయం ఏమిటంటే ఈరోజున మీరు ఇంటర్మీడియట్ పరీక్షలను చాలా బాగా నిర్వహిస్తున్నామంటున్నారు కాబట్టి దాని ఆధారంగా అడ్మిషన్ ఇస్తే ఏ విధమైన నష్టం లేదు. మంత్రిగారు ఇచ్చిన వివరణ పత్రంలో ఒక విషయం చెప్పారు. నిజమే, సీట్ల లభ్యత ఎక్కువగా ఉంది, ఖాళీలు ఉంటున్నాయి, కాని ఎంట్రెన్స్ పరీక్షను ఎందుకు నిర్వహిస్తున్నామంటే ఏ విద్యార్థికి ఏ కాలేజీలో అడ్మిషన్ ఇవ్వాలో నిర్ణయం తీసుకోవాలి, రెండవది ఏ బ్రాంచ్ సెలక్ట్ చేసుకోవాలో నిర్ణయం తీసుకోవాలి, కంప్యూటర్ కావాలో, సివిల్ కావాలో, ఎలక్ట్రికల్ కావాలో నిర్ణయించడానికే ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహిస్తున్నామని వివరణ పత్రంలో ఉంది. '' ప్రస్తుతం విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలలో సీట్లు పొందడం తేలికైంది, ఏమైనప్పటికీ ఇంజనీరింగ్‌లో బ్రాంచ్‌ను, కళాశాలను ఎంపిక చేసుకోవడంలో తీవ్రమైన పోటీ వుందని గమనించవలసి వుంది '' అన్నారు. అంటే ఏ బ్రాంచ్‌ను సెలక్ట్ చేసుకోవాలి, ఏ కాలేజీలో అడ్మిషన్ కావాలి అనేది నిర్ణయించడానికే మేము ఈ పరీక్షలు పెడుతున్నాం తప్ప పోటీ లేదన్న విషయాన్ని కూడా ఈ పత్రంలో అంగీకరించడం జరిగింది. నేను మనవిచేసేది ఏ బ్రాంచ్‌లో అడ్మిషన్ తీసుకోవాలి, ఏ కాలేజీలో అడ్మిషన్ తీసుకోవాలి అనేది నిర్ణయించడానికీ ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లయితే ప్రవేశ పరీక్షను నిర్వహించకుండానే ఆ పని చేయవచ్చు. అందుకు ఇంటర్మీడియట్ మార్కులకు నూటికి నూరు పాళ్లు వెయిటేజ్ ఇవ్వండి, ఆ ప్రాతిపదిక మీదనే ఏ బ్రాంచ్‌లో అడ్మిషన్ కావాలో, ఏ కాలేజీలో అడ్మిషన్ కావాలో నిర్ణయం చేసుకొనడానికి అవకాశం ఇచ్చినట్లయితే ఎమ్‌సెట్‌ను నిర్వహించవలసిన అవసరం వుండదని నేను మనవిచేస్తున్నాను. గతంలో కూడా ఈ సభలో మనం చర్చ చేసాం . ఎమ్‌సెట్ కోచింగ్ సెంటర్లలో ఇంటర్మీడియట్ విద్యార్థులపై మానసిక వత్తిడి ఎక్కువ అవుతోందని ఆ సందర్భంలో మేము చెప్పాం . అందువల్ల విద్యార్థులు మానసిక వత్తిడులకు గురి కాకుండా ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యేట్టు చూడాలంటే ఎంట్రెన్స్ పరీక్ష వుండకూడదు. అయితే మీరు ఇప్పుడు ఇంటర్మీడియట్ మార్కులలో కొంత వెయిటేజ్ ఇచ్చి ఎమ్‌సెట్‌ను కూడా కండెక్ట్ చేయాలని ఇప్పుడు మీరు ఏదైతే ప్రతిపాదన చేస్తున్నారో దానివల్ల విద్యార్థులపై మానసిక వత్తిడి ఎక్కువౌతుంది. ఇప్పుడు కేవలం ఎమ్‌సెట్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికే విద్యార్థులు తీవ్రమైన మానసిక వత్తిడికి గురి అవుతోంటే ఇక ముందు మీరు ఇంటర్మీడియట్ మరియు ఎమ్‌సెట్ – ఈ రెండు పరీక్షలను ప్రాతిపదికగా తీసుకొంటే విద్యార్థుల మానసిక వత్తిడి మరింత పెరుగుతుందా లేక తగ్గుతుందా అనేది మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. రెండు పరీక్షలమీద దృష్టిని కేంద్రీకరించి రెండు పరీక్షలకు బాగా ప్రిపేర్ కావడానికి ఎక్కువ సమయాన్ని కేటాయించవలసిన పరిస్థితులలో విద్యార్థుల మానసిక వత్తిడి పెరుగుతుంది తప్పితే తరగదని మనవిచేస్తున్నాను. కాబట్టి రెండు పరీక్షలలోని మార్కులను పరిగణనలోకి తీసుకొనే హైబ్రిడ్ సిస్టం వల్ల ప్రయోజనం వుండదు, వారి మానసిక వత్తిడి తగ్గడానికి ఉపయోగపడదని మనవిచేస్తున్నాను. ఇక వివరణ పత్రంలో ఇంకో విషయాన్ని చెప్పారు. కొన్ని రాష్ట్రాలలో ఈవిధంగా ఉంది, కొన్ని రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలోని మార్కులను ప్రాతిపదికగా తీసుకొంటున్నారని చెప్పారు. ఈనాడు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు వున్న బిట్స్ , పిలాని వారు ఇంటర్మీడియట్ మార్కుల ప్రాతిపదికపై ఇంటర్మీడియట్ ప్రాతిపదికపై అడ్మిషన్స్ ఇస్తున్నారు, ఇక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్

టెక్నాలజీ (ఐఐటి) వారు ఎంట్రెన్స్ టెస్ట్ పెట్టి అడ్మిషన్స్ ఇస్తున్నారు అనే విషయాన్ని ఇందులో ప్రస్తావించడం జరిగింది. నేను మనవిచేసేది సీట్ల సంఖ్యకంటే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా వున్నప్పుడు ప్రవేశ పరీక్ష గురించి ఆలోచించడంలో అర్థం వుంది కాని సీట్ల సంఖ్య ఎక్కువగా వుండి విద్యార్థులు తక్కువగా వున్నప్పుడు ప్రవేశ పరీక్ష వల్ల ఉపయోగం వుండదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తూ మనకు 217 కాలేజీలలో 62,750 సీట్లు వుండి ఈ సంవత్సరం అనేక సీట్లు ఖాళీగా వున్న దృష్ట్యా ప్రస్తుతానికి రాబోయే రోజులలో ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రవేశానికి ఎమ్‌సెట్ ప్రవేశ పరీక్షతో నిమిత్తం లేకుండా మీరు ఎలాగూ ఇంటర్మీడియట్ పరీక్షలలో సాధించిన మార్కులపై వెయిటేజ్ ఇస్తామంటున్నారు కాబట్టి నూటికి నూరు పాళ్లు ఇంటర్మీడియట్ పరీక్షలలోని మార్కుల ఆధారంగానే ఇంజనీరింగ్‌లో ప్రవేశాన్ని కల్పించే విషయాన్ని గురించి ఆలోచించండి. ఎట్టి పరిస్థితులలోనూ మీరు హైబ్రిడ్ సిస్టంను పాటించవద్దు. దానివల్ల విద్యార్థుల మానసిక వత్తిడిని పెంచవద్దు. ఏదో ఒక పరీక్ష మీదనే మనం బేస్ అయి వున్నట్లయితే విద్యార్థుల మానసిక వత్తిడిని మనం తగ్గించివాళ్లం అవుతాం, ఆవిధంగా వాళ్లను మనం రక్షించినవాళ్లం అవుతామని మనవిచేస్తూ, ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ నేరెళ్ల ఆంజనేయులు : అధ్యక్షా, 304వ నియమం క్రింద ప్రస్తావించిన ఈ అంశంపై వివరణ ఇవ్వదలచుకొన్నాను. ఎమ్‌సెట్ పరీక్షల కోసం సిద్ధమవడానికి ఇంటర్మీడియట్ విదార్థులు చాలా శ్రమతో వత్తిడికి గురవుతున్నటు, ఇంటర్మీడియట్ కోర్సుకు చాలా తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొన్ని విజ్ఞప్తులు అందాయి. ఇంజనీరింగ్ కళాశాలలలో అడ్మిషన్లకు యోగ్యతను నిర్ణయించే కార్యం కోసం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలో పొందిన మార్కులకు వెయిటేజ్‌ను ఇవ్వడం ద్వారా ''ఎమ్‌సెట్'' పరీక్షకు ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతను సరిచేయవలసి వున్నదని సూచించడమయింది. ఈ అసమానతను చక్కదిద్దడానికిగాను, ఇంజనీరింగ్ కోర్సులలో అడ్మిషన్‌కోసం ఇంటర్‌మీడియట్ మార్కులకువెయిటేజ్‌ని ఇవ్వాలన్నమేరకు ఒక ప్రతిపాదన అందింది.

పరీక్షల వ్యవస్థను చక్కదిద్దడానికి, ఇంటర్‌మీడియట్ పబ్లిక్ పరీక్షలవిశ్వసనీయతను మెరుగుపరచడానికి కూడా ఇంటర్‌మీడియట్ బోర్డు చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. ఈ పరిస్థితి దృష్ట్యా, ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరిగింది.

ఎ (i) ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించడానికి జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

(ii) ప్రశ్నా పత్రాల లీకేజీని అరికట్టి , రహస్యతను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడమయింది.

మూడు సెట్ల ప్రశ్నా పత్రాలను తయారుచేసి సెంటర్లకు పంపి కేవలం రెండు గంటల ముందుగానే ఏ సెంటర్‌కు ఏ బండిల్ కావాలో వైర్‌లెస్ ద్వారాగాని, రేడియో మెసేజ్ ద్వారాగాని చెప్పించి వాటిని మాత్రమే

పరీక్షా నిర్వహణకు తీసుకొనేందుకు నిర్ణయించడం జరిగింది.

(iii ) జిల్లాలలో మాల్ ప్రాక్టీస్ జరగకుండా నివారించడానికి హై పవర్ కమిటీలను, జిల్లా పరీక్షా కమిటీలను ఏర్పాటుచేసి పరీక్షలలో అక్రమ పద్ధతులను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.

(iv) గత అనుభవాలను ఆధారం చేసుకొని ప్రతిసారీ పరీక్షల సందర్భంగా సున్నితమయిన, అతి సున్నితమయిన, అతి సున్నితమయిన కేంద్రాలను గుర్తించడమయింది. అట్టి కేంద్రాలలో అదనపు నిఘా ఉంచవలసిందిగా జిల్లా కలక్టర్లను కూడా కోరడం జరిగింది.

(v ) ఎయిడ్ పొందని పరీక్షా కేంద్రాలవద్ద చీఫ్ సూపరెంటెండెంట్లకు అదనంగా శాఖీయ అధికారి/అబ్జర్వర్లను నియమించడం జరిగింది. ప్రతి జిల్లాలో అక్రమ పద్ధతులను నివారించడానికి జిల్లా వారీ ఫ్లయింగ్ స్క్వాడ్‌లను/సిట్టింగ్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటుచేయడం జరిగింది.

(vi ) జవాబు పత్రాలను కోడింగ్ చేసేటప్పుడు ఒఎంఆర్ బార్ కోడ్‌ను వినియోగించడం జరుగుతుంది. దీ దీనివల్ల జవాబు పత్రాలను చేతితో కోడ్ చేసే పద్ధతితో పోల్చినప్పుడు సమయం ఆదా అవుతుంది.

(vii) జవాబు పత్రాలను వాల్యుయేషన్ చేస విధానాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

(viii) వాల్యుయేషన్ అయిన తరువాత కూడా పారదర్శకత వుండేందుకు ఎవరికి ఎలాంటి అనుమానాలు రాకుండా వాల్యుయేషన్ అయిన ప్రశ్నా పత్రాలను విద్యార్థులు కావాలనుకొంటే ఫీజ్ చెల్లించి రీవాల్యుయేషన్ చేయించుకోవచ్చు. అట్లాగే ఫోటో కాపీలను కూడా తీసుకోవడం చేత పారదర్శకంగా కూడా వుంటుంది.

(ix) ఈ చట్టంలోని నిబంధనలను అమలుపరచడానికి జిల్లా కలక్టర్లకు అధికారం ఇవ్వడం ద్వారా 1997, ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ పరీక్షల (అక్రమ పద్ధతుల, అనుచిత పద్ధతుల నివారణ) చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ప్రతిపాదించడమయింది.

తదుపరి , ఎమ్‌సెట్ పరీక్షల నిర్వహణా విధానాన్ని కూడా పటిష్టపరచడమయింది ఒక కట్టుదిట్టమయిన పద్ధతిలో వాటిని నిర్వహించడం జరుగుతున్నది పరీక్షకోసం రెండు సెట్ల ప్రశ్నా పత్రాలను ముద్రించడం జరుగుతున్నది. అందులో ఏ సెట్‌ను ఉపయోగించాలి అనే విషయాన్ని పరీక్షకు కొన్ని గంటల ముందు డ్రా తీసి నిర్ణయించడం జరుగుతుంది. వాల్యుయేషన్‌లో మానవ తప్పిదాలకు ఒటువంటి ఆస్కారం లేకుండా, సమర్థవంతంగా లక్ష్యాన్ని నెరవేర్చడానికి వీలుగా, వాల్యుయేషన్‌ను కంప్యూటర్లపై నిర్వహించడం జరుగుతుంది.

మ. 1.00

అడ్మిషను కోసం ఎంసెట్ మార్కులు, ర్యాంకులను ఖరారు చేసేప్పుడు అర్హత పరీక్ష అయిన ఇంటర్మీడియట్ పరీక్షలలో చూపిన ప్రతిభకు వెయిటేజ్‌ని ఇచ్చే పరిస్థితి ఉన్న ఎంసెట్ ప్రశ్నా పత్ర విధానాన్ని రేషనలైజేషన్‌ను సమీక్షించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నుండి ఒక ప్రతిపాదన వచ్చింది. దాని ద్వారా నిపుణులతో ఎంసెట్ ప్రశ్నపత్ర విధానాన్ని సమీక్షించేందుకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత 2003 సంవత్సరం ఎంసెట్ నుండి ఎంసెట్‌లో ప్రశ్నల సంఖ్యను అంటే ప్రస్తుతం 200 ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసి ఉన్న మూడు గంటల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారనీ, ఆ మూడు గంటల కాలంలో 200 ప్రశ్నలకు సమాధానం ఇచ్చే బదులుగా అదే సమయానికి ఆ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను 200 ల నుండి 160 కి కుదించాలని నిర్ణయించడం జరిగింది.

1994-95 విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్ కళాశాలల సంఖ్య, కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయం మీకు తెలుసు. 1994-95 సంవత్సరంలో 9,335 మంది విద్యార్థులు ఉంటే ప్రస్తుతం 217 కళాశాలల్లో 62,750 మంది విద్యార్థులు వుండి విద్యను అభ్యసిస్తున్నారు. మొత్తం 32 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. ఐతే కొన్ని సంఘాలలో కొంతవరకు సీట్లు నిండిన విషయం వాస్తవమే. ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల సామర్థ్యం పెరగడంతో, ఆ కళాశాలల్లో అడ్మిషన్స్ పొందడానికి అవకాశాలు మెరుగైన విషయం తమకు తెలుసు. ప్రస్తుతం విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందడం అన్నది సాపేక్షికంగా తేలిక అయింది. ఏమైనప్పటికీ ఇంజనీరింగ్ విభాగాన్ని అధ్యయన కళాశాలలను ఎంపిక చేసుకోవడంలో తీవ్రమైన పోటీ ఉందని గమనించవలసి ఉంది.

ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలల్లో వెయిటేజ్ విషయంలో ప్రస్తావించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న విధానంలో 1993 వ సంవత్సరపు యాక్ట్, 144 జిఓ ప్రకారం గతంలో ఎంసెట్ విధానం ద్వారా నిర్ణయించాలని కోరడం జరిగింది. ఈ రోజు బీద రాష్ట్రాలలో మిగతా రాష్ట్రాలలో, మిగతా విషయాలలో పరిగణనలోకి తీసుకుని పొరుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల విధానాలు ప్రొఫెషనల్ కోర్సులకు ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్స్ కోసం అక్కడ ఉన్న విధానాలను పరిశీలించడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

పిలానీలోని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ప్రవేశం అన్నది కేవలం ఇంటర్మీడియట్ పరీక్షలలో పొందిన మార్కులను బట్టి ఉంటుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలలో ప్రవేశం మాత్రం ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో పొందిన మార్కులను బట్టి మాత్రమే ఆధారపడి ఉంటుంది.

ఇటీవల ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్స్ కోసం సుప్రీం కోర్టు ద్వారా 11 మంది న్యాయ మూర్తులతో కూడిన బెంచ్ 31.10.2002 న ఒక తీర్పు ఇచ్చింది. అది 15 రోజుల క్రితం వచ్చింది. దానిని పరిగణనలోకి తీసుకుంటూ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ విధానం ఎలా ఉండాలి? ఏ ప్రాతిపదిక మీద, ఏ గైడ్‌లైన్స్ ప్రకారం అడ్మిషన్స్ ఎవరు చేయాలన్న వాటిని పరిశీలించవలసిన అవసరం ఉందని కూడా ప్రస్తావించడం జరిగింది. ఆ తీర్పు 300 పేజీలదిగా వచ్చింది. అందులోని అంశాలన్నింటినీ పరిశీలించిన తర్వాత వెయిటేజ్ విషయంలో ఏవైనా సూచనలు సలహాలు గౌరవ సభ్యులు ఇస్తే తీసుకోవడం జరుగుతుంది. వెయిటేజ్ విషయంలో ఎంతో మంది అభ్యర్థనలు వచ్చాయి. విద్యార్థుల , విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థనలు, అలాగే ఇంటర్మీడియట్ విద్యా బోధన, శిక్షణ ప్రమాణాలను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ యొక్క అభ్యర్థనలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఉన్న , దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఏ విధమైన విధానాన్ని అవి అనుసరిస్తున్నాయో వాటిని అధ్యయనం చేసిన తర్వాత తుది నిర్ణయాన్ని చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చేసిన సూచనలు, వివిధ సంస్థలు చేసిన సూచనలు అన్నిటినీ పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వెయిటేజ్ విషయం గవర్నమెంట్ పరిశీలనలో ఉందని తమ ద్వారా తెలియజేస్తూ , గౌరవ సభ్యులకు కూడా వారు ఎలాంటి సూచనలు ఇవ్వాలనుకుంటే అలాంటి సూచనలు మరియు సలహాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథెని):- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరిబాబు గారు ఇచ్చిన నోటీసు మేరకు ఈ రోజు ఇంటర్మీడియట్ , సిబిఎస్ఇ, అదే విధంగా ఐసిఎస్ఇకి సంబంధించిన విద్యార్థుల భవిష్యత్తు కూడా ఆలోచిస్తూ ఆ విధానం ప్రకారం మనం ముందుకు పోవలసిన అవసరం ఉంది. Today the proposal which has been mooted clearly reflects increase of the corporate culture in imparting the Intermediate education. ప్రతిరోజూ పేపర్లో కూడా చూస్తూనే ఉంటాము. Corporate culture is imbibed in the education system. This culture has totally gone into the roots of the system. That is the basic problem. We have to go to the fundamental things where this Intermediate Education as well as the the technical education have been taken into account before taking any final decision. వారు ఏదైతే ప్రపోజల్ చేస్తాం అంటున్నారో దానిని మనం ఒకసారి ఆలోచన చేస్తే ఈ రోజు ఉన్న విద్యా వ్యవస్థ కేవలం ఎంసెట్‌లో సీట్లు సంపాదించడానికి తప్ప ఈ రోజు ఒక్క విద్యార్థికీ conceptual knowledge impart చేద్దామన్న ఉద్దేశ్యం లేకుండా కాలేజీలు ఈ రోజు నడుస్తున్నాయి. ఆ నాలెడ్జ్ ప్రకారమే కాలేజీలు ముందుకు పోతూ ఉంటే రాబోయే కాలంలో కూడా ప్రపంచానికీ, ఈ దేశానికి ,రాష్ట్రానికి గానీ ఒక క్వాలిటేటివ్ సిటిజన్‌ని ప్రొడ్యూస్ చేసే శక్తి మనలో చాలా తక్కువ అవుతుంది. ఇది మనందరం చూస్తూనే ఉన్నాము. ఈ రోజు గౌరవ మంత్రివర్యులు ఈ విధమైన ఒక పాలసీ డెసిషన్ తీసుకునే ముందు ఒకసారి ఆలోచన చేయండి. మన ఎడ్యుకేషన్ సిస్టంలో యూనిఫార్మిటీ ఉందా అని ఒకసారి ఆలోచన చేయవలసిందిగా వారిని కోరుతున్నాను. ఎవరైతే విద్యార్థులు ఉన్నారో వారు ఆ ప్రవేశ పరీక్షగాని, ఈ పరీక్షలో కూర్చోవాలన్నా

లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ మనం ఏర్పాటు చేయడం జరిగిందా లేదా? ఒకసారి చూస్తే అర్బన్ ఏరియాలలో కాన్సన్ట్రేషన్ చేయబడ్డాయి. కార్పొరేట్ సంస్థలన్నింటినీ ఒకసారి మనం చూద్దాం . అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రైవేట్ కాలేజీలు గానీ, ప్రత్యేకంగా గవర్నమెంట్ కాలేజీలు గానీ ఈ రోజు ఇక్కడ చదువుతున్న విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవలసిందిగా నేను గౌరవ మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. ప్రస్తుతం ఎలా ఉందంటే అర్బన్ ఏరియా సెంటర్డ్ కార్పొరేట్ కాలేజీలు ఏవైతే ఉన్నాయో అవి_ మారిపోతున్న ఎడ్యుకేషన్ ఏవిధంగా ఇంపార్ట్ చేస్తున్నారంటే మనం ఏదో రేసుకోర్సులో గుర్రంలా కేవలం ఫైనల్ పాయింట్ లో వారు తప్పకుండా గెలవాలన్న ఉద్దేశ్యంతో ఈ రోజు ఇంటర్మీడియట్ బోర్డు కూడా దాని ఎడ్యుకేషన్ సిస్టం కూడా కేవలం విద్యార్థులను రాబోయే ఎంసెట్‌లో ఇంజనీరింగ్ కాలేజ్‌లో గాని, మెడికల్ కాలేజీలో గానీ వారికి సీట్లు సంపాదించాలన్న, సీట్లు పొందాలన్న ప్రత్యేకమైన నిర్దేశంతో పోతున్నారు తప్ప క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ ఇవ్వాలనే ఆలోచన లేకుండా పోతున్నదని, దానిని గమనించవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఈ వెయిటేజ్ ఆఫ్ మార్క్స్ ద్వారా తప్పకుండా ఈ రోజు ఇంటెన్సివ్ కోచింగ్, అదేవిధంగా ఇప్పుడు ఏవిధంగా కార్పొరేట్ కల్చర్ పోయి ఇంకా విద్యార్థుల మీద ఇంటెన్సివ్‌గా చాలా శ్రమ పడే అవకాశం ఉంది. దీనిని గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఒకసారి ఆలోచించినట్లైతే టీచర్స్ కూడా నాలెడ్జ్ బేస్డ్ కమిటెడ్ టీచర్స్ ఎవరు ఉన్నారో, ఎంతమంది ఉన్నారో who has a passion to impart qualitative education and who want to build students into our pillars of tomorrow. ఎంతమంది ఇలాంటి టీచర్స్ మనకు కనబడుతున్నారో మీరు ఒకసారి ఆలోచన చేయండి. ఇప్పుడు నిజమైన సమయం ఆసన్నమైంది. ఈ రోజు మేము ప్రత్యేకంగా చెబుతున్నాము. మాకు కూడా గర్వ కారణం . మా మంథని నియోజక వర్గంలో ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాలో కూడా ఒక నాలెడ్జ్ బేస్డ్ సెంటర్‌గా Government Junior College has produced 500 engineering students ten to fifteen years back and most of them are well employed in USA and India. ఈ రోజు పరిస్థితి చూస్తే మా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మంథని, గోదావరిఖని పరిసర ప్రాంతాలలో అదే విధంగా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో అక్కడ ఉన్న విద్యా సంస్థలను చూస్తే ప్రత్యేకంగా ముందు టీచర్స్ ఉండరు. ఉన్నాగానీ కాలేజీలకు రారు. వచ్చినా వారికి కేటాయింపబడిన సమయంలో టీచ్ చేయరు. అదే విధంగా అక్కడ వసతులు పూర్తి స్థాయిలో లేవు.

అధ్యక్షా, నేను , Fundamental questions I am putting before the Hon'ble Minister. Please give me three minutes time. I will finish. అక్కడ వసతులు లేవు. ఎక్కడా కూడా 90 శాతం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో వసతులు లేక చాలా వరకు విద్యార్థులు ఇబ్బందులు పడి, ఏదో విధంగా కష్టపడి కొద్దిమంది పాస్ అవుతున్నారు. అలా పాస్ అయి ఎంసెట్‌లో కూర్చుని ఏదో విధంగా ర్యాంక్ సంపాదించాలని ఆ ఉద్దేశ్యంతో ముందుకు రావడం జరుగుతోంది. పాపం గ్రామీణ విద్యార్థులకి ఇంటెన్సివ్ కోచింగ్ ఉండదు. అదే విధంగా గవర్నమెంటు ఏ విధంగా చూసినా ఎంసెట్ పరంగా కోచింగ్ ఇవ్వడం , ఇవ్వక పోవడం అనే వాటి పరంగా ఇబ్బందులను ఎదుర్కొని ఈ రోజు చాలా వరకు ర్యాంకులు వచ్చిన దానిలో గ్రామీణ విద్యార్థులకు చాలా నష్టం వస్తున్నది. చివరి ప్రాంతం చివరి ర్యాంకు వరకూ వారిని ఎంపిక చేయడం ఈ రోజు జరుగుతున్నది. ఈ నాడు సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామీణ విద్యార్థుల గురించి ఆలోచన చేయండి.

మ.1.10

ఈ రోజు మనం వెయిటేజ్ మార్క్స్ గురించి ఆలోచన చేస్తే అక్కడ ఉన్న వసతులు మెరుగుపర్చడం, స్టాఫ్‌ను పెంచవలసిన అవసరం వుంది. ఈ రోజు స్టాఫ్‌ను పెంచడం తేదు మీరు ఆలోచన చేయండి. కాంట్రాక్టు పద్ధతి ద్వారా లెక్చరర్సును రిక్రూట్ చేస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతి ద్వారా క్వాలిటీ టీచర్సును ఏ విధంగా ప్రొడ్యూస్ చేస్తారు? వారిని ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ రోజు ప్రత్యేకంగా ఎడ్యుకేషన్ స్టాండర్డు బాగుపర్చాలని మనందరి ఉద్దేశ్యం . As you all know, there are different streams of educational system i.e. state syllabus, CBSE, ICSE. సి.బి.ఎస్.ఇ.,

ఐ.సి.ఎస్.ఇ., విద్యార్థిని విద్యార్థులు చాలావరకు చదువుకోవడం జరుగుతోంది. The Government has not come forward to synchronise all these streams of education. మార్క్సు పరంగా ఇక్కడ రిప్లయిలో కూడా చెప్పడంలేదు. ఇంతకుముందు సభ్యులు అడిగినట్లు 25 శాతం వెయిటేజ్ మార్క్సు ఇస్తామన్నారు. Why Government has not come to a conclusion? 25 శాతం కాదు 55 శాతం అని 75 శాతం అని అనలేదు, నూటికి నూరు శాతం పూర్తి స్థాయిలో వెయిటేజ్ మార్క్సు గురించి చెబుతారు, దానికి రీజన్ కూడా మా పరంగా కనపడలేదు. ప్రతిమారు ఎగ్జామినేషన్‌లో అయితే ప్రాక్టికల్ ఎగ్జామినేషన్సు ఉంటాయో ఆలోచన చేద్దాము. ఎందుకంటే ఫూల్‌ప్రూఫ్ చేసేందుకు ఈ రోజు ప్రయివేటు కళాశాల్లో , కార్పొరేట్ కళాశాల్లో 99 శాతం విద్యార్థిని విద్యార్థులకు ప్రాక్టికల్ ఎగ్జామినేషన్సులో నూటికి నూరు శాతం వారికి మార్క్సు కేటాయింప బడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జూనియర్ కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థలకు అక్కడ ఉన్న టీచర్సు ఇంపార్షియల్‌గా ఏదన్నా కేటాయింపు చేస్తే మా ప్రాంతంలో ఒక ఉదాహరణ చెబుతున్నాను 30 మార్క్సు ఉంటే దానికి రెండు మార్కులు వేయడం జరిగింది. ఈ లొసుగులు కూడా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ నాడు 18 ఎంసెట్ సెంటర్సులో నడిపిస్తున్నారు. ఈ 18 సెంటర్సులో ఎంతో బాధ్యతతో పగడ్బందింగా నడిపించినా కాని చివరి నిముషంవరకు కూడా లీకేజి ఉండదని పూర్తి స్థాయిలో ప్రభుత్వం చెప్పలేకపోతున్నది. ఈ విధంగా చెప్పాలంటే వందలాది సెంటర్సు ఓపెన్ చేయాల్సిన ఆవశ్యకత వుంది. దానిని పూర్తి స్థాయిలో ఫూల్ ప్రూఫ్ చేసేందుకు 9 మార్గదర్శక సూత్రాలను వారు చెప్పడం జరిగింది. ఇవి అన్నీ సాధ్యామా అని మేము ప్రశ్నించడం జరగుతుంది. 1976 సంవత్సరంలో ఎంసెట్ ఇంటర్‌డ్యూస్ చేయడం జరిగింది. The then Government had also placed a white paper stating the necessity to keep the entrance examination system. ఆ నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ రోజు ఎంసెట్‌ను మనం ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాటి పరిస్థితులకు ఈ నాటి పరిస్థితులకు ఏదైనా మార్పు ఉన్నదా? లేదని ఖచ్చితంగా చెప్పకతప్పదు. పరిస్థితులు క్షీణించి పోయాయి Now, the situation is totally different and that nobody is believing the Intermediate Board now. ఇంటర్‌మీడియట్ వెయిటేజ్ మార్క్సుతో ప్రత్యేకంగా విద్యార్థులకు ఏ విధంగా న్యాయం చేస్తారు? ఈ రోజు ఎగ్జిస్టింగ్ ప్యాటర్న్ ఆఫ్ ఎంసెట్‌ని రెవ్యూ చేయవలసిన ఆవశ్యకత వుందని మేము కూడా చెబుతున్నాము. పేపర్ ఫార్మలేషన్, పేపర్ ఎవాల్యుయేషన్, పగడ్బందింగా ఎగ్జామినేషన్సు కండక్టు చేస్తామని నిర్ణయంతో ముందుకు పోవాలి. అదే విధంగా ఇంటర్‌మీడియట్ బోర్డు క్రెడిబుల్టీ పెంచుకోవాలని ఆలోచన చేస్తున్నది. క్రెడిబుల్టీ పెంచుకోవాలని అనుకుంటున్నారో స్టూడెంట్సు, పేరెంట్సు, ప్రభుత్వ పరంగా ఇంకా రాబోయో 3,4 మాసాల్లో అక్కడ ఉన్న స్టాఫ్ గురించి, వసతుల గురించి ఆలోచన చేయండి. అదే విధంగా క్రెడిబుల్టీకి సంబంధించి అసలైన చదువుకు ప్రాధాన్యత ఇవ్వండి కేవలం రేస్ గుర్రంలాగా విద్యార్థిని విద్యార్థులు ముందుకు పోకుండా ఆలోచన చేయమని ఇంతకుముందే వారి ఆన్సర్లో చెప్పారు. The credibility has gone down. Everybody concerned should make note of this. మంత్రి వర్యులను కోరుతున్నాను సైంటిఫిక్ స్టడీ పూర్తి స్థాయిలో చేసి ఇంటర్‌మీడియట్ బోర్డు వెయిటేజ్ మార్క్సు పెట్టదల్చుకున్నారో సైటింఫిక్ స్టడీ సర్వే చేసి పెట్టి ఆదే విధంగా necessary level playing field should be created. అర్బన్ ప్రాంతంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ కాలేజిలకు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ కాలేజిలకు కూడా లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ కల్పించి యూనిఫార్మటి ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో తీసుకొని వచ్చినప్పుడే సాధ్యం అవుతుంది. In this competitive world, let us try our level best to produce the best of the best doctors and engineers by streamlining the intermediate education in our state. But, at the same time, our party is totally opposing the proposal for giving weightage marks to the intermediate students. Mr. Chairman, I thank you very much for giving me this opportunity.

శ్రీ పి.రఘునాథరెడ్డి:(నల్లమడ)అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న విద్యా వ్యవస్థలో ఇంటర్‌మీడియట్ విద్య చాలా కీలకమైనది, అతి ప్రధాన మైనది. ఒక మాటలో చెప్పాలంటే విద్యార్థి ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్, చివరికి డిగ్రీ చదవాలన్నా కూడా ఇంటర్‌మీడియట్ కోర్సు కేంద్ర బిందువు. It decides the future of a citizen. ఈ విషయం లక్షలాదిమంది

విద్యార్థులకు సంబందించిన చాలా అతి ప్రధానమైన సున్నితమైన సమస్య. కాబట్టి దీనిని అన్నీ కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించాలి, సమగ్రంగా అధ్యయనం చేయాలి, ఒక సముచితమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుందని చెప్పి స్పష్టంగా మనవిచేస్తున్నాను. 1975 సంవత్సరం వరకు ఆంధ్ర రాష్ట్రంలో ఎన్‌ట్రన్సు లేదు. ఇంటర్‌మీడియట్ మార్కు్స మెరిట్ ఆధారంగా సీట్లు ఇచ్చారు. తరువాత ఎన్‌ట్రన్స్ ఎగ్జామినేషన్సు ప్రారంభం అయ్యాయి. కర్నాటకలో 50శాతం ఇంటర్‌మీడియట్ మార్కు్స, 50 శాతం ఎన్‌ట్రన్స్ మార్కు్స తీసుకుంటున్నారు. తమిళనాడులో **2/3**వంతు ఇంటర్‌మీడియట్ మార్కు్స **1/3**వంతు ఎన్‌ట్రన్స్ మార్కు్స తీసుకుంటున్నారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో ఇంటర్‌మీడియట్ మార్కు్స ప్రాతిపదికన తీసుకుంటున్నారు. ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రం ఎన్‌ట్రన్స్ మార్క్స్ మెరిట్ ఆధారంగా తీసుకొని సీట్లు ఇస్తున్నారు. ఆల్ ఇండియా ఎగ్జామినేషన్సు ఇంతకు ముందు చెప్పినట్లు బిట్సుపిలానీలో ఇంటర్‌మీడియట్ మార్కు్స ప్రకారంగా సీట్లు ఇస్తారు. ఐఐటిలో మాత్రం ఎన్‌ట్రెన్స్ మార్కు్స ఆధారంగా తీసుకుంటారు. అంటే ఆల్ ఇండియా లెవెల్లో కూడా ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారు. కాబట్టి ఒక సజిషన్ ఎటువంటి పరిస్థితిలో కూడా ఒకే పరిక్ష ప్రాతిపదికన డిసైడ్ చేస్తే సముచితంగా ఉండదని నేను భావిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా 110 ఇంజనీరింగ్ కళాశాలలు, 62,750 సీట్లు ఉన్నాయి. వీటిలో గవర్నమెంటు కళాశాలలు 11 ఉన్నాయి, రిజర్వేషన్ బట్టి చూసినా గరల్సుకు వచ్చే కోటా బట్టి చూసినా, విద్యార్థి కొంత ప్రతిభ చూపిస్తే అందరికి సీట్లు దొరికే అవకాశం వుంది. ఇంతకుముందు కంప్లీట్‌గా ఎన్‌ట్రన్స్ మీదే ఆధారపడి ఉండడం వల్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు కాని ఇంటర్‌మీడియట్ విద్య మీద ఏ మాత్రం గౌరవం లేదు. దినదినానికి,క్రమక్రమంగా తగ్గిపోతుంది.అంతేకాకుండా అటెండెన్సు కూడా గణనీయంగా పడిపోతావుంది. విద్యార్థులు కాలేజిలో చేరినప్పుడే వారి తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ దగ్గరకు వచ్చి ఆయ్యా మా వాడికి అటెండెన్సు వేయండి, మా వాడు కోచింగ్ సెంటర్సుకు పోతున్నాడు అంటే ఇంటర్‌మీడియట్ విద్యావ్యవస్థను బలపర్చవలసిన సమయం ఆసన్నమైనది అని చెప్పి మీకు మనవిచేస్తున్నాను.

మ.1.20

ఇంటర్మీడియేట్ మార్క్సుకు వెయిటేజ్ ఇస్తే కరికులమ్ ఇంపార్టెన్స్ పెరుగుతుంది, ఎనలిటికల్ స్కిల్స్ పెరుగుతాయి, అప్లికేషన్ స్కిల్స్, జనరల్ స్కిల్స్ పెరుగుతాయి, ఓవరాల్‌గా కాంపిటీటివ్ స్పిరిట్ పెరగటానికి అవకాశం ఉంటుంది. రూరల్ విద్యార్థులకు ఎమ్‌సెట్ అంటే ఒక రకమైన ఆందోళన, భయం. ఎంట్రన్స్ ఎగ్జామ్ అప్పియర్ అవటానికి కాదు కనీసం ఫీజు కట్టే ధైర్యం కూడా వారికి లేదు. వారు ఎటెంప్ట్‌చేస్తే తప్పకుండా ప్రొఫెషనల్ కాలేజ్‌లో ఎమ్‌సెట్‌లో సీటు వస్తుంది. ఎమ్‌సెట్ ఆన్సర్ పేపర్ నింపే విధానంలో కూడా ఫాల్ట్ ఉన్నది. ఓ.ఎమ్.ఆర్. ఆన్సర్‌షీట్‌లు వాడటంవల్ల సర్కిల్స్ పూర్తిగా నింపాలి. కొంతమంది సగం నింపుతున్నారు, కొంతమంది సర్కిల్స్ దాటి నింపుతున్నారు. దానివల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజెస్ కుప్పలుకుప్పలుగా వచ్చాయి. వీరందరూ ఎమ్‌సెట్ మీద దృష్టి పెట్టారు, ఇంటర్మీడియెట్ మీద దృష్టి పెట్టటంలేదు. అక్కడే ఎక్కువమంది విద్యార్థులు సెలెక్ట్ అవుతున్నారనే భావం ప్రజల్లో నెలకొని ఉంది. గవర్నమెంట్ కాలేజెస్, ఎయిడెడ్ కాలేజెస్, రూరల్ కాలేజెస్ విద్యార్థులు ఎమ్.సెట్ మీద దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. ఎమ్‌సెట్‌లో మల్టిపుల్ క్వశ్చన్స్ ఇస్తున్నారు. హరిబాబుగారు కరెక్ట్‌గా చెప్పారు. దాదాపు 24 గంటలపాటు నిద్రాహారాలు మాని అహోరాత్రులు చదువుతున్నారు. వారి భవిష్యత్తును కేవలం మూడు గంటలలో డిసైడ్ చేయటం సమాజానికి చాలా ప్రమాదకరం. కొంతమంది ఈ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు గుడ్డిగా ఎ, బి, సి, డి,లు పెట్టి సెలెక్ట్ అవుతున్నారు. అటువంటివారు ఉస్మానియా యూనివర్సిటీలో సెకండ్ ఇయర్ పాస్‌కాలేక అక్కడే నిలబడిపోతున్నారు. ఎగ్జామినేషన్ సిస్టమ్‌లో మార్పుచేయాలి. మంత్రిగారు ఇంతకుముందు చెప్పినట్లు మల్టిపుల్ ఛాయిస్‌కుగాని, నాలెడ్జ్ టెస్ట్‌కుగాని, అప్లికేషన్ ఓరియెంటేషన్‌కుగాని, స్కిల్స్ టెస్ట్సుకుగాని మార్క్స్ పెట్టాలి. ఎమ్‌సెట్ ర్యాంక్సుకు పబ్లిసిటి ఇస్తున్నారు. ఆ పబ్లిసిటీవల్ల ప్రజలు తప్పుడు ప్రచారం నమ్మి తమ పిల్లలను ఎక్కువగా కాలేజ్‌లలో చేర్పిస్తున్నారు. వెయిటేజ్ ఇస్తే తప్పకుండా బ్యాలెన్స్ అవుతుంది. నా అనుభవంతో కొన్ని సమస్యలు చెబుతున్నాను. ఇంటర్మీడియేట్‌లో ఎక్కువ మార్క్స్ వచ్చి ఎమ్‌సెట్‌లో ర్యాంక్స్ తక్కువ వచ్చినవారు, ర్యాంక్స్ బాగా వచ్చి ఇంటర్మీడియెట్‌లో మార్క్స్ తక్కువ వచ్చినవారు ఉన్నారు. ఈ పరిస్థితిని గమనించాలి. ప్రపంచవ్యాప్తంగా నేడు మనం

గమనించినట్లయితే ప్రొఫెషనల్ ఎగ్జామ్స్‌లో ఒకే ఎగ్జామ్ ప్రాతిపదికగా నిర్ణయం తీసుకోవటంలేదు. జి.ఆర్.ఇ., టోఫెల్ పెడుతున్నారు. అటువంటి వాటిలో డిగ్రీ కూడా ప్రాతిపదికగా తీసుకుంటున్నారు.

ఇంటర్మీడియేట్ వెయిటేజ్‌తోపాటు ఎంట్రన్స్ ఎగ్జామ్ కూడా పెడితే మంచిది. ఇంటర్మీడియేట్ ఎగ్జామ్‌ను ఈ ప్రభుత్వం అతి సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఇంతకుముందు ఇంటర్మీడియేట్ అంటే చాలా భయాందోళన ఉండేది. పేపర్ లీకేజ్‌తోపాటు ఎక్కడ పోస్ట్‌పోన్ అవుతాయేమోనన్న భయం, ఆందోళన విద్యార్థులలో, తల్లిదండ్రులలో, ప్రభుత్వంలో ఉం డేది. ప్రభుత్వం, ఇంటర్మీడియేట్ బోర్డు, కమిషనర్, సెక్రటరీగారు, సిబ్బంది, విద్యాశాఖామంత్రిగార్లను ఈ విషయంలో అభినందించాలి. ఎగ్జామినేషన్ సిస్టమ్ రివైజ్ చేశారు. 12 సెట్స్ ఆఫ్ క్వశ్చన్ పేపర్ తయారుచేస్తున్నారు. వాటిల్లో 3 సెట్స్ మాత్రమే ప్రింట్ చేస్తున్నారు. దీనివల్ల వన్ అవర్ ముందు మాత్రమే పేపర్ తెలుస్తుంది. పేపర్ లీకయ్యే అవకాశమే లేదు. జంబ్లింగ్ ఉంది, ఫోటో ఐడెంటిటీ కార్డ్స్ పెట్టారు, కలెక్టర్ ఆధ్వర్యంలో హై పవర్ కమిటి పెట్టారు. అదేవిధంగా సిట్టింగ్ స్క్వాడ్స్ , విజిలెన్స్ స్క్వాడ్స్ సహాయంతో ఇంటర్మీడియేట్ బోర్డు ఎగ్జామ్స్ సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ అంశాల ప్రాతిపదికగా ఇంటర్మీడియేట్ మార్క్స్ బేస్‌గా తీసుకోవటానికి అవకాశం ఉంది. కార్పొరేట్ కాలేజెస్ తొందరగా కాలేజెస్ స్టార్ట్ చేయటం, ఎక్కువమందిని తీసుకోవటం చాలా ప్రమాదకరంగా వస్తోంది. దయచేసి ఇంటర్మీడియేట్ స్ట్రెంగ్త్ 500కు తగ్గించాలి. గవర్నమెంట్ కాలేజెస్, ఎయిడెడ్ కాలేజెస్‌లలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేసి అపాయింట్‌మెంట్స్ బాగా చేస్తే రిజల్ట్స్ బాగా వస్తాయి.

ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో రూరల్‌లో చదివే విద్యార్థులకు 10% వెయిటేజ్ ఇస్తున్నారు. టౌన్స్‌లో, సిటీస్‌లో కార్పొరేట్ కాలేజెస్‌లో చదివే విద్యార్థులకు ఉండే అవకాశాలు వీరికి ఉండవు కాబట్టి తమరిద్వారా విద్యాశాఖామంత్రిగారిని కోరేదేమంటే మనవద్ద కూడా రూరల్ ఏరియాస్‌లో చదివే విద్యార్థులకు తప్పకుండా 10% వెయిటేజ్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. లాంగ్వేజెస్, ప్రాక్టికల్స్‌లో మాత్రం వెయిటేజ్ ఇవ్వకూడదు. ప్రాక్టికల్స్‌లో ఏదైనా చేయటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ వెయిటేజ్‌ను తీసివేయాలి. ఇవన్నీ మనం డిస్కస్ చేసేప్పుడు ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలోకి తీసుకోవాలి. ఇంతకుముందు ఎమ్.బై.పి.సి. కోర్సు పెడతామంటే విద్యార్థులందరూ వ్యతిరేకించారు. విద్యార్థులను కూడా ఈ సంప్రదింపులలో భాగస్వాములను చేయాలి. ఎన్.ఆర్.ఐ. సీట్ల విషయంలో కొంత ప్రాబ్లం ఉన్నది. ఒరిస్సాలో 45%, కర్ణాటకలో 50% ఉండగా మనవద్ద 60% పెట్టారు. దానిని 50%కు తగ్గిస్తే మిగిలిన ఇంజనీరింగ్ కాలేజెస్‌కు కూడా స్ట్రెంగ్త్ వస్తుంది. వారు బాగుంటేనే కాలేజ్ నిర్వహణ బాగుంటుంది. కాబట్టి దానిని ప్రాతిపదికగా తీసుకోవాలి. ఏదైనా చేసేప్పుడు మనం క్షుణ్ణంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. సెకండ్ ఇయర్ చదివే విద్యార్థులు ఉన్నారు, వారికి ఫస్ట్ ఇయర్ వెయిటేజ్ తీసుకోలేమనే ఆలోచన వస్తుంది. కాబట్టి కొంత సమయం తీసుకుని క్షుణ్ణంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఒక విషయాన్ని చాలా సూటిగా, స్పష్టంగా, నిర్దిష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంటర్మీడియెట్ వెయిటేజ్‌తోపాటు ఎంట్రెన్స్ ఎగ్జామ్ కూడా ప్రాతిపదికగా తీసుకుంటే చాలా చక్కగా ఉంటుంది. ఇది వేలాది, లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన సమస్య కాబట్టి సమగ్రమైన అధ్యయనం చేసి నేను చెప్పిన అంశాలను కూడా పరిశీలనలోకి తీసుకుని ప్రభుత్వం సముచితమైన, చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవలసినదిగా తమరిద్వారా విద్యాశాఖామంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: మంత్రిగారు ఇచ్చిన వివరణల్లో వారు తీసుకున్నటువంటి చర్యలగురించి, ముఖ్యంగా రిజల్ట్స్‌కు సంబంధించి, పేపర్ వాల్యుయేషన్‌కు సంబంధించి ఏవిధమైన చర్యలు చేపట్టారో చెప్పారు. అయితే ఒక కాంట్రవర్సీ మాత్రం కన్పిస్తోంది. మిత్రుడు రఘునాథరెడ్డి కొంత బాగా చెప్పారు. ప్రభుత్వ విప్ కాబట్టి కొంత ఉల్టా మాట్లాడారు. బాగా చదువుతున్నారు, నిజమే; వారిని తగ్గించాలి, నిజమే; ఆత్మహత్యలను అరికట్టాలి, నిజమే. ఇవన్నీ అరికట్టాలనుకున్నప్పుడు వెయిటేజ్ మార్క్స్ ఇస్తే ఇంకా బాగా చదివిస్తారు కదా? దానితో ఇంకా ఆత్మహత్యలు పెరుగుతాయి కదా? కార్పొరేట్ కాలేజెస్‌లో సీట్లు తగ్గుతున్నాయి, అది అందరికీ తెలిసిన మాటే. సీట్లు తగ్గుతున్నప్పుడు మరలా వెయిటేజ్ ఎందుకు? ఈ పద్ధతి

బాగోలేదు. ఇది సెల్ఫ్ కాంట్రడిక్టరీగా ఉన్నది. మనకు సీట్లు మిగిలిపోతున్నాయి. ఎంట్రన్స్‌లో ఎలిజిబులిటి సంపాదించలేనివారు మిగిలిపోతున్నారు. కొన్ని కాలేజెస్ మూతపడే పరిస్థితి వచ్చింది.

అంగట్లో ఉన్న బెల్లానికి, గుళ్లో ఉన్న లింగానికి జత కట్టటం సాధ్యమా? కార్పొరేట్ కాలేజెస్‌లో సీట్లు అన్నీ మిగిలిపోతున్నాయి. అది ఒక వైపు అయితే, వెయిటేజ్ మార్క్స్ ఇవ్వటం అనేది రెండవ వైపు. అది బాగోలేదు. ఈ విషయాలను ప్రభుత్వం పునరాలోచించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ను పెట్టారు. మినిమమ్ ఎక్విప్‌మెంట్ లేదు, కాలేజెస్ సక్రమంగా లేవు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతులు లేకుండా ఉన్న కాలేజెస్‌లో చదివే బడుగు, బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతుల విద్యార్థులు మీ కార్పొరేట్ కాలేజెస్‌లో చదివే విద్యార్థులతో పోటీపడగలరా? అది సాధ్యపడుతుందా?

గ్రామీణ ప్రాంతాల్లో చదివిన పిల్లలకు ఏమీ రావటంలేదు కాబట్టి వారి తల్లిదండ్రులు వేరే పని చూసుకోమని చెప్పటం తప్ప మరొకటి కాదు కదా? మీరు ఈ రకంగానైనా ప్రభుత్వ కాలేజెస్‌ను మూసివేయాలనే ఆలోచనలో ఉన్నారా? ''పొమ్మని చెప్పలేక ఇంత పొగపెట్టి వెళ్లగొడుతున్నట్లు''గా ఉన్నది. ఇది జరగబోతుందా, లేదా అని ఆలోచించండి. ఒకరు వాల్యుయేషన్ చేసిన పేపర్‌ను అదే అర్హతలు కలిగిన మరొకరితో మరొకసారి వాల్యుయేషన్ చేపిస్తే తేడా వస్తుంది. మనం ఎంతైనా హ్యూమన్ బీయింగ్స్‌ము కదా. ఎంతో కొంత తేడా వస్తుంది. వాల్యుయేషన్‌లో లోపాలవల్ల ఇప్పటికే విద్యార్థులు అనర్థాలకు, ఆవేదనకు గురవుతున్నారు. మార్క్స్‌కు వెయిటేజ్ ఇచ్చి వారిని మరింత వేదనకు గురిచేయటం ఎందుకు? రఘునాథరెడ్డిగారు చెప్పారుగాని ఎందుకో ప్రక్కకుపోయారు. ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు సీటు రావటంలేదన్నారు. బట్టీతో ర్యాంక్ వస్తే రావచ్చు. బిట్ సిస్టమ్ రైట్ ఆర్ రాంగ్ అనేది ఆలోచించకపోయినా మెడికల్‌లో సీటు వస్తుంది. ఒకటి, రెండు ర్యాంక్స్ వచ్చినవారికి కూడా సీట్లు రాలేదు. పెద్దల పిల్లలు, ఆర్థికంగా వెసులుబాటు ఉన్నవారి పిల్లలు మాత్రమే చదవగలరు. గవర్నమెంట్ కాలేజీలు ఉండనీయాలి, వాటిని బ్రతకనీయాలి అనుకుంటే దీని జోలి పోవద్దు. ఈ వెయిటేజ్ సిస్టమ్‌వల్ల నష్టం జరుగుతుంది, ఇది ఆలోచించాలి. ఎంట్రన్స్ సిస్టమ్ ఎందుకుపెట్టారు? దీనిని ప్రారంభించేముందు మేధావులతో ఆలోచించి పెట్టారు కదా? మరలా తీసివేస్తున్నామంటే దీని వెనకాల ఏమి ఉంది? ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రిగారి పేషీ మీద, మంత్రిగారి పేషీ మీద కార్పొరేట్ కాలేజెస్‌వారు ఏమైనా ఒత్తిడి తీసుకువచ్చారా అనే అనుమానం వస్తుందని అనుకుంటున్నాము.

మ. 1.30

కాబట్టి మీరు అటువైపు పోకండి. ఈనాడు ఈ కార్పోరేట్ కాలేజీలు ఎంసెంట్ ఎంట్రెన్స్ కోచింగ్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలుచేస్తున్నారు. మీరు కూడా వారం రోజుల కోచింగ్ అని ప్రారంభించండి. దామోదర్ రెడ్డి గారు ఇప్పుడు ప్రారంభిస్తాం అప్పుడు ప్రారంభిస్తామంటూ చెప్పారు. కాని ఇంత వరకు ఆ పని చేయలేదు. మీరు చేయలేరు. ఎందుకంటే ఆకార్పోరేట్ కాలేజీలు మిమ్మల్ని చేయనివ్వరు. చేయనివ్వకుండా కోర్టులకు పోతారు. ఆ పని చేస్తే ఎన్నో ఇబ్బందులొస్తాయి. కాబట్టి మీరు అటువైపు మీరు పోకండి.ఒకవేళ మీరు వెయిటేజ్ ఇవ్వాలనుకుంటే గ్రామీణ విద్యార్థులకివ్వండి. అంతేకాని కార్పోరేట్ కాలేజీలలో చదువుకొంటున్న విద్యార్థులకివ్వకండి. కాబట్టి మీరు వెయిటేజ్ ఇవ్వాలని నిర్ణయించుకుంటే గనుక రూరల్ విద్యార్థులకిస్తే కొద్దోగొప్పో న్యాయం జరుగుతుంది. ఈ విషయం గురించి అన్ని విద్యార్థి సంఘాల వారికి చెప్పండి. వారితో కూడా క్లియర్‌గా చర్చించండి. విశ్వవిద్యాలయాల్లోని మేధావులతో చర్చించండి. బయటి మేధావులతోనూ చర్చించండి. గతంలో రామయ్య గారిలాంటి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. వారు ఐఐటికి వుండాలన్నారు. దీనికి వద్దన్నారు. అదేవిధంగా మిగతా అందరి అభిప్రాయాలూ తీసుకోండి. కాని మీరు కార్పోరేట్ కాలేజీల ప్రలోభాలకు లోను కాకండి. ఇప్పటికే మిమ్మల్ని కార్పోరేట్ కాలేజీలు ఇన్‌ఫ్లుయన్స్ చేస్తున్నాయన్న భావనతో విద్యార్థులున్నారు. కాబట్టి అన్ని వర్గాల వారితో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోండి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, ఈ వెయిటేజ్ ఇవ్వాలా వద్దా అన్న విషయానికి వస్తే ముందుగాఒక విషయం చెప్పాలి. అదేమంటే ఈ కార్పోరేట్ కాలేజీల స్థాయి ఎంతవరకు వెళ్లిందంటే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి వారు వెళ్లడం జరిగింది.ఎమ్‌సెట్ పెట్టడం వల్ల సీట్లు మిగిలిపోతున్నాయంటున్నారు. కాబట్టి దీనిని బాగా స్టడీ చేసి నిర్ణయం తీసుకోండి. మనకు సీట్ల సంఖ్య పెరిగిందంటున్నారు కాబట్టి ముందు ఈ ఎమ్‌సెట్‌ను క్యాన్సిల్ చేయండి. ఇప్పుడున్న ఇంటర్మీడియట్‌ను బేస్‌గా తీసుకోండి.గతంలో పి యు సి వుండేది ఇప్పుడు దానిని ఇంటర్మీడియట్ అంటున్నారు కాబట్టి ఆ ఇంటర్మీడియట్‌ను బేస్‌గా తీసుకుంటే ఇంటర్లో సైన్స్ గ్రూప్ విద్యార్థులు తమకు వచ్చిన మెరిట్ ప్రకారం మెడిసిన్ తీసుకునే వారు మెడిసిన్‌కు పోతారు. కొంచెం తక్కువ మార్కులొచ్చిన వారు అగ్రికల్చర్ బి ఎస్ సీ, ఆ తరువాత వచ్చిన వారు వెటర్నరీ సైన్స్ తీసుకుని వెటర్నరీ డాక్టర్లుగా పోతారు. ఇక మ్యాథ్స్ తీసుకున్న వారు ఇంజనీరింగ్‌కు వెళతారు. కాకపోతే ప్రయివేట్ కాలేజీలను ఇబ్బడిముబ్బడిగా ఇచ్చారు కాబట్టి వారికి కొంత మేనేజ్‌మెంట్ కొటా క్రింద కొన్ని సీట్లు ఇవ్వండి. వాటిని వాళ్లు డొనేషన్లు తీసుకునిఫిలప్ చేసుకుంటారు. అదేవిధంగా మినిమమ్ మార్క్స్ కూడా ఇప్పుడు 60 ఉన్నట్లున్నాయి. ఇప్పుడున్న మినిమమ్ మార్క్స్‌ను కూడా 60 నుండి 50కి తగ్గించండి. మినిమమ్ 50 మార్కులు తెచ్చుకున్నవారు ప్రొఫెషనల్ కాలేజీలలో జాయిన్ కావడానికి అర్హులని పెట్టండి. ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారం ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూప్ తీసుకున్నారో దానికి సంబంధించిన కోర్సుతో ప్రొఫెషనల్ కాలేజీలలో చేరుతారు.దానివల్ల రూరల్ విద్యార్థులకు కూడా ఇబ్బంది వుండదు. కార్పోరేట్ కాలేజీలపైన చెక్ పెట్టినట్లూ వుంటుంది. ఇక నరసింహయ్య గారు రూరల్ విద్యార్థులకు వెయిటేజ్ ఇవ్వాలంటున్నారు. దీని వల్ల రూరల్ విద్యార్థులకు కూడా ఇబ్బంది వుండదు. నేను కూడా గ్రామాల్లో చదువుకున్న వాణ్ణే. ఎమ్.బి.బి.ఎస్. చదువుకున్నాను.ఆయన చెప్పినట్లు రూరల్ విద్యార్థులకు వెయిటేజ్ ఇవ్వాలనుకుంటేప్రభుత్వం ఇవ్వవచ్చు. నాకు అభ్యంతరం లేదు. ఒక అకడమిక్ విద్యార్థిగా వున్న ఎక్స్‌పీరియన్స్‌తో నేను ఆ విధంగా అడ్వైజ్ చేయను. ఆ విషయం మీరే ఆలోచించుకోండి.

డా.కె.లక్ష్మణ్ః అధ్యక్షా గౌ.సభ్యులు శ్రీ కె.హరిబాబు గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. గతంలో సీట్ల సంఖ్య తక్కువగాను విద్యార్థుల సంఖ్య ఎక్కువగాను వున్నందువల్ల పోటీ ఎక్కువై ఎంట్రన్స్ ఆవశ్యకత ఏర్పడిందని. కాని ఇప్పుడు సీట్ల సంఖ్య పెరిగింది. విద్యార్థుల సంఖ్యతగ్గింది. దీనికి ఒక వుదాహరణ చెప్పాలంటే ఎమ్‌సెట్‌లో 34వ ర్యాంకు తెచ్చుకున్న విద్యార్థి ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కావడం జరిగింది. అందువల్ల అతను ఇన్‌స్టంట్ ఎగ్జామ్‌రాసి ఇంటర్మీడియట్ పాస్ కావలసివచ్చింది. కాబట్టి ఇటువంటి విషయాలు కూడా మనం ఆలోచించవలసిన అవసరముంది.దీనిని దృష్టిలో పెట్టుకొని ఇంటర్మీడియట్‌ను బేసిక్ క్రైటీరియాగా తీసుకోమనండి. ఎందుకంటే ఇంటర్మీడియట్‌లో క్వాలిఫై కాని విద్యార్థి ఎమ్‌సెట్‌లో ర్యాంకు తెచ్చుకునే పరిస్థితి వుంది. ఈ బేసిక్ క్వాలిఫికేషన్ అయినటువంటి ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్స్‌కు సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డును మరింత ఎఫెక్టివ్‌గా నడపడం కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. ఇందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధించి పేపర్ల సెట్టింగ్‌లోనూ లీకేజీలను అరికట్టడంలోనూ ఇంకా ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఇందుకోసం అవసరమయింతే ఇంటర్మీడియట్ బోర్డును డీసెంట్రలైజ్ చేసే విషయాన్ని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈ బోర్డును రాష్ట్రంలోని మూడు రీజియన్లలోనూ ఏర్పాటు చేసినట్లయితే బోర్డు నిర్వహణ ఇంకా ఎఫెక్టివ్‌గా వుండగలదని నేను భావిస్తున్నాను. అదేవిధంగా ఈ ఎమ్‌సెట్ విధానానికి స్వస్తి పలకాలని కోరుతున్నాను. ఇక రెండు విషయాల గురించి క్లారిఫై చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఇంజనీరింగ్ కాలేజీలలోని సీట్లు పూర్తి కాని పరిస్థితులలో ప్రభుత్వం ఇంకా అదనంగా ఇంజనీరింగ్ కాలేజీల మంజూరు కోసంగతంలో ఎన్‌ఓసీ ఇచ్చిన వాటిని ఏ ఐ సి టి ఇ కి రెకమెండ్ చేస్తుందా? అదేవిధంగా గతంలో ప్రతి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఒక ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు స్థాపించబడిన ఇంజనీరింగ్ కళాశాలలను కొన్నింటిని రూరల్ ప్రాంతాల నుండి అర్బన్ ప్రాంతాలకు తరలించడం వల్ల ప్రభుత్వం యొక్క ఉద్దేశం నీరు కారిపోయినట్లే కదా? ఏ ప్రాతిపదికన అటువంటి కాలేజీల తరలింపుకు అనుమతించారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ నేరెళ్ల ఆంజనేయులుః అధ్యక్షా, ఈ వెయిటేజీ గురించి శ్రీ నరసింహయ్య గారు, మైసూరారెడ్డి గారు, శ్రీధర్ బాబుగారు తదితరులు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. హరిబాబుగారు ఇంటర్మీడియెట్‌కు వెయిటేజ్ ఉండాలని, ఎమ్‌సెట్‌కు అవసరం లేదని అన్నారు. శ్రీధర్‌బాబుగారు అయితే ఎమ్‌సెట్‌కు వెయిటేజ్ ఉండాలని, ఇంటర్మీడియేట్ అవసరం లేదని అన్నారు.

మ 1.40

అదే విధంగా రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ, ఇంటర్మీడియేట్ కోర్సు చదివిన తర్వాత అది గ్రాడ్యుయేషన్‌కు అలాగే ప్రొఫెషనల్ కోర్సులలో అడ్మిషన్‌కు చాలా కీలక పాత్ర వహిస్తుందని, ఎంసెట్ ద్వారా ప్రొఫెషనల్ కోర్సులకు అడ్మిషన్స్ ఇచ్చేటట్లయితే అది విద్యార్థుల భవిష్యత్తుకు అనుకూలంగా వుండేలా చేయాలని ఆయన చెప్పారు. అదే మాదిరిగా నరసింహయ్యగారు మాట్లాడుతూ, తాను వెయిటేజీకి వ్యతిరేకం కాదన్నారు. ఎంసెట్‌ను సమర్థిస్తూనే రూరల్ ఏరియాలలో వుండే విద్యార్థులకు ఇంటర్మీడియేట్ కోర్సుకు సంబంధించి వెయిటేజీ ఇవ్వాలని ప్రస్తావించడం జరిగింది. మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ, తాము గతంలో వెయిటేజీ లేకుండానే ఎంబిబిఎస్ చదుకుని డాక్టర్స్ అయ్యాం, తర్వాత ఈ విధానం వచ్చిందన్నారు. ఈవిధంగా ఆయా సభ్యులు వివిధ రకాలుగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది. గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు ఏమన్నారంటే ఎంసెట్‌లో 34 వ ర్యాంకు వచ్చిన విద్యార్థి ఇంటర్మీడియేట్‌లో ఫెయిల్ అయ్యారనే విషయాన్ని చెప్పారు. అదే విధంగా ఇంటర్మీడియేట్‌లో 90 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులకు ఎంసెట్‌లో ర్యాంకులు రాలేదని చెబుతూ మాకు కొన్ని సంస్థల నుంచి రెప్రజెంటేషన్స్ వచ్చాయి. ఇంటర్మీడియేట్ వ్యవస్థ మీద కాన్‌సంట్రేట్ చేసి దాన్ని పటిష్టపరచి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అంటున్నారు. సభ్యులు శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ ఎడ్యుకేషన్ సిస్టంను ఇంప్రూవ్ చేయాలని, లెక్చరర్స్ విషయంలో గాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో గాని చర్యలు తీసుకుని పటిష్టంగా అభివృద్ధి చేయాలని సూచించారు. గౌరవ సభ్యులు చేసిన సూచనలు, సలహాలు గౌరవ హైయర్ ఎడ్యుకేషన్ మినిష్టర్ గార్కి పంపించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలైన పద్ధతులను పాటిస్తున్నారని ఇంతకుముందు సభ్యులు రఘునాథరెడ్డిగారు చెప్పారు. ప్రొఫెషనల్ కోర్సులలో అడ్మిషన్ ఇచ్చేటపుడు కర్ణాటకలో ఒక విధానం, మహారాష్ట్రలో మరొక విధానం, ఐఐటిలలో ఇంకొక విధానం అవలంబిస్తున్నారు. కర్ణాటకలో ఇంటర్మీడియేట్‌లో సాధించిన మార్కులకు , ఎంసెట్ లో సాధించిన మార్కులకు యాభై యాభై శాతం చొప్పున సమానంగా ప్రాధాన్యత ఇస్తారు. తమిళనాడులో ఇంటర్మీడియేట్‌కు 2/3, ఎంసెట్‌కు 1/3 శాతం ప్రాధాన్యం ఇస్తారు. గుజరాతు, మహారాష్ట్ర లలో కేవలం ఇంటర్మీడియేట్ కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో అయితే కేవలం ఎంసెట్ ఎంట్రెన్స్‌లో సాధించిన మార్కుల ఆధారంగానే ప్రొఫెషనల్ కోర్సులలో అడ్మిషన్స్ ఇస్తున్నారు. బిట్స్ పిలానీలో కేవలం ఇంటర్మీడియేట్ కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగనే అడ్మిషన్స్ ఇస్తారు. ఐఐటి లలో కేవలం ఎంట్రెన్స్ టెస్టులో సాధించిన మార్కులను బట్టే అడ్మిషన్స్ ఇవ్వడం జరుగుతోంది. ఈవిధంగా వివిధ రాష్ట్రాలలో వివిధ పద్ధతుల ద్వారా ఇంజినీరింగ్ కోర్సులలో అడ్మిషన్స్ ఇస్తున్నారు. గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని, తర్వాత కూడా అవసరమైన సూచనల కోసం అధ్యయనం చేసి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తుది నిర్ణయం తీసుకునే ముందు వివిధ విద్యా సంస్థలను కూడా సంప్రదించడం జరుగుతుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నా ను. ఇంటర్మీడియేట్ కోర్సులో సాధించిన మార్కులకు వెయిటేజ్ ఇచ్చే విషయాన్ని కన్సిడర్ చేయాలని కొంతమంది సభ్యులు సూచించారు. కొత్త పద్ధతిని ఈ సంవత్సరం నుంచా, వచ్చే సంవత్సరం నుంచా లేక ఎప్పటినుంచి అమలు చేస్తారనే విషయంపై విద్యార్థులు ఆందోళనపడనవసరం లేదు. విద్యార్థులు ఆందోళన చెందకుండా, అందరి సూచనలు సలహాలు పాటించి సరైన సమయంలో నిర్ణయం తీసుకుని వారికి తెలియజేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వ పరిశీలనలో వుందని తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 8.30 a.m. on 18.11.2002 .

**(The House then adjourned at 1.44 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 18th Novemner, 2002. )**